
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM
27-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 55, పేజీలు : 12 వెల : 6.50


50 కిలోల బాక్సింగ్‌లో గోల్డ్ సాధించిన నిఖత్ జరీన్


75 కిలోల బాక్సింగ్‌లో గోల్డ్ సాధించిన లవ్లీనా బోర్గోహెయిన్

10లో

6వ 'బాహుబలి'

# రాకెట్ సక్సెస్

## కక్ష్యలోకి 36 వన్‌వెబ్ ఉపగ్రహాలు

## ఐదు నెలల్లో వెయ్యి కోట్ల వాణిజ్య లాభం

## ప్రపంచం చూపు మన షార్ వైపు

## ఈ విజయం గగన్‌యాన్‌కు సరికొత్త ఊపు: సోమనాథ్


ఆదివారం శ్రీహరికోట నుంచి అంతరిక్షానికి దూసుకెళ్లిన ఎల్‌విఎం3-ఎం3 రాకెట్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/ శ్రీహరికోట**

భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ అతిపెద్ద రాకెట్లను తయారు చేయడం ప్రారంభించిన తర్వాత డబుల్ హ్యాట్రిక్ సొంతం చేసుకుంది. వరుసగా ఆరు జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్లను విజయవంతంగా ప్రయోగించారు. ఆదివారం ఉదయం ముందుగా ప్రకటించిన దానికి 20 సెకన్లు ఆలస్యంగా 9 గంటల 20 సెకన్లకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ఎల్‌విఎం3-ఎం3 పేరుతో రూపొందించిన జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లింది. ప్రయోగ సమయంలో 43.5 మీటర్ల పొడవు, 643 టన్నుల బరువు ఉన్న ఈ మూడు దశల రాకెట్ 20 నిమిషాల వ్యవధిలోనే ఉపగ్రహాలను విడిచిపెట్టడం మొదలుపెట్టింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన అతిపెద్ద సంస్థ వన్‌వెబ్ వారి 36 ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షానికి మోసుకెళ్లింది. ఈ ఉపగ్రహాల బరువు 5వేల 805 కిలోలు కాగా, మన భారత బాహుబలి రాకెట్ కొంచెం తక్కువగా ఆరు టన్నుల ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి సునాయాసంగా మోసుకెళ్లగలదని నిరూపించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్. సోమనాథ్‌తోపాటు స్వదేశీ, విదేశీ శాస్త్రవేత్తలు, ప్రముఖులు శ్రీహరికోటలోని మిషన్‌కంట్రోల్ సెంటర్ నుంచి ఈప్రయోగాన్ని వీక్షించారు. పూర్తి కమర్షియల్ ప్రయోగంకావడంతో భారత్‌కు ≫2


షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

పాఠశాల బాలికల

# ఆరోగ్యానికి రక్ష

## విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

## 7 నుంచి 12వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ నాప్‌కిన్స్

## రక్తహీనత నివారణకు విటమిన్ ట్యాబ్లెట్లు: సీఎం జగన్



**విజయవాడ, మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.వారికి వ్యక్తిగత భద్రతతో పాటుగా వారికి పౌష్టికాహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంది.బాలికల వ్యక్తిగత శారీరక పరిశుభ్రత కోసం కీలకంగా శ్రద్ధపెట్టింది.దాంతో పాటు వారిలో రక్తహీనత తదిర సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా బి12 ఇతర ట్యాబ్లెట్లు అందిస్తోంది. విద్యార్థిని,విద్యార్థుల ఆరోగ్యానికి ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టింది. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పట్ల ప్రభుత్వం పూర్తి శ్రద్ధను కనబరుస్తోంది.తరచు ఆరోగ్యకార్యకర్తలు.ఎఎన్ఎంలు విద్యాసంస్థలను తనిఖీ చేయాలి.వారికి అవసరమైన వైద్యపరీక్షలు.ఆరోగ్య సమస్యలు పరిష్కరించాలని సీఎం జగన్ సమగ్ర అవగాహనతో ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ వ్యవహరించాలని ఆదేశించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలను నిత్యం తనిఖీ చేసే దిశలో వైద్యఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.విద్యార్థుల్లో విటమిన్ లోపాలు,కంటి.దంత సమస్యలుంటే గుర్తించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కంటివెలుగు,చిరునవ్వు కార్యక్రమాల ద్వారా దృష్టిలోప నివారణకు మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలన్నారు.బాలిక ఆరోగ్య సంరక్షణ,వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వేసవి తీవ్రత ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, అభివృద్ధి సలహామండళ్ళు విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్రంలో విద్యా, వైద్యఆరోగ్యసేవలపైన.ఇతర సంక్షేమ కార్య క్రమాలపైన సంబంధిత అధికారులకు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విద్యాసంస్థల్లో ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారాన్ని ఆరోగ్య సిబ్బంది ప్రత్యేకంగా తీసుకో వాలన్నారు.ఆశా వర్కర్లు,ఎఎన్ఎంలు పాఠశాలలను తరచుగా సం దర్శించాలన్నారు.అక్కడి పరిస్థితులపై అవగాహనతో పాటుగా ఆరోగ్య భద్రత విషయంలో ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.దేశంలో కరోనా కొత్త వెరెంట్ ఉందనే కథనాల నడుమ.ప్రతి పాఠశాలల్లో విద్యార్థులు మాస్కులు ధరించి వస్తున్నారా లేదా.శానిటైజేషన్,భౌతిక దూరం పాటిస్తున్నారా లేదా అన్న అంశంపై శ్రద్ధ పెట్టాలన్నారు.వీటితో పాటు విద్యార్థుల సాధారణ ఆరోగ్య పరి స్థితులు,వారికి ఆరోగ్యవంతమైన,నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందుతున్నది లేనిది గమనించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు,ఎఎన్ఎంలు తరచు విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు ≫2

# అది మరో 'డ్రామా'!



## కోడికత్తి, బాబాయి హత్యలా కొత్త రాజకీయానికి తెరలేపుతున్నారు

## ప్రశ్నించేవారి గొంతు నొక్కడానికి సజ్జల వంటివారున్నారు

## మాజీమంత్రి ఆనం ధ్వజం

**నెల్లూరు,మార్చి26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ అవసరాలకోసం కోడికత్తి,బాబాయి హత్య లాగా కొందరు వైసిపి నేతలు మరో డ్రామాకి తెర లేపుతున్నారని మాజీమంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు.నాలుగు దశాబ్దాల తన రాజకీయ ప్రస్థానం ప్రజల కోసమే పనిచేసినట్లు ఆనం చెప్పుకొచ్చారు.ఆదివారం తూర్పు గోదావరికి చెందిన రాపాక వరప్రసాద్ తనకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పదికోట్లు టిడిపి నేతలు ఇవ్వజూపారని ఆరోపించడం,వైసిపి నేతలు మరో డ్రామాకి తెరతీయడమేనని ఆనం వివరించారు.గత రెండు,మూడు రోజులుగా వైసిపి నేతలు ఎమ్మెల్సీ ఎన్నికలపై బహిష్కరణ నేతలైన ఆనం రామనారాయణరెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలపై పలు ఆరోపణలు చేశారు.దీంతో శ్రీధర్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి ఈ పాటికే వైసిపి నేతలపై విమర్శలు సందిస్తూనే వివరణ ఇచ్చారు. కానీ ఆనం మాత్రం ఆదివారం తనను కలిసిన పాత్రికేయులతో పలు విషయాలను ప్రస్తావించారు.నేరుగా ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని టార్గెట్ చేసి మాట్లాడారు.ప్రశ్నిస్తే గొంతునొక్కడానికి సజ్జల లాంటి వారు ఉన్నారన్నారు. నా ఓటు ఎవ్వరికి వేశానో సజ్జల రామకృష్ణారెడ్డి ఎలా చెబుతారో తెలియజేయా లన్నారు. ఆత్మప్రమోదం మేరకే ఓటు వేశానని చెప్పారు.తన నియోజకవర్గంలో రాజ్యాంగేతర శక్తిగా ఒకరిని నియమించారని ఆ రోజు నుంచే వైసిపికి దూరంగా ఉన్నానన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి టిడిపి, జనసేన ఎమ్మెల్యేలకు ఎంత ఇచ్చి ఓట్లు వేయించుకున్నారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు.సామాన్య జర్నలిస్టుగా ఉన్న సజ్జల వేల కోట్లకు అధిపతి ఎలా అయ్యాడో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అటువంటి వ్యక్తి తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు విషయమన్నారు. గతంలోనూ, ఇప్పుడు,రేపు తన రాజకీయ ప్రస్తానం జిల్లా ప్రజలు ఆకాక్షం మేరకే ఉంటుందన్నారు.సిబిఐ, ఈడి, కుటుంబసభ్యులను హత్యచేసి వేలకోట్లు వెనకేసుకుని కోర్టుల చుట్టూ తిరుగుతున్న వ్యక్తులా తనపై వ్యాఖ్యలు చేయడం పరోక్షంగా సీఎం జగన్‌ను ఉద్దేశించి ఆనం కామెంట్ చేయడం విశేషం.

**సామాజిక వర్గీయులతో సమావేశం:** నెల్లూరు జిల్లాకు చెందిన పారిశ్రామిక వేత్తలు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఆర్థికంగా నిలదొక్కుకున్న కొందరు ఇటీవల బెంగుళూరులో రాజకీయ అంశాలపై సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం.ఎమ్మెల్సీ ఎన్నికల ముందు జరిగిన ఈ సమావేశానికి ఉదయగిరి శాసనసభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి సారథ్యంలో జరిగినట్లు సమాచారం. జిల్లాలో ఒక సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను సొంత పార్టీ వారే ఇబ్బందులకు గురిచేయడం పలు కేసుల్లో ఇరికించడం జరుగుతోందని అక్కడికి వచ్చిన సామాజిక పెద్దలతో పలువురు నేతలు వాపోయినట్లు తెలియవచ్చింది.నాలుగేళ్లుగా అధికారంలో ఉన్నా విలువలేకుండా పోయిందని వారితో పలువురు ప్రజాప్రతినిధులు చెప్పుకున్నారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న పరిణామం గురించి వారు సుదీర్ఘంగా చర్చించా రు.ఇందులో భాగంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డిపై సిబిఐ కేసు నమోదు తనయుడు రాఘవరెడ్డిని తీహార్ జైలుకు పంపించడం మరో మాజీఎంపీకి రాజ్యసభ ఇవ్వకుండా కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ఆ పదవి కట్టబెట్టడం ఏమిటని పలువురు నేతలు ఆ సమావేశంలో చర్చించుకున్నారని సమాచారం. అలాగే జిల్లాకు చెందిన పారిశ్రామిక వేత్తలనుకూడా వైసిపి అధిష్టానం ఇబ్బందులకు ≫2



# ఆ ఎమ్మెల్యేలను ఆధారాలతోనే సస్పెండ్ చేశాం

## ఎంపి మిధున్ రెడ్డి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంఎల్‌సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన నలుగురు ఎంఎల్‌ఏలను ఆధారాలతో గుర్తించిన తరువాతే సస్పెండ్ చేసామని వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ మిధున్‌రెడ్డి తెలిపారు,వారి,వారి నియోజకవర్గంలో తగిన పనితీరు కన్పర్చలేదన్నారు.అందుకు తగిన ఫీడ్ బ్యాక్ ఉన్నందున ఆ.ఎంఎల్ఏలుకు వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వమని సీఎం జగన్ ఖండితంగా చెప్పేసారన్నారు.మిధున్‌రెడ్డి ఆదివారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ వారికి సీటు ఇవ్వడం సాధ్యం కాదని సీఎం జగన్ నిజాయితీ వారి వివరించి చెప్పారన్నారు.పని తీరు మార్చుకోవాలని తెలిపారన్నారు.సీటు ఇస్తే ఓటు వేస్తామని ఎమ్మెల్యేలు చెప్పారన్నారు. జగన్ వారిని ప్రోత్సహించలేదన్నారు. ఒక ≫2

# పెరుగుతున్న కరోనా

## ఒక్క రోజులో 1890 కేసులు నమోదు



**న్యూఢిల్లీ, మార్చి 26:** దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఓవైపు ఎక్స్‌బిబి వేరియంట్ కేసులు రానురాను పెరుగుతున్నాయి. మరోవైపు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా ఉధృతం అవుతున్నాయి. గడచిన 149 రోజుల్లో ఎన్నడూ లేని విధంగా కరోనా కొత్తకేసులునమోదయ్యాయి. గడచిన 24గంటల్లో దేశంలో 1890కేసులు నమోదుకాగా ఏడుగురు చనిపోయారని కేంద్ర ఆరోగ్య శాఖప్రకటించింది. గత ఏడాది అక్టోబరులో ఇదే రోజు 2208 కేసులు నమోదయ్యాయని ఆరోగ్య శాఖ వివరించింది.మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఇద్దరు చొప్పున మరణించారు. ముగ్గురు కేరళలోను మంణించినట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 1.56శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన చూస్తే 1.29శాతంగా ఉంది. కొవిడ్‌కేసులు మొత్తంగా ఇపుడు దేశంలో 4.47 కోట్లవరకూ ఉన్నాయి. ప్రకియాశీలకేసులు మొత్తంకేసుల్లో 0.02శాతంగా ఉన్నాయి. జాతీయస్థాయిలో కరోనా రికవరీ ≫2


తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి

# చాడీలు విని బయటకు పంపారు

## భద్రత కోసమే హైదరాబాద్‌కు: ఎమ్మెల్యే శ్రీదేవి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:**ఎంఎల్‌సీ ఎన్నికల్లో తాను క్రాస్ ఓటింగ్ చేసాననే అభియోగం పూర్తిగా నిరాధారమని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పునరుద్ఘాటించారు.ఆ ఆరోపణ ఒక సాకుగా చూపి కొంతమంది తనను పార్టీ నుంచి బయటకు పంపించారన్నారు.తాను ఇప్పటికి సీఎం జగన్‌ను అభిమానిస్తున్నానన్నారు. ఆయనకు కొందరు తనపై అనుమానం కలిగించే మాటలు చెప్పారన్నారు.డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చన్నల మాదిరిగా తాను చనిపోకూడదనే ఉద్దేశంతో కొన్ని రోజులు తాను బయట కన్పించలేదని వివరించారు. తనకు ఏమైనాహాని జరిగితే అందుకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వహిస్తారన్నారు. తనకు ప్రాణహానీ ఉందన్నారు.ఉండవల్లి శ్రీదేవిని ఇటీవల వైకాంగ్రెస్‌పార్టీ అధిష్టానం ఎంఎల్‌సీ ఎన్నికల్లో క్రాస్‌ఓటింగ్‌కు పాల్పడినందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఆ తరువాత ≫2

# వారు..భూకేటుగాళ్లు!

## అడ్డంగా దొరికిన వైనం

## వందల ఎకరాలు ఆక్రమించిన రెవెన్యూ అధికారులు


రాయచోటి రోడ్డు నుండి ఆకేపాడుకు వెళ్లేదారిలో కిలోమీటరు దూరం ఆక్రమణ కంచె

**రాజంపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త:** కొందరు అవినీతి రెవెన్యూ అధికారులు శాఖకే మచ్చ తెస్తు న్నారు. వ్యవస్థ అంటే భయం లేకుండా అక్ర మాలకు పాల్పడుతున్నారు. తమ సొంత ఆస్తుల న్నట్లుగా ప్రభుత్వ భూములను ఇతరులకు రాసి స్తున్నారు. కరెన్సీ కట్టలకు కక్కుర్తిపడి బరి తెగి స్తున్నారు. క్షేత్రస్థాయి అధికారులకు తెలియకుండా తమ అవినీతి గుట్టు బయటపడకుండా అక్రమా ర్కులకు ప్రభుత్వ భూములను కట్టబెట్టారు. రెవెన్యూ వెబ్‌ల్యాండ్ సాక్షిగా అసైన్‌మెంట్ రికార్డుల సాక్షిగా... తహశిల్దారులు పక్కాగా అక్రమాలకు పాల్పడి అడ్డంగా దొరికిపోయారు. ఒకరికి కాదు... ఎకరా కాదువందలాది ఎకరాల ప్రభుత్వ భూములు అధికారికంగానే దోచిపెట్టారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఆకేపాడు, శ్రీరంగరాజపురం రెవెన్యూ గ్రామాల్లో జరిగిన భూ ఆక్రమాలపై 'వార్త' అందిస్తోన్న పరిశోధనాత్మక కథనమిది.

రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు అసైన్‌మెంట్ కమిటీల ద్వారా దశాబ్దాలుగా భూములను మంజూరు చేస్తోంది. భూముల పంపిణీలో అసైన్‌మెంట్ విధానంలో తప్ప మరేవిధంగానూ జరగదు. ప్రత్యేక పరిస్థితుల్లోనే సైనికులకు, ఇతరులకు కేటాయించడం జరుగుతుంది. అయితే కొందరు రెవెన్యూ అధికారులు అసైన్‌మెంట్ కమిటీల్లో ఆమోదించే భూములను సాకుగా చూపి అధికారికంగానే అక్రమాలకు పాల్పడ్డారు. రాజంపేట నియోజకవర్గంలో 7వ విడత భూముల పంపిణీ జరిగింది. అందులో రాజంపేట మండలంలో అత్యధికంగా ఆకేపాడు, శ్రీరంగరాజుపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో 99 మందికి సుమారు 145 ఎకరాల భూములు పంపిణీ చేశారు. కిచ్చమాంబపురం రెవెన్యూ గ్రామపరిధిలో 30 ఎకరాల భములు 30 మందికి, గుండ్లూరు రెవెన్యూ పొలంలో 5 మందికి 9.39 ఎకరాల భములు పంపిణీ చేశారు. అయితే ఆకేపాడు, శ్రీరంగరాజపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వేనంబరు 1256-1 నుంచి 1258, 1259, 1260, 1261, 1262, ≫2

# మంత్రి సురేష్‌కు తప్పిన ప్రమాదం

2లో



ఆదివారం న్యూఢిల్లీలో రాజ్‌ఘాట్‌వద్ద జరిగిన సత్యాగ్రహ దీక్షలో కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, ప్రియాంక గాంధీ తదితరులు

# గాంధీ కుటుంబీకులకు ఇంత అవమానమా!

- వెంటాడి వేధిస్తున్న బిజెపి
- రాహుల్‌ను నిత్యం కించపరుస్తున్నారు
- సత్యాగ్రహ దీక్షలో ప్రియాంక
- దేశవ్యాప్తంగా మొదలైన ఆందోళనలు

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై బిజెపి ప్రభుత్వం కుట్రచేసి అనర్హతవేటు వేసిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా రాష్ట్ర కేంద్రాల్లో సత్యాగ్రహాలకు పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్రాల ముఖ్య కేంద్రాల్లో ఈ సత్యా గ్రహ నిరసనలు నిర్వహిం చారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో పలువురు కాంగ్రెస్ సీనియర్లు, మాజీ మంత్రులు పాల్గొని బిజెపి చర్యలను ఎండగట్టారు. ఎఐ సిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సత్యాగ్రహదీక్షలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా మాట్లాడుతూ గాంధీ కుటుంబాన్ని బిజెపి ఎన్నోసార్లు అవమానాలకు గురిచేసిందన్నారు. నెహ్రూ గాంధీ కుటుంబ నేపథ్యాన్ని భరించలేని బిజెపి అమరుడి కుమారుడు అంటూ రాహుల్‌ను నిత్యం కించపరు స్తూనే ఉందన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికమని ఏనాటికైనా నిజం వెలుగులోకి వస్తుందని ఆమె అన్నారు. జాతీయ సమైక్యతకోసం వేలకిలోమీటర్లు పాదయాత్రచేసిన ఆ అమర ప్రధాని కుమారుడు మాత్రం దేశాన్ని ఎన్నడూ అవమానించలేదని ప్రియాంక అన్నారు. అమరప్రధాని కుమారుడు ద్రోహి, మీర్‌జాఫర్ అంటూ నా సో దరుడిని ఎన్నో పేర్లతో పిలుస్తున్నారని బిజెపి మంత్రులు కూడా మా తల్లిని పార్లమెంటులో అవమానించారని, కొందరు నేతలు మా ≫2



ఆదివారం షార్‌లో బాహుబలి రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు వచ్చిన వేలాది మంది

# పాఠశాల బాలికల ఆరోగ్యానికి రక్ష

≫ నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీల్లో విద్యార్థులకు పోషకాహారం అందుతున్న లేని గమనించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న 7 నుంచి 12 తరగతుల విద్యార్థినిలకు బ్రాండెడ్ కంపెనీ శానిటరీ నేప్‌కిన్స్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బాలికల ఆరోగ్యంపై మరింత శ్రద్ధను వహించాలని సీఎం జగన్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలల విద్యార్థినులకు శానిటరీ నేప్‌కిన్ ్స‌ను పంపిణీ చేయాలన్నారు.. సీఎం జగన్ అధికారుల వివరణ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా ఉచితంగా శానిటరీ నేప్‌కిన్స్ పంపిణీ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. నెలకు 10 చొప్పున ఏడాదికి 120శానిటరీ నేప్‌కిన్స్ పంపిణీ చేయనున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ఇదే సందర్భంలో చేయూత కిరాణా దుకాణాల ద్వారా తక్కువ ధరకే శానిటరీ నేప్‌కిన్స్ అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. చేయూత దుకాణాల్లో అందించే నాప్‌కిన్ ్స బ్రాండెడ్ కంపెనీలకు చెందినవి ఉంటాయన్నారు. ఇందుకు అనుగుణంగా వీటి తయారీలో అత్యుత ్తమ కంపెనీలుగా గుర్తింపు పొందిన వాటితో మెప్మా. సెర్ప్ ఎంఓయూ చేసుకుంటాయన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో పరిశుభ్రమైన టాయిలెట్లు ఉండాలన్నారు. టాయిలెట్లు లేకపోవడం, ఉన్నవాటిని సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల చాలా వరకు పిల్లలు పాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితి నెలకొందన్నారు, దాంతో మరుగుదొడ్ల నిర్వాహణను ప్రాధాన్యంతంశంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన పరిస్థి తులను తీసుకురావడానికి టాయిలెట్ ఫండ్‌ను ఏర్పాటు చేసామన్నారు, తద్వారా వాటిని పరిశుభ్రంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. టాయిలెట్ల పర్యవేక్షణకు ప్రత్యేకంగా మెబైల్‌యాప్ తయారు చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు సీఎం జగన్ తెలిపారు. రెండవ విడుత మనబడి, నాడు, నేడు కార ్యక్రమాన్ని ఏప్రిల్ నుంచి ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈవిడ తల46వేల ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలను, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఈ కార్యక్రమం కింద బాగుచేస్తున్నట్లు వివరించారు.

# 6వ 'బాహుబలి' రాకెట్ సక్సెస్

≫ భారీగా డాలర్ల పంట పండినట్లయింది. ఇదే తరహా ప్రయోగం గత ఏడాది అక్టోబర్ 23న శ్రీహరికోట నుంచే చేపట్టారు. అప్పుడు వన్‌వెబ్ కంపెనీకే చెందిన 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చారు. ఆదివారం నాటి ప్రయోగంలో మరో 72 ఉపగ్ర హాలను విజయవంతంగా ప్రయోగించడంతో న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్‌తో వన్‌వెబ్ మొదటి ఒప్పందం రెండుదఫాలుగా విజయవంతం అయ్యింది. తద్వారా వన్‌వెబ్ కంపెనీ రూ.వెయ్యి కోట్లను చెల్లించినట్లుగా చెప్తున్నారు. ఇప్పటికి వన్‌వెబ్ సంస్థ ప్రపంచంలోని వివిధ అంతరిక్ష కేంద్రాల నుంచి 18 సార్లు తమ కమ్యూనికేషన్ శాటిలైట్లను ప్రయోగించి ఉన్నారు. అందులో భారత్ భాగం కూడా ఉంది. ఈ వన్‌వెబ్‌తో మన దేశానికి చెందిన ఒక సంస్థ కూడా భాగస్వామిగా ఉండటం విశేషం.

**అలవోకగా అంతరిక్ష యానం:** తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఆదివారం ఉదయం ప్రయోగించిన ఎల్‌వీఎం3-ఎం3 రాకెట్ అలవోకగా అంతరిక్ష కక్ష్యకు చేరుకుంది. శాస్త్రవేత్తలు ముందుగా నిర్దేశించినట్లే ఈ రాకెట్ ప్రయాణం సాగింది. మొదట రాకెట్‌లోని ఒక్కొక్కటి 200 టన్నుల బరువు ఉన్న ఘన ఇంధన బూస్టర్లు మండుకున్నాయి. ఆ వెంటనే రాకెట్ నిటారుగా ఎగిరింది. అనంతరం ఎల్110గా పిలిచే మధ్య ద్రవ ఇంధన దశ అంటుకోవడంతో రాకెట్ వేగం పెరిగింది. ముందుగా ద్రవ ఇంధన మోటార్లు విడిపోగా, అనంతరం ద్రవ ఇంధన దశ కూడా ముగిసింది. అయితే కీలకమైన 25 టన్నుల క్రయోజనిక్ ఇంధనం ఉన్న మూడవ దశ సుదీర్ఘంగా సాగింది. ఈ దశఅంతరిక్షంలో చేరిన తర్వాత 36 ఉపగ్రహాలను ఒక్కోసారి నాలుగేసి చొప్పున తొమ్మిది భాగాలుగా విడిచిపెట్టడం విశేషం. ఈ దశ మీదనే శాస్త్రవేత్తలు ఊపిరిబిగబట్టి వీక్షించారు.

**సమాచారం ఆలస్యంగా..** అంతరిక్షంలోని 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న సర్కులర్ లోఎర్త్ ఆర్బిట్‌లో రాకెట్ మూడవ దశతో కూడిన 36 ఉపగ్రహాలు ప్రవేశించడానికి 20 నిమిషాల సమయం పట్టింది. ఆ సమయంలో మొదటగా అందులోని నాలుగు ఉపగ్రహాలను క్షేమంగా జారవిడిచిన దృశ్యాలు ఆన్‌బోర్డు కెమెరాల ద్వారా శాస్త్రవేత్తలకు సమాచారం అందింది. ఆ వెంటనే మరో నాలుగు ఉపగ్రహాలు కూడా అదేవిధంగా ప్రవేశించాయి. ఆ సమయాన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు పలువురు శాస్త్రవేత్తలు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. అయితే అనంతరం మళ్లీ మళ్లీ నాలుగు ఉపగ్రహాలు చొప్పున ఖచ్చితమైన ఆర్బిట్‌లో ప్రవేశించే దృశ్యాలు చూడటం ఆలస్యమైంది. ఇది గతంలో జరిగిన ఇదే తరహా ప్రయో గంలోనూ చోటుచేసుకుంది. భూకేంద్రాలు కాకుండా ఈ అంతరిక్ష కక్ష్యకు దగ్గరగా ఉండే సముద్రంలో ఏర్పాటు చేసిన గ్రౌండ్ స్టేషన్లకు సిగ్నల్స్ అందిన తర్వాత ఉపగ్రహాలన్నీ విజయవంతమైనట్లు లెక్కిస్తారు. ఆదివారం రాకెట్ ప్రయోగించిన అనంతరం మొదట 16 ఉపగ్రహాలు క్షేమంగా కక్ష్యకు చేరిన తర్వాత మిగిలినవి అదే తరహాలో కక్ష్యలో ప్రవేశించి ఉంటాయన్న నమ్మకంతో శాస్త్రవేత్తలు ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించారు. అనంతరం 10 గంటల 20 నిమిషాల సవయానికి మిగిలిన 20 ఉపగ్రహాలు కూడా ఐదు దశల్లో కక్ష్యలోకి చేరి ఈ ప్రయోగం సంపూర్ణంగా సక్సెస్ అయినట్లు గుర్తించారు. అప్పుడే ఇస్రో కూడా దీన్ని అధికారికంగా ప్రకటించింది.

**క్రయోజనిక్ దశతో చంద్రయాన్‌కు ఊపు- సోమనాథ్:** ఆదివారం జరిగిన రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో పాటు క్రయోజనిక్ దశ కక్ష్య పెంపును ప్రత్యేకంగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ కొనియాడారు. ఈ క్రయోజనిక్ దశ పనితీరు మరింత మెరుగుపడటం వల్ల త్వరలో జరగనున్న చంద్రయాన్ ప్రయోగానికి ఇది తమకు సరికొత్త బలాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. అతి త్వరలోనే షార్ నుంచి జరపనున్న చంద్రయాన్-3 ప్రయోగంలోనూ క్రయోజనిక్ దశ కీలకం కానుందని ఛైర్మన్ పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రత్యేకంగా ప్రధాని మోడీ సహకారంతో ఇటువంటి భారీ ప్రయోగాలు, కమర్షియల్ ప్రయోగాలు విజయవంతంగా జరుపుతున్నామని ఆయన చెప్పారు. ఎస్200 మోటార్ల అభివృద్ధి, పదేపదే ప్రయోగించుకోవడానికి అవకాశం కలిగిందన్నారు. ఎన్ఎస్ఐఎల్, వన్‌వెబ్ వారు తమ మీద పెట్టిన నమ్మకం ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఐఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.రాధాకృష్ణన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పలు ప్రయోగాలకు కూడా ఇస్రో ముందుకు వస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రయోగాలు కొన్ని క్లిష్టమైనవిగా ఉండటంతో ఎన్నో సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. మిషన్ డైరెక్టర్ మోహన్‌కుమార్ మాట్లాడుతూ 72 రోజుల వ్యవధిలోనే తాము ఎల్‌వీఎం3- ఎం3 రాకెట్‌ను రూపొందించి ప్రయోగించామని, ఇందుకు ఇస్రో ఛైర్మన్‌తో పాటు దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల శాస్త్రవేత్తలు, ప్రత్యేకించి షార్ శాస్త్రవేత్తలు తమకెంతో సహకరించారని చెప్పారు.

# మంత్రి సురేష్‌కు తప్పిన ప్రమాదం



**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:** విశాఖ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. విశాఖ ఆర్కే బీచ్‌లో పారా మోటరింగ్‌కు వెళ్ళేందుకు సిద్ధమవ్వగా ఇసుక తిన్నెల్లో ఒరిగిపోయింది. ఈ ఘటనతో మంత్రి సురేష్‌తో పాటు అక్కడే వున్న ఇతర మంత్రులు షాక్ అయ్యారు. జి-20 సదస్సుల్లో భాగంగా విశాఖలో మారథాన్, సాహసక్రీడలు జరుగుతున్నాయి. ఆదివారం కావడంతో ఆర్కే బీచ్‌లో ఉత్సాహంగా జి-20 మారథాన్ ప్రారంభం అయింది. మారథాన్ ప్రారంభించారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, విడుదల రజినీ గుడివాడ అమర్నాథ్ ఉదయం మారథాన్ ప్రారంభించిన సురేష్ నిర్వాహకులు ఆహ్వానం మేరకు పారా మోనిటరింగ్ రైడ్‌కు బయ లుదేరారు. ఈ ఈవెంట్స్‌ను మంత్రి విడదల రజనీ జెండా ఊపీ ప్రారంభించారు. అయితే పారా మోనిటరింగ్ ఫస్ట్ రైడ్‌కు వెళ్ళేందుకు ఉత్సాహంచూపించారు మంత్రి ఆదిమూలపు సురేష్, అయితే విండ్ డైరెక్షన్ సహ కరించకపోవడంతో కుదుపులకుగురైంది. మంత్రిక్షేమంగా ఉండటంతో అధికారయంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

# వారు..భూకేటుగాళ్లు!

≫ 1263, 1264, 1265, 1266, 1267, 1268, 1269, 1270, 1271, 1272, 1273, 1274, 1275, 1276 వరకు 99 మందికి సుమారు 145 ఎకరాల భూములు కేటాయించారు. అయితే ఈ అసైన్‌మెంట్‌కు ముందే ఆకేపాడుకు చెందిన చోటా నేత ఒకరు పక్కా స్కెచ్ వేశారు. రెవెన్యూ, సర్వే అధికారులతో ఓ భారీ బ్లాక్‌ను సర్వే చేయించి సబ్‌డివిజన్ చేయించారు. ఆకేపాడు ప్రాంతానికి చెందిన వారి పేర్లతోనే భూములు దండుకొనేందుకు పక్కా స్కెచ్ వేశారు. ఆకేపాడులోని ప్రజలకు కూడా తెలియకుండా స్వాహా చేసేందుకు రెవెన్యూ అధికారులు సహకరించారు. 7వ విడత అసైన్ మెంట్‌లో 1256 సర్వేనంబరు నుంచి భూముల పంపిణీ జరగగా, అంతకంటే ముందు సబ్‌డివిజన్ చేసిన 1194/1లో 5 ఎకరాలు, 990, 991, 1125, 1126, 1127, 1193, 1211 1212, 1213, 1215, 1216, 1217, 1219, 1220, 1221, 1228, 1229, 1230, 1231, 1232, 1233, 1234, 1235, 1236, 1237, 1238, 1239 సర్వే నంబర్లలో ఒక్కొక్కరి పేరుతో 1.50 ఎకరాలు చొప్పున అలాగే 2.87 ఎకరాల చొప్పున మరికొందరి పేర్లతో వెబ్‌ల్యాండ్‌లో దర్జాగా ఎంట్రీ చేశారు. అంతేగాకుండా అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కిన భూములకు కొందరు అవినీతి అధికారులు' ఆన్‌లైన్' చేసి అక్రమాలను అధికారికంగా సరిచేశారు.' వార్త' పరిశీలనలో ఈ విషయం బహిర్గతమైంది. ఇకపోతే 1వ విడత అసైన్‌మెంట్‌తో పాటు 2, 3 విడతల అసైన్‌మెంట్ సమావేశాల్లో ఆకేపాడు, శ్రీరంగరాజపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో భూమి అసలు మంజూరు కాలేదు. 4వ విడతలో సర్వేనంబరు 129, 130, 131, 132లలో శ్రీరంగరాజపురం పొలంలో 10.90 ఎకరాలు మాత్రమే మంజూరు చేశారు. 5వ విడత అసైన్‌మెంట్‌లో అసలు మంజూరు చేయలేదు. 6వ విడతలో మాత్రం సర్వేనంబరు 10లో శ్రీరంగరాజపురంలో 3 ఎకరాలు మంజూరు చేసి ఉన్నారు. ఈ మేరకు ఇటీవల రెవెన్యూశాఖ రాష్ట్రవ్యాప్తంగా చేస్తోన్న సమగ్ర భూసర్వే కోసం రాజంపేట రెవెన్యూ అధికారులు గత 7 విడతల్లో అసైన్‌మెంట్ కమిటీ సమావేశాల్లో మంజూరు చేసిన భూముల వివరాలను జిల్లా కలెక్టర్‌కు స్కానింగ్ చేసి పంపారు. ఈ జాబితా కూడా' వార్త' సేకరించడం జరిగింది. దీన్నిబట్టి చూస్తే ఆకేపాడులో భూ అక్రమాలకు అధికారులు అక్రమాలకు పాల్పడ్డారో స్పష్టమవుతోంది. సెంటు భూమిలేని పేదలు ఎకరా భూమి కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ, నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే అవినీతి రెవెన్యూ అధికారులు మాత్రం మూడో కంటికి తెలియకుండా బినామీ పేర్లతో భూదాహం ఉన్న నేతలకు బరితెగించి ఎలా అక్రమాలకు సహకరించారో రెవెన్యూ వెబ్‌ల్యాండ్ పరిశీలిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయి. రెవెన్యూశాఖ నిర్వీర్యమయ్యేలా వ్యవస్థలో చీడపురుగుల్లా మారిన ఆకేపాడులో ప్రభుత్వ భూములను పరాధీనం చేసిన అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకొంటుందో వేచి చూడాల్సిందే.

# పెరుగుతున్న కరోనా

≫ రేటు 98.79శాతంగా ఉంది. ఇక దేశవ్యాప్తంగా రికవరీలు 4,41,63,883గా ఉన్నాయి. మరణాలుకూడా 1.19శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ వివరించింది. ఇప్పటివరకూ 220.65 కోట్ల డోసుల కరోనా టీకాలువేసినట్లు కూడావెల్లడించింది. దేశంలో మొత్తంఇప్పటివరకూ 5,30,831 మందిచనిపోయారని తేలింది.

# అది మరో 'డ్రామా'!

≫ గురిచేస్తున్నట్లు గుర్తించారు. త్వరలో మరోసారి సమావేశమై అందరితో చర్చించి ఒక నిర్ణయానికి రావాలని ఆ సామాజిక వర్గ పెద్దలు ఈ సమావేశంలో తీర్మానించుకున్నట్లు పలువురు చెబుతున్నారు. ఇది ఇలా ఉంటే సమావేశం జరిగిన అనంతరం ఆ సమాజికి వర్గానికి చెందిన ముగ్గురు శాసనసభ్యులను బహిష్కరించడంతో చెన్నైలో మరోసారి పెద్దలందరూ సమావేశం కానున్నారు. అనంతరమే బహిష్కరణకు గురైన శాసనసభ్యులు తమ రాజకీయ ప్రస్తావన ఎటువైపు వెళ్లేందుకు నిర్ణయం తీసుకుంటారని పలువురు నేతలు విశ్వసనీయ సమాచారం అందించారు.

# ఆ ఎమ్మెల్యేలను ఆధారాలతోనే సస్పెండ్ చేశాం

≫ ఎమ్మెల్సీ కంటే సీఎం జగన్ వ్యక్తిత్వం ముఖ్యమనుకున్నారన్నారు. చంద్రబాబు క్యారెక్టర్‌లేని వ్యక్తి, అనైతికంగా ఎమ్మెల్యేలను కొని ఎన్టీఆర్‌ను దించేసారో అందరికి తెలుసునన్నారు. పాదయాత్రకు స్పందన లేకున్నా అడ్డగోలుగా మాట్లాడుతున్న నారా లోకేష్‌కు తన సొంతజిల్లా చిత్తూరులో పోటీ చేసే దమ్ముందా ? అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబుకు అమ్ముడు పోయిన 23 మంది ఎమ్మెల్యేలకు పట్టిన గతే క్రాస్ ఓటింగ్ చేసిన ఎంఎల్ఏలకు పడుతుందన్నారు. సీఎం జగన్ సంక్షేమాభిలాషి, ప్రజలకు మంచి చేస్తున్నారన్నారు.

ప్రజలపై ఆయనకు అమిత విశ్వాసం ఉందన్నారు. 2024లోను సీఎం జగన్ నేతృత్వంలో తమ పార్టీ ఘన విజయం సాధిస్తా మని ఆయన తెలిపారు. ప్రజలు ఎప్పుడు తమను వెన్నంటి ఉంటారన్నారు. ఒక్క ఎంఎల్సీ గెలుపుతో టీడీపీ చేసే హడావిడి చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు.

# చాడీలు విని బయటకు పంపారు

≫ ఆమె నిన్నటి వరకు ఎవ్వరికి అందుబాటులో లేరు. ఈ నేపథ్యంలోఆదివారం ఉదయం ఆమె తాడేపల్లిల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత వర్గానికి చెందిన మహిళ అనేది చూడకుండా తనపై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారని శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేసారు. భద్రత కోసం హైదారాబాద్ వెళ్ళితే తాను అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచాం చేసారన్నారు. తాను ఏమన్నా గ్యాంగ్ స్టర్ నా అని ప్రశ్నించారు. హైదారాబాద్ సహారా ఎడారి కాదన్నారు. తాను సమాజంలో బాధ్యతగల వైద్యురాలినన్నారు. హైదారాబాద్‌లో టాప్ 10 వైద్యుల్లో తన పేరు ఉంటుందన్నారు. వైద్యురాలిగా తన సేవలకు గుర్తించే ముఖ్యమంత్రి జగన్‌తను తాడికొండలో పోటీ చేసే అవకాశం ఇచ్చారన్నారు. తనపై ఆఫీసుపై కొన్ని అరాచకశక్తులు దాడి చేసిన విషయం అందరికి తెలుసనన్నారు. వాస్తవానికి ప్రజా సేవ చేయడానికి తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అయితే తాను ఎంఎల్‌ఏగా ఎన్నికైన దగ్గర నుంచి కొందరు ఇబ్బందులు పెడుతూ వచ్చారన్నారు. తనపై పార్టీలో కుట్రలు మొదలు పెట్టారన్నారు. ముక్కు సూటిగా ఉండే తనను ఎలాగైనా రాజధాని ప్రాంతం నుంచి తప్పించాలని పార్టీలోన కొంతమంది కుట్రలు పన్నారని చెప్పారు. ప్రజాసేవ కోసం వచ్చిన తనను తన్ని రోడ్డు పడేశారన్నారు. తనను పిచ్చి కుక్కతో సమానంగా చూసారని ఆవేదన వ్యక్తం చేసారు, ఎమ్మెల్సీకి జీతం ఎంత ఉంటుందని విలేకరులను ప్రశ్నించారు. రూ. లక్ష లేదా రూ. లక్షన్నర వస్తుందన్నారు. అటువంటి ఎమ్మెల్సీని గెలిపించుకోవడానికి రూ. కోట్లులో డబ్బులు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. తాను ఎవ్వరికి ఓటు వేసానో తనపై ఆరోపణలు చేస్తున్న వారికి ఎలా తెలుసన్నారు. తన కోసం స్పెషల్‌గా పోలింగ్ బూత్‌లో సీసీటీవీ కెమెరాలు ఏవైనా పెట్టారా? అని ప్రశ్నించారు. రహస్యంగా జరిగే ఓటింగ్‌లో ఎవరు ఎవరికి ఓటేసారో ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. తనపై క్రాస్ ఓటింగ్ ఆరోపణలు ఎందుకు చేస్తున్నారని నిలదీసారు. పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయడంపై శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేసారు. ఇక తాను ఈ రోజు నుంచి స్వతంత్ర ఎమె ్మల్యేనన్నారు. తనతో పాటు మొన్నటి వరకు ఉన్న వారే తన కార్యాలయంపై దాడి చేసారన్నారు. తనపై సోషల్ మీడియాలో ఉద్దేశ పూర్వకంగా తప్పుడు వార్తలు పెడుతున్నారన్నారు. ఉద్దండరాయుని పాలెం ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకే కొందరు సీఎం జగన్‌కు చాడీలు చెప్పి పార్టీ నుంచి సస్పెండ్ చేయించారన్నారు. ఇకపై తాను ఇండిపెండెంట్ ఎంఎల్ఏ అమరావతి రైతుల హక్కుల పరిరక్షణకు పోరాడతానన్నారు.

# ఇంత అవమానమా?

≫ తల్లిని కించపరుస్తూ మాట్లాడారని, పార్లమెంటు సాక్షిగాప్రధానమంత్రి నెహ్రూ కుటుంబంపేరును వీళ్లెందుకు ఉపయోగించరంటూ ప్రశ్నించారని, ఇలా ఎన్నో రకాలుగా మమ్మల్ని అవమానపరిచిన వారిపై మాత్రం ఒక్కకేసు కూడా నమోదుకాలేదని ప్రియాంక గుర్తుచేసింది. అయినా మేం మౌనంగానే ఉన్నామని, రాహుల్‌గాంధీ వేసే ప్రశ్నలకు భయపడుతున్న బిజెపి సమాధానం చెప్పలేకనే ఆయన్ను వేధిస్తోందని, దేశం కోసం నా కుటుంబం పోరాడిందని, ఈభూమిలో నాకుటుంబసభ్యుల రక్తం ఉందని ఈదేశ ప్రజాస్వామ్యం నాకుటుంబ రక్తంతోముడిపడి ఉందని ప్రియాంక ధ్వజమెత్తారు. అహంకార ప్రభుత్వానికి నిరసనగా గళమెత్తే తరుణం వచ్చిందన్నారు. కర్ణాటకలో చేసిన వ్యాఖ్యలపై సూరత్‌లో కేసునమోదుచేసి విచారణలపేరుతో రాహుల్‌ను వేధించారన్నారు. రాహుల్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని బిజెపి చూస్తోందని ఆయన గొంతుకను మూగబోయేలాచేయాలన్నదే బిజెపి కుట్ర అని ఆమె అన్నారు. ఎవ్వరికీ భయపడరని, శిరస్సు ఖండించినా తలవంచని అలవాటు తన సోదరుడిదని ఆమె అన్నారు. దేశాన్ని స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఎలాంటి త్యాగాలుచేయాల్సి వచ్చినా మేం చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద జరిగిన ఈ సంకల్ప్ సత్యాగ్రహకు మల్లిఖార్జున్ ఖర్గేతోపాటు మాజీ కేంద్ర మంత్రులు చిదంబరం, సల్మాన్‌ఖుర్షీద్, జైరామ్‌రమేష్, పవన్‌కుమార్ బన్సాల్, ముకుల్ వాస్నిక్ ఇతర సీనియర్లు అందరూ పాల్గొన్నారు. అలాగే రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఆధ్వర్యంలోను, చత్తీస్‌ఘర్‌లో భూపేష్‌భాగెల్ ఆధ్వర్యంలోను సత్యాగ్రహ సంకల్ప్ దీక్షలు నిర్వహించారు.




# తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్‌లో 3 స్వర్ణాలు సాధించిన పి.రాజారావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి26:** తెలంగాణ స్టేట్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్-2023లో మూడు స్వర్ణాలు జిమ్ ట్రెయినర్ పి.రాజారావు సాధించారు. ఆదివారంనాడు రవీంద్ర భారతి ఆవరణలో పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ స్పోర్ట్స్ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మూడు కేటగిరీల్లో గోల్డ్‌మెడల్స్ అందుకున్నారు. ఇండియన్ పవర్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోని స్పోర్ట్స్ పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ తెలంగాణ జోన్ జనరల్ సెక్రటరీ జగ్గా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ సెక్రటరీ ఎం.రమేశ్‌రెడ్డి, జోన్ ప్రెసిడెంట్ బి.ఓం ప్రకాశ్, నిర్మల్ రాజ్, ప్రదీప్, రాకేశ్, శ్రీనాథ్ తదితరులు సహకరించారు.

## వారం - వర్జ్యం

**27-3-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరా భాద్ర
షష్ఠి రా.07-23; రోహిణి సా.04-25
వర్జ్యం ఉ.09-04 ల 10-44
తిరిగి వర్జ్యం రా.11-23 ల 01-05
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. శుభ యోగం.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు లభిస్తాయి.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ప్రశాంతంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. స్వల్ప సమస్యలుంటాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. వృత్తి విద్యలు అభ్యసించిన వారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 247515
2nd Prize Rs.7000/- 26315
3rd Prize Rs.3500/-
18542 36026 37170 37961 48472
49504 71586 79238 91643 95509
4th Prize Rs.200/-
0373 1076 1589 3136 3856 5228 5750
7421 7536 8773
5th Prize Rs.100/-
2515 4245 4471 6011 6077 6922 7003
7169 7291 7609
6th Prize Rs.50/-
0023 1637 3255 4532 6354 8187 9476
0270 1667 3389 4545 6578 8240 9505
0296 1931 3440 4562 6581 8347 9522
0330 2038 3497 4637 6684 8412 9531
0347 2072 3514 4688 7137 8425 9596
0397 2085 3570 5042 7292 8436 9666
0546 2288 3657 5050 7499 8437 9678
0682 2301 3770 5238 7529 8520 9806
0790 2405 3781 5508 7699 8560 9813
0803 2577 3945 5537 7718 8690 9879
0812 2581 4084 5909 7760 8726
0971 2641 4113 6053 7819 8887
1245 2707 4142 6073 7905 9006
1256 2897 4203 6096 7924 9012
1390 3138 4269 6128 7956 9140

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 415648
2nd Prize Rs.7000/- 99993
3rd Prize Rs.3500/-
06957 25434 34019 36753 49357
71578 72698 91735 92508 97959
4th Prize Rs.200/-
0978 2802 3102 3401 3451 3741 6899
7301 9681 9695
5th Prize Rs.100/-
0783 2891 3100 4360 4840 6662 6815
7706 7837 7986
6th Prize Rs.50/-
0012 2194 3613 4817 5713 7310 8930
0087 2243 3798 4860 5737 7426 9223
0221 2322 3822 4914 5888 7480 9231
0230 2346 3953 4960 5973 7509 9376
0259 2363 3986 5063 6017 7654 9393
0493 2608 3994 5123 6061 7731 9394
0818 2784 4031 5219 6166 8144 9562
1174 2948 4046 5272 6178 8171 9708
1337 2957 4093 5298 6294 8237 9816
1440 3278 4181 5301 6350 8433 9848
1467 3377 4194 5326 6545 8454
1585 3418 4280 5336 6778 8527
1687 3439 4349 5389 6809 8540
1895 3563 4396 5393 6830 8661
2105 3593 4505 5680 6917 8849

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 769259
2nd Prize Rs.7000/- 64809
3rd Prize Rs.3500/-
05501 14356 23166 23675 24039
33210 33471 72495 78911 84763
4th Prize Rs.200/-
1405 2256 2345 2693 3479 4966 6563
7555 7718 9360
5th Prize Rs.100/-
0046 0128 1158 1894 2120 4261 4844
5587 6896 7174
6th Prize Rs.50/-
0280 1616 3507 4565 6000 7993 9068
0288 1861 3511 4620 6118 8230 9243
0388 2007 3534 4764 6199 8302 9249
0568 2008 3606 4899 6255 8400 9272
0583 2314 3643 4901 6497 8496 9319
0759 2497 3728 4956 6677 8505 9353
0951 2504 3910 5006 6762 8516 9548
0953 2517 3941 5095 7042 8579 9714
1014 2700 4031 5222 7172 8600 9745
1121 2730 4058 5404 7314 8724 9800
1225 2734 4100 5486 7651 8883
1273 2845 4143 5508 7798 8891
1322 3061 4165 5883 7813 8922
1425 3362 4286 5907 7926 8930
1586 3436 4343 5983 7954 9042

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 858426
2nd Prize Rs.7000/- 48248
3rd Prize Rs.3500/-
01648 02044 05257 20794 23555
68790 69237 72182 89123 95220
4th Prize Rs.200/-
0024 0799 4466 4548 5424 6467 7453
8315 8714 8817
5th Prize Rs.100/-
0332 0670 1072 1724 1943 2191 3539
4257 4597 7903
6th Prize Rs.50/-
0007 1936 3382 4472 5753 7319 9135
0008 2053 3489 4695 5830 7435 9159
0015 2064 3523 4702 5881 7573 9261
0148 2103 3530 4704 6003 7625 9547
0180 2111 3590 4913 6019 7687 9569
0253 2476 3606 5045 6118 7727 9583
0433 2490 3656 5201 6351 7773 9587
0626 2505 3901 5212 6413 7891 9628
0789 2695 3933 5241 6606 8300 9681
0855 2741 3945 5346 6677 8340 9962
1373 2773 4043 5371 6792 8349
1437 3004 4091 5593 6904 8418
1497 3162 4120 5683 7106 8483
1882 3296 4277 5684 7211 8526
1900 3349 4363 5706 7316 8908

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 695963
2nd Prize Rs.7000/- 76891
3rd Prize Rs.3500/-
10636 18375 30443 44816 48152
54871 56921 64091 83761 98102
4th Prize Rs.200/-
0133 1087 2985 6449 7544 7720 8040
8050 8315 9626
5th Prize Rs.100/-
0287 3336 3408 4373 6550 6554 7189
8453 8672 9516
6th Prize Rs.50/-
0216 1187 2420 4296 5862 7075 9138
0370 1257 2755 4964 5931 7113 9191
0408 1404 2868 5027 6025 7328 9245
0424 1462 3139 5040 6051 7441 9289
0432 1928 3149 5198 6095 7443 9380
0526 1967 3215 5239 6156 7474 9395
0546 2053 3341 5330 6224 7632 9426
0707 2079 3449 5430 6276 7739 9429
0748 2204 3481 5456 6422 7834 9822
0757 2209 3730 5463 6439 8089 9940
0793 2234 3855 5468 6703 8274
0875 2262 3864 5595 6834 8359
0961 2361 3945 5609 6986 8558
1076 2377 4064 5698 7007 8569
1128 2404 4257 5756 7040 8836

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 613597
2nd Prize Rs.7000/- 27768
3rd Prize Rs.3500/-
12120 19224 21239 37270 39440
41315 44285 63339 78308 93073
4th Prize Rs.200/-
0820 1040 1158 1278 4105 4197 4291
7457 8218 9960
5th Prize Rs.100/-
0388 0582 0973 1844 2188 4111 4278
5637 6072 7703
6th Prize Rs.50/-
0042 1838 3287 4829 5952 7484 8871
0054 2118 3307 4903 5953 7545 8965
0099 2233 3347 4962 6000 7575 8997
0124 2251 3393 5004 6115 7722 9099
0155 2266 3771 5183 6301 7826 9117
0243 2324 3779 5223 6334 7919 9337
0259 2462 3861 5256 6337 8237 9359
0394 2499 3894 5278 6368 8247 9621
0954 2706 3981 5395 6420 8309 9856
1098 2742 4117 5405 6424 8314 9917
1369 2801 4249 5434 6434 8436
1563 3017 4328 5606 6889 8479
1644 3053 4545 5619 6957 8501
1704 3055 4595 5722 7174 8601
1808 3249 4759 5926 7302 8644

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 834621
2nd Prize Rs.7000/- 08590
3rd Prize Rs.3500/-
03578 09685 15151 22408 32598
40962 62873 71138 85298 97642
4th Prize Rs.200/-
0118 1276 3211 3354 3573 4666 5768
7527 8433 9760
5th Prize Rs.100/-
0660 1090 1805 4863 6548 7195 7515
9562 9721 9733
6th Prize Rs.50/-
0019 1469 2262 3915 5815 7925 9187
0152 1488 2416 3974 5930 7964 9233
0245 1574 2514 4130 5979 8061 9248
0501 1754 2571 4201 6285 8155 9264
0545 1765 2818 4306 6329 8156 9295
0587 1784 2890 4317 6359 8161 9365
0778 1826 2900 4731 6515 8442 9532
0805 1863 3015 4999 6579 8508 9608
0839 1887 3031 5192 7020 8534 9714
0842 1945 3298 5290 7242 8577 9919
0919 2021 3358 5370 7489 8595
0947 2026 3386 5454 7689 8810
0985 2149 3470 5654 7772 8835
1140 2166 3663 5688 7842 9066
1158 2216 3880 5737 7887 9121

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 442343
2nd Prize Rs.7000/- 91698
3rd Prize Rs.3500/-
23439 29482 53835 59592 65844
71214 75887 93938 94551 95191
4th Prize Rs.200/-
0167 0197 0788 0813 0973 2553 6141
6848 7318 8747
5th Prize Rs.100/-
0734 3225 3357 4702 5750 6385 6401
6710 9051 9726
6th Prize Rs.50/-
0296 1841 3077 4562 5521 7304 8438
0361 1901 3221 4588 5656 7330 8696
0448 2102 3290 4682 5669 7463 8977
0532 2213 3424 4699 6007 7479 9094
0677 2317 3585 4777 6317 7497 9164
0945 2371 3707 4878 6341 7603 9638
1121 2401 3758 4909 6407 7701 9727
1156 2424 3790 4936 6528 7727 9741
1163 2440 3799 4945 6574 7807 9778
1197 2451 3809 5021 6605 8101 9922
1378 2557 3846 5031 6689 8135
1603 2759 4038 5058 6870 8137
1728 2843 4096 5127 7010 8158
1742 2888 4453 5348 7185 8238
1768 2916 4479 5391 7223 8286

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 233445
2nd Prize Rs.7000/- 37427
3rd Prize Rs.3500/-
12458 17540 26412 28104 42214
51500 64256 66677 71785 74674
4th Prize Rs.200/-
0048 1178 4682 5314 5839 6707 7639
8649 9314 9619
5th Prize Rs.100/-
0754 0938 1163 2557 6198 6774 6952
6979 8497 8717
6th Prize Rs.50/-
0172 1237 2740 4611 5397 6782 8410
0280 1373 2837 4617 5510 6812 8517
0449 1636 3098 4673 5653 6908 8731
0475 1836 3161 4706 5704 7136 8841
0484 1878 3222 4734 5718 7166 9012
0527 2048 3371 4767 5762 7196 9183
0530 2096 3561 4879 6032 7231 9367
0602 2272 3724 4918 6125 7329 9640
0609 2368 3878 5074 6240 7505 9647
0680 2378 4137 5079 6266 7689 9878
0792 2473 4283 5099 6270 7858
0859 2484 4285 5244 6334 7923
0915 2492 4434 5303 6460 8033
1044 2539 4447 5384 6649 8066
1071 2646 4603 5393 6709 8175

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 368264
2nd Prize Rs.7000/- 56262
3rd Prize Rs.3500/-
02427 18986 30320 31912 55654
81688 82498 83688 94632 99380
4th Prize Rs.200/-
1748 2750 3522 4993 5278 6058 6314
6500 7293 9198
5th Prize Rs.100/-
0035 0734 0832 2703 2825 5958 6130
6379 7593 8362
6th Prize Rs.50/-
0217 1826 3018 4287 5346 7250 8646
0277 1928 3033 4348 5464 7466 9070
0336 1986 3085 4353 5773 7476 9256
0348 2021 3116 4411 5810 7550 9308
0698 2114 3142 4635 5883 7663 9337
0851 2136 3287 4644 6179 7673 9460
0931 2171 3294 4673 6227 7836 9587
0940 2210 3305 4734 6374 8022 9596
1005 2328 3420 4848 6460 8026 9712
1050 2396 3585 5007 6515 8184 9987
1170 2613 3833 5009 6681 8198
1242 2636 3920 5257 6757 8228
1524 2719 3965 5273 6886 8233
1589 2835 3990 5275 7094 8492
1744 2994 4271 5327 7195 8523

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 153618
2nd Prize Rs.7000/- 85764
3rd Prize Rs.3500/-
14784 25965 32564 36869 46963
55909 67937 75031 85208 91723
4th Prize Rs.200/-
1651 1802 2888 3922 4732 5441 6428
7919 9554 9969
5th Prize Rs.100/-
0265 1433 1628 5423 6162 7345 7458
9177 9179 9596
6th Prize Rs.50/-
0133 1406 2427 3583 6154 7708 9425
0196 1474 2456 3648 6294 8064 9520
0234 1572 2600 3769 6339 8171 9535
0311 1584 2639 4190 6362 8374 9559
0356 1616 2643 4456 6554 8726 9566
0439 1702 2832 4512 6585 8762 9602
0490 1733 3019 4555 6733 8766 9639
0515 1809 3068 4819 6744 8818 9660
0544 1832 3131 4869 6761 8823 9769
0582 1878 3178 4925 6772 8913 9995
0724 2074 3266 5013 7005 9078
0767 2105 3430 5078 7240 9099
1288 2164 3473 5158 7348 9149
1339 2358 3496 5340 7504 9254
1362 2422 3527 5808 7590 9284

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 241869
2nd Prize Rs.7000/- 45895
3rd Prize Rs.3500/-
13456 25780 36908 43568 56832
61249 72825 73034 85314 94235
4th Prize Rs.200/-
1173 1448 1648 1808 2149 3648 6521
7001 9331 9989
5th Prize Rs.100/-
2943 4786 4899 5451 5845 6087 6945
7293 7295 8456
6th Prize Rs.50/-
0048 1373 2966 4159 5402 6452 8820
0126 1390 3000 4170 5410 6533 9126
0168 1425 3172 4203 5622 6738 9196
0256 1587 3183 4280 5643 6989 9426
0279 1687 3318 4505 5663 7115 9462
0356 1865 3406 4910 5813 7289 9721
0508 1974 3475 4959 5996 7396 9730
0545 2016 3483 4974 5998 7835 9738
0554 2363 3513 4979 6041 7976 9861
0576 2523 3556 4982 6120 7997 9882
0695 2801 3625 5125 6137 8044
1093 2840 3790 5230 6285 8518
1103 2937 3867 5233 6345 8534
1153 2941 3985 5308 6357 8596
1207 2963 4000 5334 6378 8641

# భళి భళి.. బాహుబలి

## పేరు మారినా స్పీడు తగ్గలే



**శ్రీహరికోట (తడ), మార్చి 26 ప్రభాతవార్త:** బాహుబలి..ఈ పేరు భారతకు బాగా కలిసొచ్చింది. ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలో బాహుబలి రాకెట్లు భళిభళి అనిపించుకుంటున్నాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గత 60 ఏళ్లుగా ఎన్నో రాకెట్లు రూపొందించి విజయవంతంగా ప్రయోగం చినప్పటికీ బాహుబలి జోరు అంతా ఇంతా కాదు. ఈ తరహా రాకెట్లు వరుసగా ఆరు విజయవంతం కావడం సరి కొత్త చరిత్రగా నిలిచింది. భారత శాస్త్రవేత్తలకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్వి)లు కూడా మొదట వైఫల్యంతోనే ప్రారంభమయ్యాయి. అయితే భారీ రాకెట్ బాహుబలి మాత్రం విజయంతోనే బోణీకొట్టింది. ఇప్పటికి అలా అలా ఆరు ఘన విజయాలు సొంతం చేసుకుంది. జీఎస్ఎల్వి మార్క్3 పేరుతో మొదట ఈ రాకెట్ను రూపొందించారు. జియో సింక్రనస్ లాంచ్ వెహికల్లో క్రయోజనిక్ దశ అత్యంత క్లిష్టమైనది. ఈ దశ వైఫల్యంతో మొదట జీఎస్ఎల్వి రాకెట్లు కొన్ని విఫలం చెందాయి. అయితే మార్క్3 పేరు పెట్టిన తర్వాత జీఎస్ఎల్వి తరహా రాకెట్లో మార్పులు చేసిన అనంతరం అపజయమే లేదు. గత ఏడాది అక్టోబర్ 23న ఇదే తరహా రాకెట్ విజయవంతంగా ప్రయోగించినప్పుడు ఇస్రో ఛైర్మన్ మాట్లాడుతూ దాన్ని ఐదవ తిరుగులేని విజయంగా ప్రస్తావించారు. ఆదివారం ఆ విజయాల సంఖ్య ఆరుకు చేరింది. వాస్తవానికి గత తొమ్మిదేళ్ల వ్యవధిలో ఈ తరహా రాకెట్లు ఆరు మాత్రమే తయారయ్యాయి.ప్రస్తుతం మాత్రం అత్యంత ప్రతిష్టాత్మక ప్రయోగాలన్నీ ఈ బరువైన రాకెట్ ద్వారానే జరపాల్సిన అవసరం ఇస్రోకు ఏర్పడింది. కమర్షియల్ లాభాలు కూడా పెంచుకునే దిశలో ఇస్రో మార్క్3 తరహా రాకెట్లను రూపొందించుకుంటోంది. గత ప్రయోగానికి ఎల్వీఎం3-ఎం2 అని పేరు పెట్టగా ఈసారి ఎల్వీఎం3-ఎం3 పేరుతో రూపొందించారు. అతి త్వరలో జరగనున్న చంద్రయాన్3 ప్రయోగానికి ఎల్వీఎం3-ఎం4 పేరు పెట్టనున్నారు. ఆరు టన్నుల ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలో చేర్చగలుగుతున్న ఈ బాహుబలి రాకెట్ మొదటిసారి 2014 డిసెంబర్ 18న జరగగా, రెండో జీఎస్ఎల్వి మార్క్3ని 2017 జూన్ 5న విజయవంతంగా ప్రయోగించారు. ఆ తర్వాత 2018 నవంబర్ 14న మూడో మార్క్3 ప్రయోగం జరిగింది. నాలుగోసారి 2019 జూలై 14న అర్ధరాత్రి చంద్రయాన్2 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారా ప్రయోగించాలని ప్రయత్నిస్తే చివరి క్షణాల్లో గ్యాస్ లీక్ వల్ల నిలిపివేయించింది. దీంతో శాస్త్రవేత్తలు మళ్లీ అకుంఠిత దీక్షతో కష్టపడి అదే ఏడాది జూలై 22న జాబిల్లిపైకి ఈ రాకెట్ ద్వారానే చంద్రయాన్2 ను ప్రయోగించారు. చంద్రయాన్2 ఉపగ్రహం అనుకున్న రీతిలో అంతరిక్షకక్ష్యకు చేర్చడంలో జీఎస్ఎల్వి



మార్క్3 విజయవంతమైంది. ఆ తర్వాత ప్రస్తుతం ఐదు, ఆరు ప్రయోగాలను వన్వెబ్ వారి కోసం కమర్షియల్గా విజయవంతంగా ప్రయోగించారు. దీనితో మన బాహుబలి సత్తా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది.

## రాకెట్ ప్రయోగం విజయవంతం పట్ల గవర్నర్, సిఎం హర్షం

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీహరికోట,షార్నుంచి ఆదివారం ఉదయం ప్రయోగించిన ఎల్వీఎం-3-ఎం3రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఇస్రో అధికారులను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందించారు.గవర్నర్ రాజ్భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనల్లో, సిఎం జగన్ ట్విటర్ ద్వారా ఎల్వీఎం-3-ఎం3రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భారత అంతరిక్ష చరిత్రలో ఒక ముఖ్యమైన రోజుగా వారు అభివర్ణించారు. ఎల్వీఎం-3-ఎం3 ప్రయోగం ఇస్రో ఎంతో గర్వకారణమన్నారు.దేశ ప్రతిష్ఠను మన సాంకేతికతను ఈ రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం ద్వారా విశ్వవ్యాప్తంగా పెరిగిందన్నారు.అంతరిక్ష ప్రయోగాల్లో భారత తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు.ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్.ఎస్.ఎస్.ఛీఫ్ మోహన్భగవత్

## సంగమేశ్వర్లో మోహన్ భగవత్ ప్రత్యేక పూజలు

### పోలీసుల వలయంలో సంగమేశ్వరం

**కొత్తపల్లి,మార్చి 26,ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ చీఫ్ మోహన్ భగవత్ సంఘ చాలక్ నంద్యాల జిల్లా సంగమేశ్వరం పర్యటన విజయ వంతమైంది. ఆదివారం ఆయన సప్తనదుల సంగమేశ్వరం రావడంతో ఆలయ అర్చకులు తెలకపల్లి రఘురాంశర్మ మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలోని దేవతా మూర్తులను దర్శించుకొని వేప దారుని శివలింగానికి సప్త నదుల జలాభిషేకం, పాలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చనతో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మంగళ హారతి ఇచ్చారు. భీమలింగ ప్రదేశంలో సప్తనదులు కలిసే ప్రాంతాన్ని పరిశీలించగా ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను ఆయనకు వివరించారు. అనంతరం గోకవరం గ్రామంలోని భక్తకన్నప్ప గురుకులం అవాస్ను సందర్శించి మొక్కలు నాటారు. అవాస్ కమిటీ సభ్యులతో గిరిజన విద్యార్థులు స్వాలంభనంగా ఎదిగేలా చూడాలనిసూచించారు. ఆర్.ఎస్.ఎస్. చీఫ్ రాక సంధర్భంగా సంగమేశ్వరంలో భారీ భంధోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డి, డియస్పీ శృతి, ఆర్డీఓ ఎం.దాసు బందోబస్తు పరిశీలించారు. కార్యక్రమంలో నందికొట్కూరు విభాగ గ్రామవికాస్ అల్వాల బాలయ్య, కర్నూలు విభాగ్ ప్రచారక్ సురేంద్ర, నంద్యాల విభాగ్ సంపర్క్ శివప్రసాద్, సంఘమిత్ర అవాస్ శ్రీనువాసులు పాల్గొన్నారు.

## టిటిడిపై అధికారపార్టీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు!

### ఎమ్మెల్యేలకు, టిటిడి బోర్డుకు గౌరవం ఇవ్వడంలేదంటూ అన్నా రాంబాబు ఆగ్రహం



గిద్దలూరు ఎమ్మెల్యే అన్నారాంబాబు

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** అధికారపార్టీకి చెందిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నారాంబాబు తిరుమలలో టిటిడి అధికారుల తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏకంగా ఓ ఉన్నతాధికారి వ్యవహారం ఒంటెద్దుపోకడగా మారిందని, ఆయన తీరుతో టిటిడిలో అధికారులు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు చివరకు బోర్డుసభ్యులకు కూడా సముచిత గౌరవం ఇవ్వడంలేదని, విలువ లేకుండా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఈ విషయంపై ఫిర్యాదు చేస్తానని అన్నారు. వైసిపి ఎమ్మెల్యే అన్నారాంబాబు ఆదివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి విఐపి బ్రేక్ దర్శనం కోసం సిఎంఒలోని ఓ ఉన్నతాధికారి నుంచి సిఫార్సు లేఖను తెచ్చానని, ఆ లేఖకు తగిన విలువ లేకుండా,తాను ఎమ్మెల్యేననే ప్రాధాన్యత కూడా లేకుండా చేశారని అసహనం చెందారు. అంతేగాక ఎమ్మెల్యేల వాహనాలను అలిపిరి తనిఖీ కేంద్రంలో తనిఖీ చేసి పంపుతుండటం బాధాకరమని, ప్రోటోకాల్లో ఉన్న తమ వాహనాలకు వివిపి గేట్లో ప్రవేశం లేదంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏకంగా టిటిడిలో ఓ ఉన్నతాధికారి, కొందరు అధికారులు తీరు ఇష్టారాజ్యంగా మారిందని విమర్శించారు. టిటిడి ఆ అధికారి ఎస్టేట్ కాదని, సిఎంఓ సిఫార్సును కాదనడం ఆయన ఎవరని ఆగ్రహంతో మీడియాముందు ఆవేదన వెల్లగక్కారు. ఏకంగా ఆ అధికారిపై ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి ఫిర్యాదు చేస్తానని,ఏదో ఒకటి తేల్చుకుంటానని అన్నారాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు టిటిడిలో సంచలనం రేకెత్తిస్తోంది. సామాన్య భక్తులకు ప్రాధాన్యతకల్పించడాన్ని స్వాగతిస్తున్నామని, ప్రోటోకాల్లో ఉన్న తమకు జనరల్ కేటగిరిలో దర్శనాలు చేయించడమేంటని సూటిగా ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు టిటిడిలో ప్రోటోకాల్ గౌరవం ఇచ్చారని గుర్తుచేశారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఈ వ్యవహారంపై దృష్టిసారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## డిప్యూటీ డైరెక్టర్ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు

### రాయచోటి డిఎస్పీ శ్రీధర్



**రాయచోటి, మార్చి 26ప్రభాతవార్త:** అన్నమయ్యజిల్లా రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్లో అనుమానస్పదంగా మృతి చెందిన పశుసంవర్ధకశాఖ డిప్యూటి డైరెక్టర్ చిన్న అచ్చన్న మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు రాయచోటి డిఎస్పీ శ్రీధర్ తెలిపారు. రాయచోటిలో ఆదివారం విలేకరుల సమావేశంలో డిఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ చిన్న అచ్చన్న గువ్వల చెరువు ఘాట్ రోడ్ రక్షణ గోడకు 15 అడుగుల కింద భాగంలో శవం బోర్లపడి ఉండడం గ్రామ పంచాయతీ విఆర్వో ఫాతిమా ఫిర్యాదు మేరకు లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్సెక్టర్ వరప్రసాద్, రామాపురం ఎస్ఐ కాండారెడ్డి సంఘటనా స్థలంలో పరిశీలించి పంచమాన నిర్వహించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు శవాన్ని అందజేసినట్లు డిఎస్పీ తెలిపారు. మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. మృతుడు చిన్నఅచ్చన్న మహబూబ్నగర్ జిల్లా వనపర్తి వెటర్నరి ఆస్పత్రి అసిస్టెంట్గా పనిచేస్తూ సస్పెండ్కు గురైనట్లు తెలిసిందన్నారు. మృతుడు నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ రామచంద్రమిషన్ దగ్గర నివాసం ఉన్నట్లు తెలి పారు. తమ దర్యాప్తులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. చిన్న అచ్చన్న గోడపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడడం ఎవరైనా త్రోయడం జరిగిందా లేక ఇటీవల సస్పెన్షన్కు గురికావడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడా లేక హత్య చేశారా అని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈనెల 14వ తేదీ కడప వన్టౌన్ పోలీసుస్టేషన్లో చిన్నఅచ్చన్న కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. త్వరలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు.

## తిరుమలలో గంజాయి వ్యాపారం జగన్ ప్రభుత్వ వైఫల్యం: నెట్టెం రఘురామ్



**జగ్గయ్యపేట, మార్చి 26, ప్రభాతవార్త:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి క్షేత్రంలో గంజాయి వ్యాపారాలు జరుగుతుండటం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని, పాలకుల చేతకానితనానికి ఇది నిదర్శమని మాజీమంత్రి, ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ఆరోపించారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశం మొత్తంలోపట్టుబడిన గంజాయిలో 26 శాతం ఆంధ్రాలోనే పట్టుబడిందని, పోలీసులు మాత్రం 1775 కేసులు నమోదుచేశారని, రోజూ టన్నుల కొద్దీ గంజాయి వ్యాపారాలు జరుగుతుండటం అత్యంత హేయమైనదన్నారు. వైఎస్ఆర్ జిల్లా పోలీసులు 11మంది స్మగ్లర్లను అరెస్ట్ చేయటం బట్టి వైఎస్ ఆర్సిపి నాయకులు స్మగ్లర్లకు సహకరిస్తున్నారనేది సుస్పష్టమవుతుందన్నారు. జగన్మోహనరెడ్డి పరిపాలనలోకిరాకముందు 2018లో చంద్రబాబుపాలనలో 6600 కిలోలు, 2020లో 97వేల కిలోలు పట్టుబడగా, జగన్మోహనరెడ్డి పరిపాలనలో 2021లో 2 లక్షల కిలోలు పట్టుబడటం బట్టి ఎంత దారుణం జరుగుతుందో తేటతెల్లం అవుతుందన్నారు. దేశం మొత్తంలో ఎక్కడ పట్టు బడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ ఉండటం శోచనీయమన్నారు. రాష్ట్రం అధోగతిపాలు కాకముందే ఈదుర్మార్గాన్ని నివారించుకోవాల్సివుందన్నారు. ఇందుకు ప్రజలను చైతన్యవంతుల్ని చేసి గంజాయి వ్యాపారాలను తుద ముట్టించేందుకు తెలుగుదేశం పార్టీ ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తుందన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలపై ధ్వజం

### శ్రీకాళహస్తి టిడిపి నేత బొజ్జల




ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్రెడ్డి

**శ్రీకాళహస్తి, మార్చి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి శాసనసభ్యుని ఆరాచకాలపై తామేమి చేయలేకపోయాము.అయితే భగవంతుని స్క్రిప్ట తయారు అవుతుంది. దేవుడు వదలిపెట్టడని శ్రీకాళహస్తి తెలుగుదేశం ఇన్చార్జి బొజ్జల సుధీర్రెడ్డి అన్నారు.ఆదివారం ఎన్టిఆర్భవన్లోనిపార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన శాసనసభ్యుని ఏకపక్ష నిర్ణయాలపై శివమెత్తారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణంకు పడగొట్టిన సమయంలో ప్రతిపక్షాలకు గాని పట్టణ ప్రముఖులకు ఆహ్వానించక ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవటానికి ఇదేమైనా శాసనసభ్యుని జాగీరా? అని ప్రశ్నించారు. ఇక ఇక్కడ పడగొట్టిన రాళ్ళకు సంబంధించి పురాతన రాళ్ళపై నెంబరింగ్ కూడా వేయకపోవటాన్ని గమనిస్తే వారి ఏకపక్ష నిర్ణయాలు అర్థమౌతాయన్నారు. ఇక్కడ ఏం దొరికింది? ఎంత దొరికింది? అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇక్కడ భారీ ఎత్తున నిధులు బంగారునాణేములు దొరికితే వాటిని హైదరాబాదుకు చేర్చి అమ్ముకోవటానికి శాసనసభ్యుడు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. భగవంతుడు వదలిపెట్టడని స్క్రిప్ట తయారు అవుతుందన్నారు.

**అవినీతి పాలనకు రోజులు దగ్గర పడ్డాయి:** శ్రీకాళహస్తిలో అవినీతి పాలనకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతూ తెలుగుదేశం వారిపై అక్రమంగా దళిత,గిరిజన వేధింపు కేసులను బనాయించి వేధిస్తున్నారన్నారు. ఇందుకు ఏర్పేడు సిఐ శ్రీహరి ముందుండి నడిపిస్తున్నారని ఆయన అవినీతి భాగోతాన్ని బయటపెట్టుటకు ఆధారాలు సేకరించామన్నారు.ఆయన అవినీతికి అంతు లేకుందన్నారు. నెలకుకనీసం రూ.30లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆతను ఒక పోలీసు ఆఫీసర్గా పని చేయటం లేదని స్వర్ణముఃి నుంచి ఇసుక అక్రమ రవాణాను ఆయనే దగ్గరుండి నడిపిస్తున్నట్లు వివరించారు. ఆయన వ్యాపార లావాదేవిలన్నీ తిరుపతి కేంద్రంగా సాగిస్తున్నారని ఆరోపించారు. కాగా ఎంఎల్సి ఎన్నికల రోజు పోలింగ్ సరళిని పరిశీలించుటకువెళ్ళిన తాము పోలింగ్ కేంద్రంలో సిఐ వ్యవహారిస్తున్న తీరును ప్రశ్నించామన్నారు. అక్కడ వైకాపా నాయకులకు ఏం పని అని ప్రశ్నించాము. పోలీసుల విధి నిర్వహణను సక్రమంగా చేయమంటే సిఐకుమద్దుతుగా మాపార్టీ నుంచి వెళ్లిన దామోదరం అడ్డుపడ్డాడని తాను ఆతన్ని ఎంతో గౌరవంగాసంబోధించానన్నారు.కానీ ఆతను చొక్కా చించుకొని తనపై 70 సంవత్సరాల వృద్దుడు హత్యాప్రయత్నం చేసాడంటూ హంగామాచేస్తే దాన్ని ఆసరా తీసుకొని సిఐ ఎస్సి ఎస్టి అట్రాసిటికేసును శాసనసభ్యుని ఆదేశాలతో నమోదు చేసి ఇబ్బంది పెడుతున్నారని సుధీర్రెడ్డి ధ్వజమెత్తారు.ఇవన్ని లెక్క పెడుతున్నాము. తాను శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా గెలవటం తథ్యం. అందరి లెక్కలు తేల్చటం ఖాయమన్నారు.

**లాంకో నజరానాల మాటేమిటి?:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రాచగున్నేరి వద్ద ఇసిఎల్ కంపెనీ రాజ్యాంగ విరుద్దంగా ప్రభుత్వ రోడ్డును ఆక్రమించుకుంటూ ఓ గ్రామానికి(చిందేపల్లి) దారి లేకుండా అడ్డంగా గోడ నిర్మిస్తుంటే శాసనసభ్యుని మౌనంలో అంతర్యమేమిటని సుధీర్రెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ నుంచి ఆయనకు కంపెనీ నజరానాలు,ప్లాట్ల బహూకరణ వల్లనే మౌనం వహించారని ధ్వజమెత్తారు.ఓ ప్రభుత్వానికి సంబంధించిన రోడ్డునుజిల్లా కలెక్టర్ ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు.తాము ప్రజా పక్షమని ప్రజల సంక్షేమానికి సమాజికాభివృద్ధికి వెనుకాడేది లేదన్నారు. ఎన్నికేసులు పెట్టినా జంకేది లలేదన్నారు.నియోజకవర్గంలో ఆక్రమణలకు సంబంధించి అన్ని ఆధారాలుసేకరించామన్నారు. త్వరలోనే శ్రీకాళహస్తిలో జరిగిన అవినీతి కుంభకోణాలను మీడియాకు విడుదల చేస్తామన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ




శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, మార్చి 26 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్ బాబు, వారి సిబ్బంది ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు.అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఆదివారం భక్త జనులు తండోపతండాలుగా శ్రీకాళహస్తికి తరలివచ్చారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్మాలిక్,టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్,సుదర్శనం వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.అలాగే ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను సమీక్షించారు.అలాగే క్యూలైన్లలో దళారులనుక్రమబద్ధీకరించాలని సిబ్బందికి సూచించారు.

**భక్తుల ఇక్కట్లు:** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులు స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు.దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది. లేకుంటే ఇంకా భక్తులు దోపిడికి గురౌతూ దేవస్థానం అభాసుపాలయ్యే ప్రమాదం ఉంది. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సి న అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహారిస్తున్నారు.దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. భక్తులు త్వరత్వరగా దర్శనం చేసుకొని వెళ్ళాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

## వేసవి ఆరంభంతో.. మళ్లీ తిరుమల ఘాట్లో చిరుతలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** యధేచ్ఛగా శేషాచలం అటవీప్రాంతంలో సంచరించే అడవిజంతువులు రెండున్నరసంవత్సరాల క్రిందట కరోనా వైరస్ లాక్డౌన్ సమయంలో భక్తుల సంచారం లేకపోడంతో తిరుమల కొండపై, ఘాట్రోడ్లలో చిరుతలు బెంబేలెత్తించాయి. ఇవేగాక ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు,దుప్పులు అడవిని వదలి ఘాట్రోడ్డు బాట పట్టిన విషయం విదితమే. తాజాగా మళ్ళీ తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్లో 35వ మలుపువద్ద చిరుతపులి కనిపించడంతో వాహ నదారులు హడలిపోయారు. గతంలో చిరుతపులులు ఏకంగా మొదటి ఘా ట్లో ఏనుగుల ఆర్చి వద్ద, 7వమైలు ప్రాంతంలో రోడ్డు దాటుతూ వాహ నదారులకు కనిపించడం, ద్విచక్రవాహనాలను కొన్నిగంటల పాటు నిలిపివేయడం జరిగింది. తాజాగా మళ్ళీ వేసవికాలం రావడంతో మార్చిచివరి వారంలోనే శేషాచలం అడవిని వదలి జంతువులు ప్రధానంగా చిరుత పులులు జనావాసాల్లోకి వస్తుండటం భక్తులకు వణికిస్తున్నాయి. రెండేళ్ళ క్రిందట రెండోఘాట్లో చిరుతపులి ద్విచక్రవాహనదారులపై దాడి చేయడం, ఇద్దరు ట్రాఫిక్ పోలీసులు బాధితులు కావడం తప్పించుకోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఇప్పుడు మళ్ళీ తిరుమలఅడవుల్లో ఉన్న చిరుతపులులు అడ వినుంచి ఘాట్రోడ్డుబాట పట్టడంతో ఎప్పుడు,ఎక్కడ నుంచి వచ్చి దాడి చేస్తాయోననే భయం స్థానికుల్లోనేగాక యాత్రికుల్లో కలవరపెడుతోంది. ముఖ్యంగా తిరుమల మొదటి ఘాట్లో భక్తులు సమయం, సందర్భం లేకుండా వెంకన్న దర్శనం ముగించుకుని ద్విచక్రవాహనాల్లోనేగాక వాహ నాల్లో తిరుగుప్రయాణమవుతుంటారు. ఏకంగా తిరుమలకొండపై వ్యాపా రాలు చేసుకునేవారు, హోటళ్ళు, దుకాణాలలో పనిచేసే సిబ్బంది, టిటిడి ఉద్యోగులు సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ద్విచక్ర వాహనాలపై క్రిందకువెళుతుంటారు. ఇలాంటి సమయంలో చిరుత భయం వెంటాడుతోంది.

**ఆహారం,నీటికోసం జనసంచారంలోకి!:** శేషాచలంఅటవీప్రాంతం విస్తరించిన తిరుమల,తిరుపతి మధ్యలో దాదాపు 50కిపైగా చిరుతలు ఉన్నట్లు అటవీశాఖ గుర్తించింది. అంతేగాక ఈ మధ్య కాలంలో చిరుతలు కొన్ని పిల్లలకు జన్మనిచ్చినట్లు కూడా చెబుతున్నారు. సుమారుగా 60కిపైగా చిరుతలు తిరుమల అడవిలో ఉన్నట్లు పాదముద్రలను బట్టి అంచనా వేస్తున్నారు. వేసవిలో అడవిలో ఆహారం దొరకక, నీరుదొరకకపోవడంతో ఇలా దారితప్పి ఘాట్లో వచ్చేస్తున్నాయనేది అటవీశాఖ అధికారుల సమాచారం. అడవిలో ఉన్న చిరుతలు ఎటువైపు నుంచి ఎలా వస్తాయనేది కనుక్కోవడం కొంత కష్టమేనని చెబుతూన్నారు.భక్తులు ,ద్విచక్రవాహనదారులు వీలైనంత వరకు చీకటిపడకముందే కొండదిగడం మంచిదని, ఇద్దరుముగ్గురు కలసి గుంపుగా వాహనాల్లో దిగాలని కోరుతున్నారు. చిరుతపులుల జాడ కనిపిస్తే అడవిలోకి మళ్ళించేందుకు చేస్తామని చెబుతున్నారు. మొత్తంమీద రెండేళ్ళ తరువాత మళ్ళీ మొదటిఘాట్లో చిరుతల సంచారంతో భక్తులు భయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధాని మోడీ,అమిత్షాల చేతిలో సిబిఐ, ఇడిలు కీలుబొమ్మలు


### పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ,హోంమంత్రి అమిత్షాల చేతిలో సీబీఐ.ఈడీలు కీలుబొమ్మలుగా మారాయని ఏపీపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆరోపించారు.నరేంద్రమోడీ పాలనకు వ్యతిరేకంగా, రాహుల్గాంధీ ఏంపీ పదవిపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఏపీ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. విజయవాడలో ఏపీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంకల్ప సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కేంద్ర వ్యవస్థల ద్వారా సోనియాగాంధీ, రాహుల్గాంధీని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించి మోడీ,అమిత్షా విఫలమయ్యారన్నారు.రాహుల్గాంధీపై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడటమే అన్నారు. అదానీ, అంబానీలకు దేశసంపదను మోడీ దోచిపెడుతున్నారని రాహుల్ పార్లమెంట్లో వివరించారన్నారు.అందుకే కక్షపూరితంగా ఆయనపై అనర్హత వేటు వేసారన్నారు. రాహుల్ భారత్జోడో యాత్రతో ఆయన ఎంత దృఢమైనేతో దేశ ప్రజ లకు అర్థమైందన్నారు.అనర్హత వేటు వేసినా ఆయన నిబ్బరంగా దేశం కోసం పోరాడాతనని ప్రకటించారన్నారు.దేశంలో కాంగ్రెస్పార్టీ పరిపూర్ణ ప్రజాదరణ పొందుతుందన్నారు. మోడీ కుట్రపూరిత రాజకీయాలకు ఇక కాలం చెల్లిందన్నారు. కేంద్రంలో ఆయన ప్రభుత్వాన్ని ప్రజలు వచ్చే ఎన్నికల్లో గద్దె దింపడం ఖాయమన్నారు.రాజకీయాల్లో పెనుమార్పులు సంభవిస్తాయన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందన్నారు.పార్టీ పిలుపు మేరకు పలు ఉద్యమాలకు ప్రజలు మద్దతు పలుకుతున్నారన్నారు.మోడీ,అమిత్షా విధానాలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ విశాఖ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రితో సహా పలు ప్రాంతాల్లో ఆందోళనను నిర్వహించింది.



## స్మగ్లర్లు పరార్: 16 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరుల్లో అటవీప్రాంతంలో విస్తరించిన ఎర్రచందనం వృక్షాలను నరికి దుంగలను అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్లు ఆదివారం తెల్లవారుజామున తప్పించుకున్నారు. అడవిలో పరారవడంతో వారు తరలిస్తున్న 16 ఎర్రచందనం దుంగలను తిరుపతి అటవీశాఖ టాస్క్ఫోర్స్ విభాగం స్వాధీనం చేసుకుంది. తిరుపతి టాస్క్ఫోర్స్ ఎస్పి కె.చక్రవర్తికి అందిన సమాచారం మేరకు డిఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో ఆర్ఐ కె.సురేష్కుమార్రెడ్డి సిబ్బంది సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. పాపవినాశనం పరిధిలోంచి దుంగలను తరలిస్తున్న స్మగ్లర్లు 16 ఎర్రచందనం దుంగలను వదలి పరారయ్యారు.



## ఏప్రిల్ 1న బాలకాండ అఖండపారాయణం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం ప్రపంచంలోని ప్రజల ఆయురారోగ్యం కోసం ఏడుకొండల్లోని నాదనీరాజనం వేదికపై ఏప్రిల్ 1వతేదీ శనివారం ఉదయం15వ విడత బాలకాండ అఖండపారాయణం జరగనుంది. ఆ రోజు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బాలకాండలోని 71నుంచి 73వ సర్గల వరకు 89శ్లోకాలను ఏకధాటిగా పారాయణం చేస్తారు. యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం కలిపి 25 శ్లోకాల పారాయణం జరుగుతుంది. మొత్తం 114 శ్లోకాలను పారాయణం చేయనున్నారు.

వార్త

మనిషిలో పశువు అంతరించినప్పుడు
దేవుడు కన్పిస్తాడు.

స్కిన్

-స్వామి శివానంద

# పుతిన్ అరెస్టుపైనే ఫోకస్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్‌నేరాల కోర్టు జారీచేసిన అరెస్టు వారెంటు ఇపుడుప్రపంచ దేశాల్లో చర్చకు నాందిపలికింది. గతవారంలోనే హేగ్ లో ఉన్న అంతర్జాతీయకోర్టు ఈవారంట్లను జారీచేసింది. రష్యా తాము ఈ కోర్టును పరిగణనలోనికే తీసుకోవడం లేదని, ప్రపంచంలోని చాలాదేశాలు ఈకోర్టును తీర్పులను ఆమోదించడంలేదన్న వాదనను తెరపైకి తెచ్చింది. పైగా అమెరికా, చైనాతోసహా ప్రపంచంలోని అత్యధిక దేశాలు గుర్తించని అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టుకు చట్టబద్ధతలేదన్న వాదనను తెరపైకితెచ్చింది. ఐసిసి వారంట్‌జారీతో ఏక్షణం లో అయినా పుతిన్‌ను ఎక్కడయినా అదుపులోకి తీసుకునే అవకాశంఉంది. మరోపక్క జర్మనీ ఐసిసి వారంట్‌కు మద్దతునిచ్చింది. తమ దేశంలో పుతిన్‌పర్యటించినపక్షంలో వెంటనే అదుపులోకి తీసుకుంటామని అంతర్జాతీయ కోర్టు అరెస్టువారంట్‌ను గౌరవిస్తామంటూ ప్రకటించింది. ఇదే తరహాలో అత్యధిక యూరోపియన్‌దేశాలు వ్లాదిమిర్‌పుతిన్ ఉక్రెయిన్‌పైచేస్తున్న దండయాత్రను అంగీకరించడంలేదు. అలాగే ఆంక్షలుకూడా ప్రకటించాయి. ప్రపంచంలోని అగ్ర రాజ్యాలుగా చెపుతున్న అత్యధిక దేశాలన్నీ కూడా ఇపుడు ఉత్తరకొరియా తరహాలో రష్యాపై ఆంక్షలు విధించాయి. అయినా కూడా పుతిన్ వెనకడుగు వేయడంలేదు. ఉక్రెయిన్‌ను ఆసాంతం ధ్వంసంచేసి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా దండయాత్రనుకొన సాగిస్తున్నారు. పూర్తిగా విధ్వంసానికి గురైన ఉక్రెయిన్‌ను ఆధునీకరించి యధాతథ స్థితికి తీసుకురావాలంటే 40 లక్షలకోట్ల డాలర్ల నిధులు అవసరమవుతాయని ఐఎంఎఫ్ వంటి సంస్థలు ప్రకటించాయి. ఇక ఈ వివాదాలు అలాఉంటే ఈ వారంలో జారీఅయిన అరెస్టు వారంట్ పైనే ఇపుడు ప్రపంచ దేశాలు జరగబోయే పరిణామాలను ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. ఉక్రెయిన్‌లోని చిన్నారులను రష్యా సైనిక దళాలు కిడ్నాప్‌చేసి తమస్థావరాలకు తరలించారని ఐసిసి కోర్టుకు రుజువులతో నివేదికలు అందాయని ఆ కోర్టు చెపుతోంది. దీనికితోడు ఐసిసి ప్రత్యేక ప్రాసిక్యూటర్ కూడా ఉక్రెయిన్‌లో పర్యటించి వాస్తవపరిస్థితులపై పరిశీలనచేసి నివేదికలను కోర్టుకు అందచేసారు. వీటి ఆధారంగాను, మానవహక్కుల కమిటీల నుంచి అందుతున్న నివేదికల ఆధారంగా కోర్టు ముందు అరెస్టు వారంటును జారీచేసింది. దీనిపై పుతిన్ పరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం వెనుక ఆయన తలబిరుసుతనమేనని స్పష్టం అవుతోంది. ఓపక్క ఉక్రెయిన్‌రష్యా యుద్ధం ముగింపుకోసం మధ్యవర్తిగా చైనా రంగంలోకి దిగింది. అధ్యక్షుడు జిన్‌పింగ్ మాస్కో పర్యటనలో పుతిన్‌తో ప్రత్యేక భేటీనిర్వహించి వెళ్లారు. మరోవైపునుంచి స్పెయిన్, మెక్సికో వంటి దేశాధినేతలను కూడా రంగంలోకి దించేందుకు చైనా తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇవన్నీ ఒకఎత్తయితే ఉక్రెయిన్‌పై క్షిపణి దాడులు, డ్రోన్ల దాడులతో ఆదేశప్రజలను రష్యాదళాలు ఊపిరి తీసుకోనివ్వడంలేదు. రాజధాని క్వీవ్‌నగరాన్ని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకువెళుతున్నా ఉక్రెయిన్‌దళాలు కూడా అందుకు తగినట్లుగానే పోరాటంచేస్తున్నాయి. అమెరికా, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలనుంచి అందుతున్న నాటో ఆయుధ సాయం తో ఉక్రెయిన్‌కూడా రష్యాకు ధీటుగా బదులిస్తోంది. ఈ వాతావరణం ఇలా కొనసాగుతుంటే ఇపుడు అకస్మాత్తుగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై జారీ అయిన అరెస్టువారంట్ తెరపైకి వచ్చింది. ఇదే జరిగితే హేగ్‌పై తమ క్షిపణిదాడులు దూసుకుపోతాయని, అలాగే జర్మనీ ఛాన్సలర్ కార్యాలయం వైపునకు కూడా క్షిపణిదాడులు రావాలని ఆదేశాలు భావిస్తున్నాయంటూ రష్యాభద్రతా మండలిడిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ హెచ్చరికలవంటి సందేశాలిచ్చారు. ఐసిసి జారీ చేసిన అరెస్టు వారంట్‌తో ఏదేశమైనా తమ అధ్యక్షుడు పుతిన్‌ను అరెస్టుచేస్తే ఆదేశంపై యుద్ధం ప్రకటించడమే తరువాయి అని చెపుతూ రష్యా డిప్యూటీ ఒకవిధంగా నాటో, ఐరోపాదేశాల కూటమిలకు హెచ్చరికలు చేసినట్లుగానే భావించవచ్చు. ఈహెచ్చరికలు అటుంచితే ఈవారంట్ జారీ అయిన తర్వాతనే రష్యాఅధ్యక్షుడు పుతిన్ రష్యా సేనలు ధ్వంసంచేసిన ఉక్రెయిన్‌లోని మారియుపోల్ నగరాన్ని సందర్శించారు. పైగాస్వయంగా ఆయనే కారునడుపుకుంటూ నగర వీధులను పరిశీలించడం అంటే ఐసిసి వారంట్‌ను ఒకవిధంగా సవాల్ చేసినట్లే భావించాలి. పైగా ఈ దేశాలు పుతిన్‌ను అరెస్టుచేయాలని తహతహలాడుతున్నాయని, వారికల ఎప్పటికీ నెరవేరదని కూడా మెద్వెదేవ్ చెపుతూ ఒకవేళ అరెస్టు అనేభావిస్తే అది రష్యా సమాఖ్యపైయుద్ధం ప్రకటించినట్లేనని పరిగణిస్తామన్నారు. అంతేకాకుండా ఏదేశం అరెస్టుచేస్తే ఆదేశం వైపు రష్యా క్షిపణులు దూసుకుపోతాయని చెప్పడం, పైగా అణుయుద్ధానికి నాందిపలికినట్లవుతుందని చేస్తున్న హెచ్చరికలు చూస్తుంటే ఉక్రెయిన్‌రష్యా యుద్ధం మరోవినాశనానికి దారి తీయనున్నట్లు తెలుస్తోంది. పైగా భద్రతామండలి డిప్యూటి అణుముప్పు తొలగిపోలేదని, పాశ్చాత్యదేశాలుఉక్రెయిన్‌కు ఆయుధాలు పంపిస్తున్నకొద్దీ ఈ అణుముప్పు మరింత బలపడుతున్నదని ఆయన చెప్పడాన్ని చూస్తే రష్యా తన రక్షణకోసం అవసరమైతే అణుయుద్ధానికైనా సిద్ధమేనని చెపుతున్నట్లుగా భావించాలి. రష్యాపతనం తర్వాత తమ సమాఖ్యపై ఈ పాశ్చాత్యదేశాలదే పెత్తనమని కలలుకన్నాయని వాటన్నింటినీ తమ అధ్యక్షుడు పుతిన్‌పటాపంచలు చేసారని రష్యా అధ్యక్షుడిని భుజానికెత్తుకున్నారు. ఇంతకీ ఈ అరెస్టు వారంట్‌తో రష్యాఅధ్యక్షుడు ఇపుడు ఏదేశానికెళ్లినా అరెస్టు అవుతారా, అదిసాధ్యమేనా అన్నది హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం నిర్ణయాలపై ఆధారపడిఉంది. ఉక్రెయిన్ పర్యటన తర్వాత పుతిన్ చైనాలో కూడా పర్యటించేందుకు సమాయత్తం అవుతున్నారు. ఈ క్రమంలో చైనాలోఐసిసివారంట్‌కు మద్దతులభిస్తుందా?లేక పుతిన్‌కు అండగా చైనానిలబడుతుందా అన్నది భవిష్యత్తు కాలమే నిర్ణయిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

ఉదయం రాబోయే మధ్యాహ్నాన్ని సూచించినట్లే, బాల్యం భావితరాన్ని సూచిస్తుంది.



జాన్ మిల్టన్

## ప్రజావాక్కు

### పరువు నష్టం, ప్రచార లాభం

పరువు నష్టంకేసులో రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష పడడం తాజా సంచలనం. 2019ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూమోడీజీని గుర్తుచేసేలా అన్యాపదేశంగా'దేశంలో దొంగల పేర్లు మోడీగా ఉంటాయి ఎందుకో' అంటూ ఓ చెత్త వ్యాఖ్య చేశారు. నీరవ్‌మోడీ, లలిత్‌మోడీ ఉదంతాల్ని ఎత్తిచూపుతూ ఆయన మాటలు నూటికినూరు శాతంతప్పు. అందుకుగానూ మోడీ ఇంటిపేరుగల ఒకా యన వేసిన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు ఈ విధంగా తీర్పునిచ్చింది. అయితే ఆయన పార్లమెంట్ సభ్యుడు కనుక ఆయన సభ్యత్వంపై ప్రభావం ఉంటుంది. సుప్రీంకోర్టు తీర్పుననుసరించి ఎవరైనా చట్టసభలలోని సభ్యుడు రెండేళ్లజైలు శిక్షకు గురైతే వెనువెంటనే సదరు సభ్యత్వాన్ని కోల్పోతాడు. ఇంతకుముందు విండోపీరియడ్ ఉండేది. ఇప్పుడలాలేదు. వెంటనే అమల్లోకివస్తుంది. ఈలోగాపై కోర్టునుండి స్టే తెచ్చుకుంటే పర్వాలేదు. పై కోర్టు కిందికోర్టు తీర్పుపై అభ్యంతరం చెప్పకపోతే అనర్హత తప్పదు. ఈ తీర్పు ద్వారానేతల ప్రసంగాల శైలిలో కొంత సంస్కరణ వస్తే మేలు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఎస్టీహోదా ఎందుకు?

దేశంలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆదివాసుల రాజ్యాంగహక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల రాజ్యాంగ ఫలాలను అభివృద్ధి చెందిన గిరిజనయేతరుల కులాలకు దోచి పెడుతుంది. ఆర్టికల్ 342కి విరుద్ధంగా అధికార అహంకారంతో బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని నేడు అసెంబ్లీలో తీర్మానం చేయడం ఆదివాసీలకు తీరని లోటు. బిసిలో ఉన్న వారిని డైరెక్ట్‌గా ఎస్టీ హోదా ఇవ్వాలనిఎలా తీర్మానంచేస్తారు?ఒకవేళ ఇవ్వాల్సి వస్తే బిసి కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలి కానీ ఎస్టీ రిజర్వేషన్ ఎలా ఇస్తారు?అంటే ఎస్సీలుఎస్టీల కంటే కొంచంచైతన్యం కలిగినవాళ్లు. వారి జోలికివెళ్తే ఆకమ్యూనిటీ ఎదురుదాడి చేస్తుంది.

-కుంజా శ్రీను, విజయవాడ

### సమాజంలో మార్పు రావాలి

వివిధ సాంస్కృతిక సంస్థలునిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చే సినిమా హీరోలని చూడటానికి ప్రేక్షకులు ఎగబడతారు. వారితో మాటకలపడానికి, సెల్ఫీలు దిగడానికి, ఆటోగ్రాఫులకోసం పరుగులుపెడతారు. కేంద్రమంత్రో, రాష్ట్రమంత్రో వచ్చినా ఇంతే. సమస్యలు చెప్పుకోవడానికి తమ పనులు చేయించుకోవడానికి వారి చుట్టూచేరుతారు. కానీ సన్మానగ్రహీతలను, విపిఎస్, ఐపిఎస్‌లను ఎవరూ పట్టించుకోరు.

-విరాగి, హైదరాబాద్

### కొరవడిన ప్రజాస్వామ్య స్ఫూర్తి!

రాష్ట్రమంత్రులు, పలువురు వైకాపానేతలుచంద్రబాబు అసెంబ్లీకి ఎందుకువచ్చారంటూ వెకిలివ్యాఖ్యలు చేస్తున్నారు. చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ, పాలనానుభవం ఉన్న సీనియర్ నేత. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర కీలకం, అవశ్యం. ముఖ్యమంత్రి తనకు పాలన అనుభవం లేక భారీ పారితోషికాలు ఇచ్చి లెక్కకు మించి సలహాదారులను నియమించుకున్నారు. నిజంగా మెరుగైన పాలన ఇవ్వాలనుకుంటే చంద్రబాబు సలహాలు తీసుకుని, తనకు ఆమోదయోగ్యమైనవి పాటిస్తే ప్రజలకు ఎంతో మేలు జరిగేది. అంతమంది సలహాదారులను నియమించుకోవడంతో హైకోర్టు అక్షింతలు తప్పలేదు. ప్రజల్లో అభాసుపాలయ్యారు. ప్రతిపక్ష నేత అన్న కనీస గౌరవం లేకుండా ఆయనపై, ఆయన కుటుంబ సభ్యులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి ఆయన సభకు రాకుండాఅడ్డుకున్నారు. ఇందువలన వారు సాధించిందేమిటో ఆత్మవిమర్శ చేసుకోవాలి. పాలకపక్షం వ్యవహారశైలి ప్రజలు ఛీ కొట్టే విధంగా ఉన్నాయని చెప్పకతప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గ్రేటర్ విశాఖకు అరుదైన గౌరవం

ప్రతిష్టాత్మక జి-20 సదస్సు నిర్వహించే అవకాశం విశాఖ మహానగరానికి దక్కడం అరుదైన గౌరవంగా భావించవచ్చు. జి-20 అధ్యక్ష దేశంగా బాధ్యతలు చేపట్టిన భారత్ యేడాదిపాటు దేశంలోని 56నగరాలు, పట్టణాల్లో వివిధఅంశాలకు సంబంధించి 200సదస్సులు నిర్వహించబోతోంది. ఈనేపథ్యంలో మార్చి 28 నుంచి మూడు రోజులపాటు విశాఖలో జరిగే జి-20 సదస్సులో ఆర్థిక, వ్యవసాయం, పర్యావరణం, విద్య, వైద్యం తదితర అంశాలపై 37 సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో 40 దేశాల నుంచి 200 మంది దాకా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈదృష్ట్యా రాష్ట్రప్రభుత్వం కూడా కోట్లాది రూపాయల ఖర్చు చేసి నగరాన్ని సుందరీకరించింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### యువతకు ఉపాధి కల్పించాలి

నేటి యువత చాలామంది ఎలాంటి ఉపాధిలేకుండా ఖాళీగానే ఉంటున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, డిగ్రీ లాంటి విద్య చదివి కూడా ఉపాధి లేకుండా ఉండటం విస్మయానికి గురిచేస్తుంది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. యువత ప్రతిభను ఆధారం చేసుకొని వారికి తగు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలి.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మొండి బకాయిల్లో ఎవరివి ఎంత!

**బ్యాంకుల్లో పెరుగుతున్న బడా పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ సంస్థల మొండికాయిలను గమనిస్తే రైతులు చెల్లించాల్సిన బకాయిలు నామమాత్రమే. రుణాల ఎగవేతను బడాపారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు ఉద్దేశపూర్వకంగా చేస్తుంటే, పంటలు కోల్పోయి అప్పులపాలైన రైతులు రుణాలు చెల్లించలేకపోవడంలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి. బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు చెల్లించాల్సిన లక్షలాది కోట్ల రూపాయలను బ్యాంకులు, ప్రభుత్వం వసూలు చేయగలిగితే, రైతాంగం చెల్లించాల్సిన రుణాలు రద్దు చేసినా బ్యాంకులకు ఎటువంటి సమస్య ఉండదు.**

బొల్లిముంత సాంబశివరావు

భారతదేశ వ్యవస్థలన్నీ బడా పెట్టుబడిదారుల, భూస్వాముల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు కట్టుబడి పనిచేస్తున్నాయి. ఇది వాస్తవం కాదని చెప్పగల ధైర్యం ఎవరికీ లేదు. ఆ వ్యవస్థల్లో బ్యాంకింగ్ రంగం ఒకటి. భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులన్నీ బడా పరిశ్రమదారులకు, భూస్వాములకు, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లలో రుణాలు అందచేస్తున్నాయి. వ్యవసాయదారులైన రైతులకు మాత్రం నామమాత్రపు రుణాలు ఇచ్చేందుకు కూడా అనేక ఆంక్షలు, షరతులు పెడుతున్నాయి. వడ్డీ వసూళ్లలో కూడా బడా పారిశ్రామికవేత్తల, రైతుల మధ్య వ్యత్యాసం కొనసాగుతున్నది. రుణాల రికవరీలోనూ ఆ వ్యత్యాసం వివక్ష కొనసాగుతున్నది. గత పది సంవత్సరాలకుపైగా బ్యాంకుల్లో మొండిబకాయిలు పెరుగుతూ ఉన్నాయి. అందుకు కారణమైన బడా పారిశ్రామిక వేత్తలను, కార్పొరేట్లను వదిలిపెట్టి ఆరుగాలం పొలంలో చెమట బిందువులు చిందించి దేశ ప్రజలకు అన్నం పెడుతున్న రైతాంగమే మొండి బకాయిలు పెరగడానికి కారణంగా కొందరు ప్రభుత్వ అనుకూల ఆర్థికవేత్తలు ప్రజలను నమ్మింపచేయ ప్రయత్నిస్తున్నారు. ఇది దుర్మార్గమైన, నీచాతినీచమైన ప్రచారం. మొండిబకాయిల్లో కార్పొరేట్ల, రైతుల రుణాలు పరిశీలిస్తే అనేక వాస్తవాలు బయటకు వస్తున్నాయి. ప్రభుత్వాల బడా పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడుతున్న తీరు వెల్లడవుతున్నది. బ్యాంకింగ్ రంగంలో అత్యంత కీలకమైన అంశం నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ) బ్యాంకులు జారీ చేసిన రుణాలకు సంబంధించిన ఒక వర్గీకరణ ఇలాపేర్కొంది. రుణాలు తీసుకున్నవారు డిఫాల్ట్ అవడం లేదా సమయానుకూలంగా చెల్లింపులు జరపడంలో విఫలమైతే అలాంటి వాటిని ఎన్‌పిఎలుగా బ్యాంకులు పరిగణిస్తాయి. అయితే ఈ చెల్లింపులు కొంత నిర్దిష్టకాలంపాటు జరగకపోతే, వాటిని నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్ (మొండి బకాయిలు)గా పేర్కొంటారు. అనేక విమర్శల నేపథ్యంలో మోడీ ప్రభుత్వం కూడా మొండి బకాయిల వివరాలు వెల్లడించక తప్పలేదు. ఒక ప్రశ్నకు సమాధానంగా గత ఐదు సంవత్సరాల కాలంలో బ్యాంకుల్లో మొండి బకాయిలు 10,09,511 కోట్లు ఉన్నట్లు దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 13.12.22న పార్లమెంటుకు తెలిపారు. ఈ మొండిబకాయిలన్నీ పెద్ద పారిశ్రామిక వేత్తల కార్పొరేట్ల కంపెనీలవే కావడం గమనించాల్సిన అంశం. ప్రభుత్వరంగ బ్యాంకులు ఎన్ని ఉన్నాయి, ఒక్కో బ్యాంకు వసూలు చేయని మొండి బకాయిలు ఎన్ని లక్షల కోట్లు, పారిశ్రామికవేత్తలు ఎగనామం పెట్టిన అప్పులు ఎన్ని ఉన్నాయి అంటూ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రిజర్వుబ్యాంకుకు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. అందుకు స్టేట్ బ్యాంక్ 16.12.22న సమాధానం ఇస్తూ 1,71,953 కోట్ల మొండి బకాయిలు ఉన్నాయని, వాటిని వసూలు చేయలేకపోతున్నామని, వీటికితోడు పారిశ్రామికవేత్తలకు నాన్ పర్ఫామ్డ్‌అసెట్స్ (ఎన్పీఏ) కింద అప్పులు ఇచ్చిన లోన్లు 1,06,804 కోట్లుగా ఉందని ఇంకా తిరిగి రాలేదని ఆ బ్యాంకు పిఐవో తెలిపారు. ఒక్క బ్యాంకులోనే మొండిబకాయిలు ఇన్ని కోట్లు ఉంటే మొత్తం బ్యాంకుల మొండి బకాయిలు ఎన్ని లక్షల కోట్లు ఉంటాయో ఊహించవచ్చు. లక్షల కోట్ల మొండి బకాయిలు ఉన్న బడాపారిశ్రామికవేత్తల, కార్పొరేట్ల గురించి మాట్లాడకుండా బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలకు రైతుల మొండిబకాయిలు కారణమని అధికారులు చెప్పడం వాస్తవాలను మరుగుపర్చడమే. బ్యాంకుల లెక్కల ప్రకారం 2017 ఆర్థిక సంవత్సరంలో 11,400 కోట్ల రైతుల మొండిబకాయిలు ఉన్నాయని అవిప్పుడు 60వేల కోట్లకు చేరుకున్నాయని బ్యాంకు



అధికారులు లెక్కలు చెబుతున్నారు. అందుకు కారణం కూడా అధికారులే చెప్పారు. అతివృష్టి, అనావృష్టి వలన పంటలు నష్టపోయారని, అంతేకాకుండా పంట ఖర్చులు పెరిగాయని దాని ఫలితంగా వ్యవసాయరంగంలో మొండిబకాయిలు పెరుగుదలకు కారణమన్న వాస్తవాన్ని బ్యాంకులు తెలియచేశాయి. ఈ పెరిగిన మొండిబకాయిల్లో కూడా చిన్న, సన్నకారు రైతులు చాలా తక్కువ. వ్యవసాయ రుణాల పేరుతో భూస్వాములు, కోల్డ్‌స్టోరేజీ యాజమానులు, సంపన్న వర్గాల రుణాలే మొండిబాకీలుగా 90 శాతం పైగా ఉన్నాయి. రైతులు ఎప్పుడు తీసుకున్నా అప్పు ఎగ్గొట్టే ఆలోచన చేయరు. తలతాకట్టుపెట్టి అయినా అప్పు తీరుస్తారు. పంటలు నష్టపోయి, అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలే పరిష్కారమని భావిస్తున్న పరిస్థితుల్లో, బ్యాంకుల అప్పులు కట్టడం ఆలస్యం అయితే వారిని ఎగవేతదారులుగా ముద్రవేయడం నీచమైనదే కాక, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. అహ్మదాబాద్‌లో జరిగిన 173వ ఎస్‌ఎల్‌బిసి (రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ)లో సమర్పించిన తాజా నివేదిక ప్రకారం వ్యవసాయరంగాల్లో నిరర్థక ఆస్తులు 2021లో 5,696 కోట్లు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 6,572 కోట్లుగా ఉన్నాయి. రుణాల చెల్లింపులో కార్పొరేట్లతో పోలిస్తే రైతులు చాలా మెరుగ్గాఉన్నారని పేర్కొంది. ఉద్దేశపూర్వకంగా రుణాలు ఎగ్గొడుతున్న 1,913మంది కార్పొరేట్ వ్యాపారుల వద్ద పేరుకుపోయిన మొండి బకాయిలు కొన్నికోట్లు. ఈ కార్పొరేట్ల పేరు కూడా చెప్పరు. అప్పులపాలై రుణాలు చెల్లించలేకపోయిన రైతులకు మాత్రం అరెస్టు వారెంట్లు జారీ చేస్తున్నారు. అలా పంజాబ్‌లో రెండువేల మంది రైతులపై అరెస్టు వారెంట్లు జారీ చేశారు. పంజాబ్‌లోని 71వేల మంది రైతుల మొత్తం బకాయిలు 3,200 కోట్లు మాత్రమే. బకాయిలు చెల్లించని రైతుల ఇళ్లముందు ధర్నాలు చేస్తున్న బ్యాంకు అధికారులు, కార్పొరేట్ సంస్థలముందు ఎందుకు చేయడం లేదు. గుజరాత్‌లో ఒక రైతు 31పైసలు చెల్లించలేదని ఎస్‌బిఐ నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వలేదు. ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు కార్పొరేట్ సంస్థలకు మాత్రం ఎవరికీ తెలియకుండా 2020-21 ఆర్థికసంవత్సరంలో 2.02లక్షల కోట్ల మేరకు వారు చెల్లించాల్సిన బకాయిలను రద్దుచేశాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలోని ఆరు నెలల్లో వరుసగా బ్యాంకులు 46,382 కోట్ల 39వేల కోట్ల మొండిబకాయిలు రద్దు చేశాయి. రెండు సెక్షన్ల బ్యాంకు రుణాల ఎగవేతకు రెండు రకాల నిబంధనలు ఉన్నాయి. భారతీయ రిజర్వుబ్యాంకు చట్టం 1934 సెక్షన్ 45ఇఉపయోగించి కార్పొరేట్ డిఫాల్టర్ల గుర్తింపును బహిర్గతం చేయడానికి బ్యాంకింగ్ రెగ్యులేటర్ తిరస్కరిస్తుంది. దీనికి గోప్యత కారణం అంటున్నారు. న్యాయస్థానాలు ఆదేశించడంతో కొంతమంది పేర్లు బయట పెట్టారు. వారిలో వేలకోట్ల రూపాయలు ఎగ్గొట్టి విదేశాలకుపారిపోయిన విజయ్ మాల్యా, నీరవ్‌మోడీ లాంటివారు ఉన్నారు. కార్పొరేట్ సంస్థల బకాయిల్లో బ్యాంకులు పది శాతం కూడా వసూలు చేయలేదని పలుఆర్‌బిఐ ఆధారిత నివేదికలు తెలుపుతున్నాయి. బ్యాంకుల మరొక పాలసీ నిర్ణయం స్పష్టమైన వివక్షతను ఎత్తిచూపుతున్నది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, రైతుల పంటలను మద్దతు ధరలకు కొనుగోలు చేసిన తర్వాత చెల్లించాల్సిన డబ్బులో కిసాన్ క్రెడిట్ కార్డు కింద ఇచ్చిన రుణాన్ని మినహాయించి చెల్లిస్తున్నారు. ఇది రైతును తొక్కిపడవేయడమే. కాని పరిశ్రమాధిపతులకు తాజాగా రుణాలు మంజూరు చేసేటప్పుడు, వారి నిరర్థక రుణాల మొత్తాన్ని బ్యాంకులు ఎందుకు తీసుకోవడం లేదు. ఇది వివక్ష కాదా! నిరర్థక రుణాలను రికవరీ చేసే ఒక సాధనమైన ఐబిసి ప్రొసీడింగ్స్ ప్రకారం పరిశ్రమాధిపతులు సగటున 65 నుండి 95 శాతం నిరర్థక ఆస్తులు కలిగి ఉన్నాయి. అయినా అవి బ్యాంకుల నుంచి రుణాలు పొందుతున్నాయి. అదే విధంగా రైతులకు తిరిగి రుణాలు ఇచ్చి రైతుల సేద్యానికి ఎందుకు తోడ్పటం లేదు. రైతుల ఎడల వివక్ష ఎందుకు చూపుతున్నారు. బ్యాంకుల్లో పెరుగుతున్న బడా పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ సంస్థల మొండికాయిలను గమనిస్తే రైతులు చెల్లించాల్సిన బకాయిలు నామమాత్రమే. రుణాల ఎగవేతను బడాపారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు ఉద్దేశపూర్వకంగా చేస్తుంటే, పంటలు కోల్పోయి అప్పులపాలైన రైతులు రుణాలు చెల్లించలేకపోవడంలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి. బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు చెల్లించాల్సిన లక్షలాది కోట్ల రూపాయలను బ్యాంకులు, ప్రభుత్వం వసూలు చేయగలిగితే, రైతాంగం చెల్లించాల్సిన రుణాలు రద్దు చేసినా బ్యాంకులకు ఎటువంటి సమస్య ఉండదు. ●

# టిఎస్‌పిఎస్‌సి తీరు మారదా?

డాక్టర్ తిరునాహరి శేషు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాల పట్ల కొత్త ఉద్యోగాల కల్పన పట్ల నిరుద్యోగులు, యువత, విద్యార్థులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనేది రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా కొత్త ఉద్యోగాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ప్రభుత్వంపైన వివిధ సందర్భాలలో పార్టీల నుండి సంఘాల నుండి వస్తున్న ఒత్తిడి మేరకు 11వేల కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు ఒకేసారి నోటిఫికేషన్స్ ద్వారా 80వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటన చేయడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతూ ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు హాజరవుతున్న తరుణంలో టిఎస్‌పిఎస్‌పి నిర్వహించిన వివిధ పరీక్షా పత్రాల లీకేజీ ఆరోపణలు రావడం, నిర్వహించిన కొన్ని పరీక్షలను రద్దు చేయడంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేసే ప్రధాన రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన టిఎస్‌పిఎస్‌సి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన దగ్గర నుండి 155 నోటిఫికేషన్స్ విడుదల చేసి 90 పరీక్షలు నిర్వహించి 35వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతుంది. కానీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు ప్రశ్నపత్రాలలో తప్పులు, ప్రశ్నపత్రాల రూపకల్పనలో ప్రమాణాలు పాటించకపోవడం ప్రశ్నపత్రాల లీకేజీ కోర్టుల జోక్యంతో నియామకాలలో తీవ్రజాప్యం అవినీతి, ఆరోపణలతో టిఎస్‌పిఎస్‌సి తన విశ్వసనీయతను దెబ్బతీసుకుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్సీపై ఎలాంటి ఆరోపణలు వచ్చాయో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన అనేక రకాలైన పరీక్షలపై కూడా అవే అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. పస్తుతం టిఎస్పిఎస్సి ఇచ్చిన గ్రూప్ నోటిఫికేషన్ ప్రకారంగా 11వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేయాలి. కానీ 503 ఉద్యోగాలకు నిర్వహించిన గ్రూప్-1 ప్రశ్నపత్రం లీక్ అవడంతో ఆ పరీక్షను రద్దుచేసిన టిఎస్‌పిఎస్‌సి మిగతా పరీక్షలను ఎలా సమర్థవంతంగా నిర్వహించగలుగుతుంది అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రూప్ పరీక్షే కాదు అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఎగ్జామ్స్ సింగరేణి జూనియర్ లైన్‌మెన్ వైద్యశాఖలలో నిర్వహించిన పరీక్షల నిర్వహణపై కూడా అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. 2011లో గ్రూప్-1 పరీక్ష జరిగితే ఆ పరీక్షపై ఆరోపణలు వచ్చిన దరిమెల అదే నోటిఫికేషన్‌తో మళ్లీ 2016లో గ్రూప్‌వన్‌పరీక్ష నిర్వహించి 2017లో ఫలితాలు ప్రకటించి పోస్టింగులు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినతర్వాత నిర్వహించిన ఒకేఒక్క గ్రూప్‌వన్ ఎగ్జామ్ పేపర్ కూడా లీక్ కావడం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ డొల్లతనాన్ని బయటపెడుతుంది. 1926లో ఏర్పాటు అయిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేంద్ర సర్వీసులకు ఉద్యోగులను ఎంపిక చేస్తుంది. కానీ యూపిఎస్‌సి పరీక్షల నిర్వహణపై గాని ఉద్యోగాల ఎంపిక ప్రక్రియపై కానీ ఇంటర్వ్యూలు నిర్వహించే విధానంపై గాని ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు రాలేదు. అవినీతి ఆరోపణలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు ఉద్యోగాలు ఎంపిక చేస్తున్న యుపిఎస్సీ తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎందుకు పరీక్షలు నిర్వహించలేకపోతున్నాయి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్క తెలంగాణలోనే కాదు వివిధ రాష్ట్రాలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లపై అవినీతి ఆరోపణలు ఒక ప్రహసనంగా మారిపోయినాయి. ●

# ఎమ్మెల్సీల తీర్పు అధికార పార్టీకి గుణపాఠం!

చిమ్మె.జాన్ బర్నబాస్

మార్చి 13న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలు జరిగాయి. అందులో నాలుగు స్థానిక సంస్థల నుంచి, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గం, మూడు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించారు. స్థానిక సంస్థల నియోజకవర్గాల నుంచీ అందరూ అధికార వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు గెలిచారు. రెండు ఉపాధ్యాయనియోజకవర్గాల నుంచీ ఎన్నికైన వారు కూడా అధికార పార్టీ బలపరచిన వారే కావడం కొంత ఆందోళన కలిగించే విషయం. అయితే రాష్ట్రంలో 9 జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురుఅభ్యర్థులు ప్రతిపక్షపార్టీ అయిన తెలుగు దేశంపార్టీకి చెందిన అభ్యర్థులు గెలుపొందడం, నిరుద్యోగయువత, పట్టభద్రులు ఈ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఎంత వ్యతిరేకంగా ఉన్నారనే దానికి అద్దంపడుతుంది. పూర్వం ఎమ్మెల్సీ ఎన్నికలలో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువగా ఉండేదికాదు. అయితేఈసారి ఉపాధ్యాయ నియోజకవర్గాలలోనూ, గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలలోనూ ఓటర్లుగా నమోదు మొదలు ఎన్నికలలో పోటీకి అభ్యర్థుల ఎంపిక, పోలింగ్, నిర్వహణ అన్నీ కూడా అధికార పార్టీ వారు తమ చెప్పుచేతల్లోకి తీసుకొన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్‌కండక్ట్ అన్నీ గాలికొదిలేసి, ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం ఎన్నికల ప్రచారం బహిరంగంగానే నిర్వహించారు. డిఇఒలు, ఆర్‌జెడిలు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి అధికార పార్టీ బలపరిచే అభ్యర్థికి ఓట్లు వేయవలసిందిగా అభ్యర్థించారు. అంతేకాకుండా తాయిలాలు, డబ్బు, బహుమతులు బహిరంగంగానే పంచారు. దీనిపై ఎన్నికల సంఘం కూడా ఫిర్యాదు చేసినప్పటికినీ కొన్ని చోట్ల స్పందించారు. మరికొన్ని చోట్ల చూసీచూడనట్లు వ్యవహరించారు. అన్నింటికన్నా మిన్న ఉపాధ్యాయులు సైతం ఈసారి ధన ప్రలోభాలకు లొంగినట్లు వచ్చిన ఫలితాలను బట్టి తెలుస్తున్నది. అంతేగాక అధికార పార్టీ తరపున గెలిచిన ఉపాధ్యాయ ప్రతినిధులు ఇరువురూ కూడా ప్రైవేట్ విద్యాసంస్థలు నడుపుతున్న ప్రతినిధులే. అంతేకాకుండా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారినీ, కొంత మందిని నిరుద్యోగులనూ, విద్యార్థులనూ కూడా ఓటర్లుగా నమోదు చేయించారు. ఏదో ఒక పాఠశాలలో పాఠాలు చెబుతున్నట్లు సర్టిఫికెట్లను సృష్టించుకొని, డిఇఒలతో సంతకాలు చేయించి ఓటర్లుగా నమోదు చేయించారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో దాదాపు 20వేల దొంగ ఓట్లు నమోదయినట్లు పోటీలో ఉన్న ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు గుర్తించి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా అందులో కొన్నింటిని తొలగించారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇంతగా చొరబడి అక్రమాలకు పాల్పడినట్లు గతంలో ఎన్నడూ జరగలేదు. పోలింగ్ సమయంలో అధికారులను సైతం బెదిరించి, వివిధ పార్టీలఏజెంట్లను చివర్లో పోలింగ్ సమయంముగించే సమయంలో బయటకు పంపించాలని పోలీసుల ద్వారా బెదిరించారు. అయినప్పటికినీ అభ్యర్థులు చాలా చోట్ల అధికార పార్టీ అవినీతి, అక్రమాలను ఎదుర్కొని, ప్రాణాలకు తెగించి పోరాడారు. తిరుపతి నగరంలో కూరగాయలు అమ్మే నిరక్షరాస్య మహిళలతో ఓట్లు వేయించుకోవడానికి ప్రయత్నించి మీడియాకు బహిరంగంగా దొరికిపోయారు. ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. అన్నింటికీ మించి చాలా చోట్ల పోలీసులు అధికార పార్టీ వారికి వత్తాసు పలుకుతూ ఇండిపెండెంట్ అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి అభ్యర్థితోపాటు, చీఫ్ ఎన్నికల ఏజెంట్ సౌకర్యంఉన్న ఇరువువ్యక్తులను పోలింగ్ బూత్‌లలోకి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించే హక్కు ఉన్న వారిని, పోలింగ్ స్టేషన్లలోనికి వెళ్లకుండా బయటనే నిలిపివేశారు. చాలా చోట్ల పోలింగ్ బూత్‌లో కూర్చున్న పిడిఎఫ్, ప్రతిపక్షపార్టీ ఏజెంట్లు అధికార పార్టీ ఏజెంట్లతో ఘర్షణకు దిగాల్సివచ్చింది. అక్రమ ఓట్లను అడ్డుకోవడం పెద్ద సమస్యగా మారింది. ఒక్కొక్క గ్రాడ్యుయేట్ నియోజకవర్గం మూడు జిల్లాల ఓటర్లను కలిగి యుండడం చేత ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల మాదిరి ప్రజలపై ప్రభావితం అయ్యాయి. వాస్తవానికి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో పిడిఎఫ్ అభ్యర్థులు గెలువవలసి ఉండింది. అయితే ఉపాధ్యాయ సంఘాలలో చీలకల వల్ల ఓట్లు చీలిపోయిఅధికారపార్టీ అభ్యర్థులే గెలిచే పరిస్థితి ఏర్పడింది. దీనికి గెలిచిన అభ్యర్థుల అనైతిక చర్యల కన్నా, ప్రజలతో నిరంతరం మమేకమైన కమ్యూనిస్ట్‌పార్టీల అనుబంధం ఉన్న ఉపాధ్యాయ సంఘాల అనైక్యత ప్రధాన కారణం. ఉదాహరణకు ఇప్పుడు గెలిచిన తెలుగుదేశంపార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులంతా ద్వితీయ ప్రాధాన్యత ఓటుతో గెలిచినవారే. అనగాప్రధాన రాజకీయ పార్టీ అయిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికివచ్చిన ఓట్లు మినహాయించి మిగతా ప్రతిపక్ష పార్టీల ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు లెక్కించితే గెలువగలిగింది తెలుగుదేశం పార్టీ. అంతే తప్ప సొంత బలం మాత్రంకాదు. కానీ వాస్తవానికి ప్రాంతీయ ప్రాధాన్యతా ఓట్లు కూడా సరిగా వేయబడలేదు. తెలుగుదేశం పిడిఎఫ్ అభ్యర్థులు ఒక అవగాహనకు వచ్చినప్పటికీ ఇరువురు కూడా ద్వితీయ ప్రాధాన్యతా ఓటు సరిగా పంచుకోలేదు. ఉత్తరాంధ్రలో బిజెపి అభ్యర్థికి వచ్చిన ఓట్లు, చెల్లని ఓట్ల కన్నా చాలా తక్కువగా ఉన్నవి. బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసిన వారు, ద్వితీయ ప్రాధాన్యతా ఓటు వచ్చేసరికి మూడు విధాలుగా విభజించబడింది. బిజెపి అభ్యర్థులు ఉన్న చోట ద్వితీయ ప్రాధాన్యతా ఓటు 30 శాతం అధికార పార్టీ అభ్యర్థులకే వేశారు. పిడిఎఫ్ అభ్యర్థుల ద్వితీయ ప్రాధాన్యతా ఓటు కూడా కొంత అధికార పార్టీకి బదలీ అయింది. ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలలో గెలిచిన అభ్యర్థులంతా గతంలో పెద్దగా ప్రజ లకు పరిచయం లేనివారు. ఒక స్థానంలో గెలిచిన అభ్యర్థిభూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన పులివెందులకు చెందిన వారు కావడం చేత గెలిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముఖ్యమంత్రిపై గెలిచినట్లుగా ఉంది. కర్నూలు, కడప, అనంతపురం మూడు జిల్లాల్లో రెండు స్థానాలు ఉరవకొండ హిందూపురం మినహా అన్నీ అధికార వైకాపా ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలే కావడం చేత ఈ ఎమ్మెల్సీ స్థానం సునాయాసంగా గెలువవచ్చనే అభిప్రాయంతో అధికార వైకాపా ఉండింది. అంతేకాకుండా అధికార దుర్వినియోగం, ధనబలం, ప్రలోభాలు, పోలీసులచేత ప్రతిపక్ష, పిడిఎఫ్ అభ్యర్థులను బెదిరించడం, వారి ఏజెంట్లను అక్రమంగా నిర్బంధించడం వంటి అనేక అక్రమాలకు పాల్పడినప్పటికినీ ప్రతి పక్ష టిడిపి అభ్యర్థి గెలుపొందడం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకత ఉన్నట్లే స్పష్టమవుతున్నది. చివరకు 755 ఓట్ల తేడాతో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిచినప్పటికీ డిక్లరేషన్ సర్టిఫికేట్ ఇవ్వకుండా రిటర్నింగ్ ఆఫీసర్ అయిన అనంతపురం కలెక్టర్‌ను బెదిరించి దాదాపు 12 గంటలపాటు ధృవీకరణ పత్రం ఇవ్వకుండాచేశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా అప్పుడు మరుసటి రోజు ఉదయం పదిగంటల సమయంలో ధృవీకరణ పత్రం రాంగోపాల్‌రెడ్డికి అందచేశారు. ఇక్కడ ఓడిపోయిన వైకాపా అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి తండ్రి ప్రస్తుత ఎమ్మెల్సీ ఇదే గ్రాడ్యు యేట్ నియోజకవర్గం నుంచి ప్రస్తుతం ప్రాతినిధ్యంవహిస్తున్నారు. వారసత్వంగా తండ్రి తర్వాత కుమారుడు ఎమ్మెల్సీకావాలని భావించారు. అయితే ఇక్కడ పట్టభద్రులు తిరస్కరించారు. ఈమూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు గెలుపొందడం, కేవలం అధికార వైకాపా మీద వ్యతిరేకతనే కాకుండా అధికారపార్టీని రాబోయే ఎన్నికలలో ఎలా ఓడించాలో కూడా ప్రజలు తీర్పునిచ్చారు. ●

(రచయిత: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది)

# గుంటూరు వార్త



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

## జి20 సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులు, సహచర మంత్రులతో సమీక్ష

### మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, మార్చి26, ప్రభాతవార్త:** విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న జి20 సమ్మిట్ నేపధ్యంలో సన్నాహక ఎర్పాట్లపై సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, విశాఖజిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని అధికారులతో, సహచరమంత్రులతో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో



విశాఖలో జి20 సమ్మిట్ ఎర్పాట్లపై అధికారులు, సహచర మంత్రులతో సమీక్షిస్తున్న మంత్రి విడదల రజిని

సమ్మిట్ గురించి పూర్తిస్ధాయిలో మంత్రి విడదల రజిని సమీక్ష జరిపారు. సమావేశంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, గుడివాడ అమర్‌నాథ్, స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి, ఎయండి డైరక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, పోలీస్ కమీషనరక్ సిహెచ్ శ్రీకాంత్, జిఎంసి కమీషనర్ రాజ బాబు, ఎంపి ఎంవివి సత్యనారాయణ, మేయర్ జి హరివెంకట కుమారి, శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీదేవి తెదేపాకి అమ్ముడుపోయింది

**తుళ్లూరు, మార్చి26, ప్రభాతవార్త:** తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి టీడీపీకి అమ్ముడుపోయిందని తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శృంగారపాటి సందీప్ అన్నారు. ఆదివారం తుళ్లూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే శ్రీదేవి దిష్టిబొమ్మను వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సొంత పార్టీ కార్యకర్తలు, నేతల వద్ద నుంచి రూ.30 కోట్లు వసూళు చేసిందన్నారు. టీడీపీకి అమ్ముడుపోయి ఇవాళ నీతులు చెబుతుందన్నారు. దానికి పూర్తి ఆధారాలు ఉన్నాయని.. టీఎస్09 ఎఫ్ఎస్ టీఆర్ 8876 బ్లాక్ బీఎండబ్ల్యూ కార్‌లో ఎమ్మెల్యే శ్రీదేవి కూతురు



చంద్రబాబు ఇంటికి వెల్లలేదా అని ప్రశ్నించారు. స్వాగత్ గ్రాండ్ కిషోర్ రెడ్డి, బొల్లినేని రామారావు, సృజనా చౌదరి నేతృత్వంలో చంద్రబాబు ఇంటి వద్ద రూ.4.5 కోట్లు అడ్వాన్స్ తీసుకుంది నిజం కాదా అన్నారు. ఈ వ్యవహారం అంతా ఓ మీడియా ఛానెల్ ప్రతినిధి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. వీటన్నింటికి పోటోలు, సీసీ వీడియోలు ఉన్నాయన్నారు. శ్రీదేవి ఎవరో తెలియకపోయినా జగనన్న బీఫారం ఇస్తే ఆమెను గెలిపించామన్నారు. శ్రీదేవి ఎన్ని తప్పులు చేసినా భరిస్తే మమ్మల్ని గూండాలు అనడమే కాక జగనన్నకు వెన్నుపోటు పొడిచిందన్నారు. ఎటువంటి తప్పు చేయకపోతే హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టాల్సిన అవసరం ఏముందన్నారు. శ్రీదేవి తాడికొండ నియోజకవర్గంలో ఎలా అడుగు పెట్టిద్దో చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గ బూత్ కమిటీ ఇంఛార్జి తుమ్మూరు రమణారెడ్డి, బుర్రా వెంకటశివారెడ్డి, చుండు వెంకటరెడ్డి, సలివేంద్ర సురేష్, ఆలూరి శ్రీను, బెజ్జం రాంబాబు, కొప్పుల శేషగిరిరావు, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

## అంబటి వెంకటస్వామి ఉద్యోగ సేవలు ఎనలేనివి

**గుంటూరు విద్య, మార్చి 26, ప్రభాతవార్త :** ఏపిజీఈఎఫ్ రాష్ట్ర కోశాధికారి, పంచాయితీరాజ్ గవర్నమెంట్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంబటి వెంకటస్వామి స్వచ్ఛంద పదవి విరమణ అభినందన సభ ఆదివారం జిల్లా పరిషత్ ప్రాంగణంలోని పంచాయతీరాజ్ భవన సమావేశం మందిరంలో జరిగింది. ఈ సభకు మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధి ఏపిజిఈఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అరవపాల్ మాట్లాడుతూ 37సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ నిర్వహణలో వివాదరహితుడిగా సమర్ధవంత నాయకునిగా





నిగర్వీగా గొప్పపేరు సంపాదించుకొని ఫెడరేషన్ అభివృద్ధికి విశేషంగా కృషిసల్పిన వ్యక్తి అని కొనియాడారు. మరొక అతిధి ఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ పంచాయితీరాజ్ ఉద్యోగులు పదోన్నతులు పోస్టింగ్‌ల విషయంలో ఎంతో వివక్షకు గురై అన్యాయం అయిపోతున్న తరుణంలోవారికి న్యాయం చేసి వారికి రావాల్సిన హక్కులు సాధించి పెట్టిన గొప్ప నాయకులు అని అన్నారు. సభానంతరం దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, బత్తుల అంకమ్మరావు, డాక్టర్ కిషోర్, హానిఫ్, పేరుపోగు ప్రసన్న, జాస్తీ రామారావు, కామ్రేడ్ శ్రీనివాసరావు, నవోదయం, మాధురి, లతా సదాశివరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రిటర్న్‌గిఫ్ట్ ఇస్తా

**గుంటూరు, మార్చి26, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా గూండాలు తనను వేధింపులకు గురిచేస్తున్నారని తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేశారంటూ ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె తొలిసారిగా ఆదివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో స్పందించారు.. ఒక మహిళా శాసన సభ్యురాలు అని కూడ లేకుండా వైకాపా గూండాలు అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్‌తో విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.. తమ ఇంట్లో అక్కా, చెల్లి ఉన్నారని కూడ చూడకుండా వాళ్లు

**-వైకాపా గూండాలు వేధిస్తున్నారు**
**-అమరావతి పరిరక్షణ సమితికి మద్దతు**
**-ఏకైక రాజధాని అమరావతే**
**-హైదరాబాద్ మీడియాతో తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి సంచలన వ్యాఖ్యలు**



ఉపయోగించిన భాష వింటుంటే చాలా బాధకలుగుతోందని ఆమె వాపోయారు.. నిన్నటి నుంచి కొత్త కథలు, అల్లుతున్నారని, శ్రీదేవి ఎక్కడా? అంటూ,, అజ్ఞానతంలోకి వెళ్లిందని ప్రచారం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ ఏమైనా సహారా ఎడారా? లేదంటే దుబాయ్‌లోని అండ్ గ్రౌండా? అని ప్రశ్నించారు..తాను ఏమైనా మాఫియా గ్యాంగ్‌నా? టెర్రరిస్టునా అజ్ఞాతంలోకి వెళ్లటానికి అంటూ ప్రశ్నించారు.. ఇందుకు కారణం ఇటీవల డాక్టర్ సుధాకర్ ఎలా చనిపోయారు? నిన్న డాక్టర్ అచ్చన్న ఎలా చనిపోయారనేది అందరికీ తెలిసిందే అన్నారు. వాళ్లమాదిరిగానే శ్రీదేవి కూడ చనిపోకూడదనేఉద్దేశ్యంతోనే వెళ్లటం జరిగిందన్నారు. ఇటీవల తన పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి అందరికీ తెలిసిందే అన్నారు. ఆ పెయిడ్ ఆర్టిస్టులు ఆఫీసును ధ్వంసం చేయటం ఏంటని ప్రశ్నించారు.. ఉద్దండరాయిపాలెంలో ఇసుక మాఫియా ఎవరిది అని ప్రశ్నించారు.. నేనెక్కడ అడ్డువస్తానో అని నాపై నిందలు వేస్తున్నారని అన్నారు. తాను ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి కావాలనే నాపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తాను ఓటుకు నోటు తీసుకున్నానని ముద్రవేశారని, ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందునుంచే తనపై కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియాలు అన్నీ చేసి ముడపులు చెల్లించుకుని మా గౌరవ ముఖ్యమంత్రిగారు అంటారని, డిపిటి దోచుకో, పంచుకో..తినుకో.. వీటన్నింటికీ నేననెక్కడ అడ్డు వస్తానో అని నన్ను తొలగించాలని ప్లాన్ చేశారని అన్నారు. ప్రీప్లాన్‌లో భాగంగానే ఓటుకు నోటు అంశం తెచ్చారని, నేను ఓటేశానా? ఎవరికి వేశాను? అనేది తెలియకుండా చిలవలు పలవలుగా కథనాలు వడ్డిస్తున్నారని అన్నారు. పక్కగా ప్లాన్ చేసి ఎమ్మెల్సీ ఎన్నికల సాక్షిగా, కుట్ర చేశారన్నారు.. నా భర్త, నేను ఇద్దరం వైద్యులమని, మంచి క్వాలిఫికేన్ ఉందని కాబట్టి నన్ను కంటెస్ట్ చేయమని అడగ్గానే ప్రజలకు సేవ చేద్దామని భ్రమపడి వెళ్లానని అన్నారు. రాజ్యంగంలో ఎమ్మెల్యే పదవి 5 ఏళ్లు ఉంటుందని, కానీ ఎపిలో ఏ రాజ్యాంగం అమలులో ఉందో తెలియటం లేదన్నారు. ఎన్నికలపుడు గడప గడపకు వెళ్లినపుడు ప్రతి ఒక్కరూ అమరావతి ఇక్కడే ఉంటుందా? అని అడిగారని, మా జగనన్న ఇక్కడే తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్నారు. ఇక రాజధాని అమరావతి ఎక్కడికీ వెళ్లదని తాను ప్రజలతోచెప్పానని అన్నారు..

చాలా రోజులుగా రాజధాని కోసం వారు ఇబ్బందులు పడుతుంటే ఏం చేయలేక ఉండిపోయానని, అమరావతిలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో ఎక్కడైనా ఏమైనా జరిగిందా అని ప్రశ్నించారు.. అభివృద్ధి పేరుతో రూ.వేల కోట్లు నొక్కేశారని, నాకు ఎపికి రావాలంటేనే భయమేస్తోందని అన్నారు. ఎస్సీలపై జరుగుతున్న దాడులు, ఎమ్మెల్యేగానే నేను భయపడుతుంటే, సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.. నాపై ఆరోపణలు చేస్తున్నవారికి త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని అన్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల నుంచి హాని ఉందని పేర్కొన్నారు. అమరావతి మన అందరి హక్కు అని అమరావతిని రాజధానిగా తీసుకురావటానికి చేయూత నిస్తానని అన్నారు. జగనన్న ఇళ్ల కాలనీ పథకం పక్కా స్కామ్ అన్నారు. వేల కోట్లు నొక్కేశారన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే శ్రీదేవి భర్త డాక్టర్ శ్రీధర్ కూడ పాల్గొన్నారు.

## వివక్షలేని సమాజం కోసం సంస్థలు కృషిచేయాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 26, ప్రభాతవార్త:** వ్యాపార, వాణిజ్య సంస్థలు ప్రభుత్వ ప్రవేటు రంగాల్లో పనిచేస్తున్న సిబ్బంది పట్ల వివక్ష లేకుండా చూడాలని తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని డాక్టర్ భట్టు నాగరాజు పేర్కొన్నారు. వర్సిటీలోని మానవ వనరుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో 2రోజులుగా జరుగుతున్న





డైవర్సిటీ ఈక్విటీ ఇంకూ ్లజన్ ఎట్ వర్క్ ప్లేస్ అనే జాతీయ సదసు ్స ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పరిశోధకులకు సర్టిఫికేట్లు ప్రధానం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థల మనుగడలో ఉద్యోగుల పట్ల సమనాయ్యం ఉండాలని వివక్ష కనిపించకుండా చేయాల్సిన బాధ్యత ఆ సంస్థలపై ఉందన్నారు. రెండోరోజు సదస్సులో పాల్గొన్న సేల్స్ గ్లోబల్ ఆపరేషన్ ్స కంపెనీ ప్రతినిధి ఆర్య స్వతంత్ర్య వీర్ ఎల్‌జిబిటి ఇన్‌క్లూషన్ అండ్ డైవర్స్ టాలెంట్ మేనేజ్‌మెంట్ అంశంపై మాట్లాడారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ కూడా ఎల్జిబిటి హక్కుల గురించి, వారి సామర్ధం ఆధారంగా పైస్థాయి పదవులు ఇవ్వడంలో ఎటువంటి వివక్ష ఉండరాదని పేర్కొన్నట్లు గుర్తుచేశారు. ఈ సదస్సులో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ ఆచార్య సూర్యానారయణ, హైదరాబాద్‌లోని జిఎన్ఐటికి చెందిన ఆనంద్ బేతపూడి, డాక ్టర్ ఎల్ఎస్ఎన్ మూర్తి, డాక్టర్ తులసీదాస్, నాట్కో నుంచి డాక్టర్ రంజిత్‌కుమార్, సెంచూరియన్ యూనివరి ్సటి నుంచి డాక్టర్ పి.కళ్యాణ ్ చక్రవర్తిలు ఎమోషనల్ ఇంటెలిజెన్స్ బిజినేస్ ఇంక్లూషన్ వంటి అంశాలపై డాక్టర్ టి.డి.విమల, ఈఎస్ఎస్ హెచ్‌ఆర్ హెడ్ జి.అనిత, ఏపి విట్ నుంచి ప్రొఫెసర్ శామ్యూ్ జాన్సన్ ప్రసంగించారు. అనంతరం పరిశోధనా పత్రాలు సమర్పించిన పరిశోధకులకు సర్టిఫికేట్లను అందజేశారు.

## మహతి స్వరసుధ వారి ఉగాది ప్రతిభా పురస్కారాలు

**గుంటూరు కల్చరల్, మార్చి 26, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరసా ్వమి దేవాలయం అన్నమయ్య కళావేదికగా మహతీ స ్వరసుధ ఆధ్వర్యంలో ఉగాది ప్రతిభా పురస్కారాల సభ జరిగింది. కార్యక్రమంలో అతిథులుగా ధర్మజ్యోతి గ్రహీత ఆలయపాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, నూతలపాటి తిరుపతయ్య, కళాసా మ్రాట్ పొత్తూరి రంగారావు, గోపాల జ్యూవెలర్స్ పి.గోపాలకృష్ణమూర్తి, వాసుదేవమూర్తి, గుళ్ళపల్లి సేవాసంస్థ కన్వీనర్ గుళ్ళపల్లి రాఘవేంద్రరావు, లంకా వెంకట నాగేశ్వరరావు, ప్రమీల, హోమియో వైద్యులు డాక్టర్ నరసింహారావు, ప్రముఖ రచయిత ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత పచ్చిపులుసు సూర్యనారాయణ పాల్గొన్నారు. అతిథులు, సంస్థవారు కలసి గాయకులు సి.హెచ్ స్టాలిన్‌బాబు, ఎస్‌కె రసూల్‌బాబులకు గాయక రత్నబిరుదులను, కీబోర్డు కె.రవిబాబుకు నాదబ్రహ్మ పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం సినీసంగీత విభావరిలో జి.వీరయ్య, వి.మధుబాబు కె.శివప్రసాద్, సాయిబాబా, గాయనీమణులు జరీనా, హేమామాలిని, డాక్టర్ ముకుందప్రియ, సుఖిదత్, ప్రధ్యుమ్న ఆలపాటి ఘంటసాల, సుశీల, సినీగీతాలను ఆలాపించి అలరించారు. వీరికి కీబోర్డు రవికుమార్, తబల వెంకట్, ప్యాడ్ ్స ఎన్.సురేష్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. ఎ.వి.కె.సుజాత వ్యాఖ్యానంతో కె.మదన్మోహన్ కార్యక్రమాలను నిర్వహించారు.

## ఘనంగా సమాజ చైతన్య సంఘం 33వ వార్షికోత్సవం

**గుంటూరు విద్య, మార్చి 26, ప్రభాతవార్త :** సమాజ చైతన్య సంఘం 33వ వారి ్షకోత్స వం సందర్భంగా నల్లపాడు ఎస్సీ కాలనీలోని కమ్యూనిటి హాల్లో రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు నేతృత్వంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. నల్లపాడు ఎస్సీ కాలనీ నడిబోడ్డులో వేసవి కాలం దృష్ట్యా చలివేంద్రాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. కరోనా కష్టకాలంలో ఎస్సీ కాలనీ వాసులకు దాదాపు రూ.5లక్షల నిత్యావసరాలు పంపిణీచేయడానికి ఎంతో సహృదయంతో సహాయపడిన ప్రముఖ పారిశ్రామికవేత్త, భవనం టెక్స్‌టైల్ ఛైర్మన్, తురకపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు భవనం కొండారెడ్డికి సమాజ చైతన్య సంఘం అధ ్యక్షులు గుంటూరు పరిశుద ్ధరావు నేతృత్వంలో ఘనంగా సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భవనం కొండారెడ్డి సేవలను పలువురు వక్తలు కొనియాడారు. మాల మహానాడు నాయకులు సొంగ వెంకటరమణ, గుంటూరు చైతన్య జయరావు, గ్రామపెద్దలు నల్లపాడు ఎస్సీ కాలనీ ప్రజలు, గ్రామపెద్దలు, తదితరులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# పేదల జీవన ప్రమాణాలు పెంచడమే సిఎం ధ్యేయం

**-నిబద్ధతను తుంగలో తొక్కిన ఘనత చంద్రబాబుదే**
**-అంకితభావంతో పనిచేస్తేనే పార్టీ గుర్తిస్తుంది**
**-వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడమే జగన్ ధ్యేయం**

**పొన్నూరు, మార్చి 26, ప్రభాతవార్త:** పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విఫ్, ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. నిడుబ్రోలు వ్యవసాయ మార్కెట్‌యార్డు ప్రమాణస్వీకారోత్సవం అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. వ్యక్తుల వల్ల వ్యవస్థలు ఆగవని, పార్టీకి వ్యక్తులు ముఖ్యం కాదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. పార్టీయే సు ప్రీం అన్న విషయాన్ని గుర్తించాలనా ్నరు. పదవులు పొందినప్పుడు ఒక విధంగా, పదవులు లేనప్పుడు ఒక విధంగా మాట్లాడడం, వ్యవహరించడం సబబు కాదన ్న విషయాన్ని పార్టీలో పదవులు పొంది దూరంగా ఉన్నవారు గుర్తించాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఆర్ధిక, సామాజిక, రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారన్నారు. పెరుగుతున్న జనాభా ప్రకారం జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగం కల్పించిన హక్కులను అర్హులైనవారికి చెందే విధంగా జగన్మోహనరెడ్డి చేస్తున్నారన్నారు. జగన్మోహనరెడ్డి పార్టీని స్థాపించిన నాటి నుంచి ఎన్నో ఆటుపోట్లను చవిచూశారన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల బాధలను చూశారన్నారు. వారి బాధలను చూసిన మీదటే పేద ప్రజల బాగుకోసం నవరత్నాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. రానున్న రోజుల్లో కూడా జగన్మోహనరెడ్డి నాయకత్వాన్ని ప్రజానీకం కోరుకొంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తే పదవులు వాటంతటవే వస్తాయనడానికి ప్రమాణస్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు నిదర్శనమన్నారు. వాగ్దానాలను అమలు చేసిన ఘనత జగన్మోహనరెడ్డిదేనన్నారు. ఎన్నికల సమయంలో వివిధ పార్టీలు మేనిపెస్టోను రూపొందిస్తాయని, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరిస్తాయన్నారు. అయితే దేశంలోనే ఇచ్చిన వాగ్దానం మేరకు మేనిపెస్టోను 98శాతం అమలు చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనన్నారు. ఇంటికి కేంద్ర బిందువు గృహిణి అని నమ్మిన జగన్ మహిళా కేంద్రంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. జగన్మోహనరెడ్డి పేదల పక్షాన ఉండి ధనవంతులతో పోరాటం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు సంక్షేమాన్ని, అభివృధ్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. తాడిశెట్టి మురళీమోహన్ మాట్లాడుతూ వ్యవస్థలను మేనేజ్ చేయడం, ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనుగోలు చేయడం చంద్రబాబునాయుడికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. 2014నుంచి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేలను తన ఇష్టం వచ్చినట్లు కొనుగోలు చేసి తన నిబద్ధతను తుంగలో తొక్కారన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపాకు చెందిన నలుగురిని కొనుగోలు



చేసి విలువలను కాలరాశారన్నారు. టిడిపి ఒక్క ఎమ్మెల్సీ సీటు గెలుచుకున్నంత మాత్రాన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి పోయేదేమీ లేదన్నారు. ఒక్క సీటు గెలిచి రాష్ట్రంలో ఏదో అయిపోతుంది. ఇంకేముంది వైకాపాకు రాష్ట్రంలో వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడి కుయుక్తులను ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. 23మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినప్పుడే తొణకని జగన్మోహనరెడ్డి నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తే భయపడతారా? అని ప్రశ్నించారు. టిడిపి బీసీలకు, ఎస్సీలకు వారు అధికారంలో వున్నప్పుడు చేసిందేమైనా ఉందా..? అని ప్రశ్నించారు. బీసీ, ఎస్సీలను ఓటు బ్యాంకుగా వాడుకొన్నారే కాని వారికి ఎప్పుడైనా రాజ్యాధికారాన్ని కట్టబెట్టారా? అని ప్రశ్నించారు. సభలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే షేక్ ముస్తాఫా, నూతన ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గత ఐదేళ్ళు అమరావతిని భ్రమరావతిగా చేశారే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అబద్దాలతో కాలం వెళ్ళబుచ్చిన ఘనత చంద్రబాబునాయుడిది అయితే ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత జగనో ్మనరెడ్డిదన్నారు. 2014-2019 వరకు 87వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పి కేవలం 14వేల కోట్లు మాత్రమే, అదీ విడతల వారీగా చేసి రైతులను మోసం చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రైతుల పక్షాన ఉండి కేంద్రంతో మాట్లాడి రుణమాఫీ చేశారన్నారు. రైతులకు మేలు చేసిన ఘనత రాజశేఖరరెడ్డిది, ప్రస్తుతం జగన్మోహనరెడ్డిదేనన్నారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబునాయుడికి వ్యవసాయం గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. నాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డికి, నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి వ్యవసాయం గురించి తెలుసు కాబట్టే వ్యవసాయాన్ని దండగకాదు పండుగ అని చేసి చూపించారన్నారు. టిడిపికి అధికార దాహం తప్ప మరొకటి లేదన్నారు. జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న పథకాలపై, సంక్షేమం గురించి మాట్లాడేందుకు ఎలాంటి లోటుపాట్లు లేకపోవడం వల్లే జగన్మోహనరెడ్డిపై, ప్రభుత్వంపై టిడిపి విషయం కక్కుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, రైతు భరోసా కేంద్రాల ద్వారా విశేషమైన సేవలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదన్నారు.



మాట్లాడుతున్న తాడిశెట్టి మురళీమోహన్ 6పి)ఛైర్మన్ వెంకటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న తెలగపాలెం యూత్ నాయకులు

సభలో నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావును, సభ్యులను పట్టణ పురప్రముఖులు, వివిధ రకాల అసోసియేషన్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బంధువులు పెద్ద ఎత్తున దుశ్శాలువాలతో, బొకేలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. తొలుత భారీ బైక్ ర్యాలీతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై నాయకులు, నూతన కమిటి సభ్యులు కట్టెంపూడి అడ్డ రోడ్డు వద్ద నాగేంద్రస్వామి పుట్టవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ర్యాలీతో మార్కెట్‌యార్డుకు చేరుకున్నారు. మార్గమధ్యలో కాపునాయకుడు స్వర్గీయ వంగవీటి మోహనరంగా, ఐలాండ్ సెంటర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపిపిలు, జడ్పీటీసీలు, వివిధ నామినేటెడ్ పోస్టులు పొందినవారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం లీగల్ సెల్ ఏర్పాటు చేయడం ముదావహం

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, మార్చి 26, ప్రభాత వార్త :** పట్టణ ఆర్యవైశ్య సంఘం తన అనుబంధ సంఘాలతో సామాజిక బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని, తాజాగా పట్టణ ఆర్యవైశ్య లీగల్ ఏర్పాటు చేసుకోవడం ముదావహమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం సత్రం ప్రాంగణంలో ఆదివారం రాత్రి పట్టణ ఆర్యవైశ్య సంఘం లీగల్‌సెల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య లీగల్ సెల్ సేవా దృక్పధాన్ని ప్రశంశించారు. ఆర్యవైశ్య సంఘీయులతో వాసవి మాతకు తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వాసవి మాత దయవల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని అభిమానుల హర్షధ్వానాల నడుమ పేర్కొన్నారు. ఏ విషయంలోనైనా మంచి చెడు రెండూ ఉంటాయని మనం ఎంచుకున్న అంశంలో తీసుకునే నిర్ణయం ఆలోచించి తీసుకోవాలని ఆ విధంగా పట్టణ ఆర్యవైశ్య సంఘీయులకు ఉచితంగా న్యాయ సేవలు అందించాలని లీగల్ సెల్ ఆలోచనను అభినందించారు. సత్రం కమిటీ ఛైర్మన్ నూకల వేణు మాట్లాడుతూ లీగల్‌సెల్ కార్యచరణపై ఆసక్తి కరమైన సూచనలు చేశారు. లీగల్‌సెల్ కమిటీ ఛైర్మన్‌గా దర్శి శివకోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్లుగా పొత్తూరి నాగేంద్రం, గ్రంధి జయరామ్, జవ్వాది శ్రీనివాస్, కొత్తమాసు గురునాధబాబు, గొడవర్తి భాస్కరరావు, అప్పల కిషోర్, తోట కౌశిక్, సంకా ఆంజనేయులు, సంకా కోటేశ్వరరావు, సంకా చంద్రశేఖర్‌ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంతో వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో మద్దాలి శేషాచలం, ఉప్పల వరదరాజులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారు కూరపాటి రవికుమార్, సంఘ గౌరవాధ్యక్షులు కర్పూరపు రఘునాధమూర్తి, ఆర్యవైశ్య యువజన సంఘం పట్టణ అధ్యక్షులు కొల్లా గురునాధగుప్తా, సంఘం ప్రాజెక్టు ఛైర్మన్ ఆతుకూరి పూర్ణచంద్రరావు, చుండూరు సాయి, కొండవీటి లక్ష్మీపద్మావతి, వెంకట శివప్రసాద్, తూనుగుంట్ల సుబ్బారావు తదితర సంఘీయులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల తరువాత తారక రాముడే నా దైవం

నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్

**తెనాలి, మార్చి 26, ప్రభాత వార్త :** తెలుగుదనం అభిమానులకు ఘనమైన మూలధనమని తెలుగు ఆత్మగౌరవానికి రూపమంటూ ఉంటే అది నందమూరి తారకరాముడేనని తన తల్లిదండ్రుల తరువాత ఆరాధ్యదైవం తనకు నందమూరి తారకరాముడేనని ఆ మహనీయుడు పేరిట అవార్డు అందుకోవడం పూర్వజన్మ సుకృతమని నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెనాలిలో ఎన్టీఆర్ లెజెండరీ సినీ అవార్డు అందుకున్న సందర్భంలో అన్నారు. శకపురుషుడు శత జయంతి మహోత్సవాలను సంవత్సర కాలం పాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యచరణలో సూత్రదారి అయిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆదివారం రాత్రి ఎన్వీఆర్ కనెక్షన్ హాలులో ఎన్టీఆర్ సినీ లెజెండరీ అవార్డు ప్రధానోత్సవ సభ ఆద్యంతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. యర్రా ప్రగడ రామకృష్ణ సభకు స్వాగతం పలుకగా ఎన్టీఆర్ విగ్రహం చెంత జ్యోతి ప్రజ్వలనతో సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వడ్డే శోభనాదీశ్వరరావు సభనుద్దేశించి మాట్లాడుతూ నందమూరి తారక రమారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన తరువాత 9నెలల్లోనే అధికారంలోకి రావడమే కాక పేదల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన అనేక కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోద ముద్ర వేస్తూ దేశ వ్యాప్తంగా అమలు చేసిన అంశాలు అనేకం ఉన్నాయని వాటిలో పేద వాడికి కూడు, గూడు, గుడ్డ అనే అంశాన్ని ప్రజలకు చేరువ చేసిన నాటి పరిస్థితులను విపులీకరించారు. రైతుల పట్ల, చేనేత రంగం పట్ల, ముఖ్యమంత్రిగా నాడు ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలు శ్లాఘనీయమన్నారు. అటు చలన చిత్ర రంగంలో, ఇటు రాజకీయ రంగంలో ఎంతో విశిష్టతను సంతరించుకున్న మహనీయుడు నందమూరి తారక రాముడని, ఆ మహనీయుడికి భారత ప్రభుత్వం భారత రత్న అవార్డును ఇప్పటి వరకు ప్రకటించకపోవడం ఆలోచించాల్సిన విషయమని, ఇప్పటికైనా కేంద్ర పాలకులు ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చే విషయంలో చొరవ చూపాలని అన్నారు. ఇదే సభలో పాలకొల్లు శాసన సభ్యుడు నిమ్మల రామానాయుడు, ప్రముఖ చాయ గ్రహకుడు, నిర్మాత ఎస్.గోపాలరెడ్డి, ఎం.ఎస్.శాస్త్రి, అంబటి సురేంద్రరాజు, యు.వినాయకరావు, వాలేశ్వరరావులు ఎన్టీఆర్‌తో తమకున్న అనుబంధాన్ని సమాజానికి ఆయన అందించిన సేవలను విశ్లేషిస్తూ, ఎన్టీఆర్ పేరిట తెనాలిలో నిర్వహిస్తున్న శకపురుషుడు శత జయంతి ఉత్సవాల ప్రాధాన్యతను విపులీకరించారు. నందమూరి తివిక్రమరావు తనయుడు రాంప్రసాద్ వేదిక మీదుగా నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ లెజెండరీ పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమాన్ని సద్వినియోగ ప్రముఖ మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఎన్టీఆర్, ఎఎన్ఆర్, ఎస్వీఆర్‌ల తర్వాత వచ్చిన నటుల్లో నటకిరీటి రాజేంద్రప్రసాద్ శైలి విభిన్నమని అన్నారు. ప్రేక్షకులను తాను ఏడుస్తూ కూడా నవ్వించ గల నటనా దురంధరుడు రాజేంద్రప్రసాద్ అని అన్నారు. ఎన్టీఆర్‌తో రాజేంద్రప్రసాద్‌కు ఉన్న అనుబంధాన్ని వర్ణించడానికి మాటలు చాలావన్నారు. తనకు జరిగిన సత్కారం పట్ల రాజేంద్రప్రసాద్ తనదైన శైలిలో ప్రేక్షకులను నవ్విస్తూ ఎన్టీఆర్‌తో అనుభవాలను పంచుకున్నారు. అదే విధంగా ఎన్టీఆర్ నందమూరి చిత్రకళ ప్రసాద్‌కు ఎన్టీఆర్ అభిమాన అవార్డును అందజేశారు. న్యాయవాది జగదీశ్వరాంబ జ్యోతి ప్రజ్వలన చేయగా మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, యాక్స్ టైలర్ వాలేశ్వరరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆ ఇద్దరే ఇంటి దొంగలు చోరీ సొత్తు స్వాధీనం

డిఎస్పీ స్రవంతిరాయ్

**తెనాలి, మార్చి 26, ప్రభాత వార్త :** నమ్మకంగా ఇంట్లో పని చేస్తున్న ఆ ఇద్దరే ఇంటి యజమానులను ఏమార్చి బంగారు నగలు, రూ.40వేల నగదు చోరీ చేసినట్లు తమ విచారణలో తేలిందని చోరీ సొత్తును నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పీ స్రవంతిరాయ్ పేర్కొన్నారు. ఆదివారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఇటీవల ఐతానగర్‌లో జరిగిన చోరీ సంబంధించిన వివరాలను వెల్లడించారు. టూటౌన్ పరిధిలోని ఐతానగర్‌లో నివాసముండే నన్నపనేని హేమలత, దుర్గాప్రసాద్ అనే వృద్ధ దంపతులను రమావత్తు చాందిని, రమావత్తు కృష్ణ అనే ఇద్దరు ఎంతో నమ్మకంగా ఇంట్లో పని చేస్తూ యజమానులకు నమ్మకంగా ఉంటున్నారు. ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో తిరిగే ఆ ఇద్దరి పనివాళ్ళు తరచూ బీరువా తీసివేసే టైంలో తాళాలు పెట్టే ప్రదేశాన్ని గుర్తించారు. ఈ క్రమంలో ఈనెల 11వ తేది హేమలత కుమారుడు పవన్‌కృష్ణకులయ నిర్మాణం కోసం రూ.5లక్షలు నగదును బీరువాలో భద్రపరిచారు. ఆ నగదును తీసుకునే క్రమంలో పరిశీలించగా రూ.40వేలు తగ్గినట్లు గుర్తించి తల్లిని వివరణ కోరడంతో హేమలత తనకు తెలియదని చెప్పింది. మరోసారి బీరువాలో సోదా చేయగా నగలు కూడా పోయినట్లు గుర్తించారు. అప్పటి వరకు ఇంట్లో నమ్మకంగా ఉంటున్న ఆ ఇద్దరు పనివాళ్ళు పనిమానేసి వెళ్ళిపోవడంతో ఈ నేరం వారివని అయ్యే ఉంటుందని టూటౌన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న సిఐ ఎస్.వెంకట్రావు తమ దర్యాప్తును కొనసాగించిన క్రమంలో రమావత్తు చాందిని, రమావత్తు కృష్ణలే కొంత బంగారాన్ని, రూ.40వేలు నగదు చోరీ చేసినట్లు తేలింది. వారిని ఈనెల 25వ తేది రాత్రి 8గంటల సమయంలో గోలి దొంక దగ్గర ఐటి కాలేజీ దగ్గర పట్టుకుని విచారించి వారి వద్ద ఉన్న 400గ్రాముల బంగారాన్ని, స్వాధీనం చేసుకున్నారు. చోరీ గురైన బంగారు నగలు విలువ రూ.20లక్షలుపైగా ఉంటుందని డిఎస్పీ స్రవంతిరాయ్ తెలిపారు. చోరీ సొత్తును నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. కేసును ఎంతో చాకచక్యంగా ఛేదించిన టూటౌన్ సిఐ వెంకట్రావును, ఎస్ఐ నాగేశ్వరరావును తదితర సిబ్బందిని డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో సిఐ ఎస్.వెంకట్రావు, ఎస్ఐ నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు, పోలీసు ఉన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# సిఎం సహాయనిధి పేదలకు వరం

**బాపట్ల. మార్చి26, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకువరం వంటిదని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి తెలిపారు. పట్టణంలోని కోనా రఘుపతి స్వగృహంలో ఆదివారం లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయినిధి అపదలో ఉన్న వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సిఎం రిలీప్ పండ్ రూ.28వేల నగదుచెక్కును లబ్ధిదారుడు ప్యాడిసన్ పేటకు చెందిన గుడిపాటి రాజాకు అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డిముక్కల డేవిడ్, ఇనగలూరి మాల్యాద్రి, గేరా మణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.



# డిఆర్‌డిఎ వైఎస్ఆర్ క్రాంతి పథకం జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా దామస్‌బాబు

**బాపట్ల. మార్చి26, ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా డిఆర్‌డిఎ వైఎస్ఆర్‌క్రాంతి పథకం నూతన కమిటి అధ్యక్షుడిగా తలకాయల దామస్ బాబు ఎన్నికైయ్యారు. బాపట్ల వ్యవసాయమార్కెట్ యార్డులో ఆదివారం జిల్లా నూతన కమిటి ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎని న్నికల్లో వైఎస్ఆర్ క్రాంతి పథకంలో ఎల్3 ఎపిఎంలు అందరూ సమాశమై ఎన్నికలు నిర్వహించున్నారు. ఈ ఎన్నికల్లో జిల్లా నూతన కమిటి అధ్యక్షుడిగా తలకాలయ దామస్‌బాబు, కార్యదర్శిగా తూమాటి రాజారావు, కోశాధికారి కాటి అంజిబాబు, ఉపాధ్యక్షుడిగా గుడిమెట్ల శ్రీమన్నారాయణ, ఉపకార్యదర్శిగా ఎన్‌జె.కృపాసాగర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్3 ఎపిఎంలు అందరూ పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

**బాపట్ల. మార్చి26, ప్రభాతవార్త :** రాహుల్‌గాంధీ చేపట్టిన జూడో యాత్ర వలన కా ంగ్రెస్ పార్టీ దేశమంతటా బలోపేతం కావడంతో జీర్ణించుకోలేని బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడం సమంజసం కాదని జిల్లా కాం గ్రెస్‌పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు అన్నారు. రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిసనగా బాపట్ల జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో అదివారం కాగడాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ సభ్యుని గా అనర్హత వేటును నిరసిస్తూ కాగడాల ప్రదర్శనను చేపట్టామన్నారు. కాగడాల ప్రదర్శనను పట్టణంలోని పటేల్ నగర్‌లో గల ఆయన స్వగృహం నుంచి ప్రారంబమై జీబిసి రోడ్డులో పాతబస్టాండ్, గడియార స్థబం మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. నిరసన ర్యాలీలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్‌రాజేష్, బాపట్ల పట్టణ అధ్యక్షులు దోనేపూడి దేవరాజ్, మాజీ కౌన్సిలర్ నక్కల రాంబాబు, రోశయ్య, ఎస్వి యస్ కుమార్ రవి, శీలం సాగర్, చింతా బాబూరావు, కట్టా లాజర్, దండు రేణుక, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బిసి సామాజిక వర్గానికి తెలుగుదేశం ద్వారానే రాజకీయ లబ్ధి లభించింది

**తెనాలి, మార్చి 26, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బిసి సామాజిక వర్గానికి రాజకీయంగా గుర్తింపు లభించిందని, అదే విధానాన్ని చంద్రబాబునాయుడు ముందుకు తీసుకువెళుతున్నారని నేటి వైసిపి పాలనలో బిసిలు అనేక అగచాట్లు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ బిసి సెల్ నాయకులు తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు అంశాలను ఏకరువుపెట్టారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో నియోజకవర్గ బిసి సంఘ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తమ విధానాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా అచ్చెంనాయుడు అందిస్తున్న సేవలను ప్రశంశిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా బిసి సామాజిక వర్గానికి చెందిన పంచుమర్తి అనురాధను ఎమ్మెల్సీ స్థానానికి పోటీలో నిలిపి ఆమె విజయానికి దోహదపడిన ఎమ్మెల్యేలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ మేయర్‌గా గతంలో పంచుమర్తి అనురాధ సాహసోపేతమైన నిర్ణయాలను చట్టపరిధిలోకి తీసుకువెళ్ళి సాధించారనిఎమ్మెల్సీ అనురాధకు అభినందనలు తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర పాలకులు బిసి సామాజిక వర్గాలను ఓటు బ్యాంకులుగా ఉపయోగించుకుని పబ్బం గడిచాక వారి పట్ల వివక్ష చూపుతున్నారని ఇందుకు అనేక ఉదాహరణలను ప్రస్తావించారు. ఈ సమావేశంలో గిరి గణేష్, పణిదపు దుర్గ, గోలి శ్రీనివాసరావు, పలువురు బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.



# భక్తి విశ్వాసాలకు ప్రతీక తిరుపతమ్మ తిరునాళ్ళు

**తెనాలి, మార్చి 26, ప్రభాత వార్త :** భక్తి విశ్వాసాలకు ప్రతీకగా తిరుపమ్మ తిరునాళ్ళను గత మూడు దశాబ్దాలకు పైగా ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న మునగాల కుటుంబ సభ్యులు అభినందనీయులని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక నాజరుపేటలో వేంచేసియున్న శ్రీగోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో ఈనెల 8నుంచి 12వ తేది వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతమ్మ తిరునాళ్ళు నిర్వహించి ముగింపుగా ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆలపాటి, అనంతరం ఎన్టీఆర్ శత జయంతి కార్యక్రమానికి ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ నాజరుపేట ప్రాంతంలో తిరుపతమ్మ అమ్మవారి పట్ల ఎంతో మంది భక్తులకు అచంచలమైన భక్తి విశ్వాసాలున్నాయని ఆ నమ్మకాన్ని కొనసాగిస్తూ తిరునాళ్ళు నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎంతో మంది ప్రతిభావంతులను కళాకారులను సత్కరించే సాంప్రదాయం కొనసాగిస్తున్న తీరును ప్రశంశించారు. శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తిరుపతమ్మ తిరునాళ్ళ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం తన వంతుగా పాల్గొనే అవకాశం లభించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మునగాల కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఖుద్దూస్, కొల్లూరు శ్రీధర్, ఈదర పూర్ణచంద్, ఉప్పాల కన్నా, పరుచూరి రమ్య, కె.రమాదేవి, గిరిగణేష్, కుదరవల్లి శ్రీనివాసరావు, శాఖమూరి చిన్నా, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణ యువశక్తితోనే సాధ్యం

- జిల్లా సీసీఎస్ డిఎస్పీ బి. మోసెస్‌పాల్

**పొన్నూరు, మార్చి 26, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే యువశక్తిలో వచ్చే మార్పుతోనే సాధ్యమవుతుందని జిల్లా సీసీఎస్ డిఎస్పీ బి.మోసెస్ పాల్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం విజ్ఞాన్స్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అనే అంశంపై జరిగిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని, అయితే రోడ్డు ప్రమాదాల బారిన పడి చనిపోయేవారిలో ఎక్కువ మంది యువతే ఉన్నారని చెప్పారు. యువత ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు గుండెకోత మిగల్చరాదన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, ఏ ఒక్కరూ కూడా రోడ్డు ప్రమాదాల్లో మరణించకూడదనే ఉద్దేశంతోనే అన్ని రకాలుగా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ దరించాలని పదే పదే అవగాహన కల్పిస్తున్నప్పటికీ యువత పెడచెవిన వేస్తున్నారన్నారు. వీటితో పాటు యువత వారి స్నేహితులు తీసుకువచ్చే వివిధ రకాల డిజైన్ల వాహనాలను చూసి కూడా ప్రభావితమవుతున్నారన్నారు. మరో అతిథి తెనాలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కవిద్యార్థి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నేరాలను చేయకూడదన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరి దగ్గర డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సురెన్సు సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్ ఉంచుకొని ఉండాలన్నారు. ఎపిఎస్ఆర్టీసి కన్సల్టెంట్ ఎండి హనీప్ మాట్లాడుతూ ప్రయాణీకులను సుఖంగా, భద్రంగా గమ్యం చేర్చాలన్నా, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నా డ్రైవర్ల అప్రమత్తతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం రోడ్డు భద్రతా నియమ నిబంధనలను విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, వర్సిటీ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.



# నరేంద్ర ఓటమి కోసమే కసిగా పనిచేశాం

- వైకాపా యూత్ కాపునాయకుడు ఆకుల రామమోహన్

**పొన్నూరు, మార్చి 26, ప్రభాతవార్త:** ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే విధంగా వ్యవహరించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు 2019లో తగిన రీతిలో బుద్ధి చెప్పామని, ఇక మీదుట ఎవరి జోలికి వచ్చినా ఉపేక్షించే ప్రశ్నేలేదని వైకాపా యువనాయకుడు ఆకుల రామమోహన్ నయనాల నుంచి వస్తున్న అశ్రులవులను అదుముకొంటూ, భావోద్వేగంతో మాట్లాడారు. తాను నెల్లూరులో ఏదో పనిచేసుకొంటూ జీవనం సాగిస్తున్నానని, ఈ నేపథ్యంలో అప్పటి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తన తండ్రి నడుపుతున్న బార్‌ను దౌర్జన్యంగా లాగేసుకొని ఆర్థికంగా నష్టపరిచారన్నారు. అదే విధంగా వైకాపా నాయకుడు షేక్ యాసిన్ నడుపుతున్న బార్లు, సిటికేబుల్‌ను కూడా దౌర్జన్యంగా లాగేసుకొని ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టారన్నారు. అప్పుడే తనలో కసి పెరిగిందని, ఏ విధంగానైనా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను ఓడించాలని కంకణం కట్టుకొని పనిచేయడం జరిగిందన్నారు. తాను అనుకొన్నట్లుగానే నరేంద్రకుమార్ ఓటమి పాలయ్యాడన్నారు. ఇక మీదట కూడా ఇలాంటి ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టే ప్రయత్నాలు చేస్తే మాత్రం ఊరుకోబోమని, యూత్ అంతా ఐక్యతతో తగిన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అందరినీ కలుపుకుపోతూ నెనున్నానంటూ వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. ఈ విధంగా కిలారి అందిస్తున్న ధైర్యంతో, స్ఫూర్తితో ముందుకు సాగుతామని, రానున్న ఎన్నికల్లో మళ్ళీ కిలారి వెంకట రోశయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకొంటామన్నారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు ఇక అధికారం దక్కనివ్వమని సభా ముఖంగా యువకుల కేరింతల మధ్య శపథం చేశారు.

# దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, మార్చి 26, ప్రభాతవార్త:** పార్టీ నుంచి, తన నుంచి అనేక సేవలు, లబ్ది పొందాక కొంతమంది పార్టీ నాయకులు తనపైనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, వారి మాటలను నమ్మవద్దని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. నిడుబ్రోలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఆదివారం జరిగిన వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన కమిటి ప్రమాణస్వీకారోత్సవ భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కొంతమంది కిందిస్థాయి నాయకులు వారికి పదవులు ఇవ్వలేదనో....వారు చెప్పిన వారికి పదవులు ఇవ్వలేదనో తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు ఎవరికి ఏ అవసరం వచ్చినా నేరుగా తనని కలిసి పనిచేయించుకోవచ్చన్నారు. మధ్యవర్తులతో సబంధం లేకుండా ఎవరికి ఏ పని అవసరమైన తనవంతు చేసేందుకు సిద్దంగా ఉన్నానన్నారు. మధ్యవర్తుల ద్వారా రావడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తన పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తూ తనకు, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారన్నారు. అలాంటి వారిని ఎప్పుడో పక్కన పెట్టడం జరిగిందన్నారు. అయితే మళ్ళీ పార్టీకి దగ్గరయ్యేందుకు మళ్ళీ పథకాలు రూపొందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యేకి డబ్బులు ఇవ్వాలని, వసూలు చేసి పబ్బం గడుపుకొంటున్నారని, అలాంటి వారిని నమ్మవద్దన్నారు. తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. తాను ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదని, మధ్యవర్తుల పప్పులు తమ వద్ద ఉడకడం లేదనే దుష్ప్రచారానికి తెరలేపారన్నారు. రానున న్న 2024 ఎన్నికల్లో కూడా పొన్నూరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మళ్ళీ వైకాపా జెండా రెపరెపలాడిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇప్పుడు పార్టీకి బలమైన యువత, ఉత్సాహంతో పనిచేసే దమ్ము, ధైర్యం ఉన్న యూత్ ఉనా న్నరన్నారు. సైనికుల్లా పనిచేసే వారి ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతామే కానీ, దుష్ప్రచారాలు చేసే వారికి సరైన సమయంలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు.



# వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**పొన్నూరు, మార్చి 26, ప్రభాతవార్త:** పొన్నూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటితో యార్డు కార్యదర్శి సుబ్బారావు ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత మార్కెట్ యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ గూడవల్లి పద్మావతితో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం డైరెక్టర్లందరితో ప్రమాణస్వీకారం చేయించారు. ఛైర్మన్‌గా ఆకుల వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్‌గా గూడవల్లి పద్మావతి, డైరెక్టర్లుగా మల్లెల రాజు, బందెల ఉదయ్‌శంకర్, కొల్లేరు దుర్గాసాయి, తట్టా సుబ్రహ్మణ్యం, మూల్పూరి యమున, మోపర్తి ప్రసన్నకుమారి, ఈగా వెంకటరత్నం, కొంకి రామారావు, గొల్ల రాణిమ్మ, పఠాన్ అలీబాషా, సొపాటి విజయకుమారి, అక్బర్ వలి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ నూతన కమిటి రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగానూ, రైతుల సమస్యల పరిష్కరించే విధంగా పనిచేయాలని కోరారు. నూతన కమిటి అందించిన సేవల ద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలన్నారు.



# పెదవడ్లపూడి సత్య షిర్డి సాయిబాబాను దర్శించుకున్న సినీప్రముఖులు

**మంగళగిరి, మార్చి 26, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెదవడ్లపూడి సత్య షిర్డి సాయిబాబా మందిరంలో సినీ దర్శకులు కోవెలమూడి రాఘవేంద్రరావు హీరో రాజేంద్రప్రసాద్‌లు సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోశలను సందర్శించి గోవులకు ఆహారాన్ని అందించారు. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావుకు ఆలయ చైర్మన్ పాతూరి నాగభూషణం ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. శ్రీ స్వామివారి జ్ఞాపికను తీర్థప్రసాదాలను అందించారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు ప్రముఖ హీరో రాజేంద్రప్రసాద్, శ్రీసాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోశాలను సందర్శించారు. గోశాల ఏర్పాటుపై గోవుల గురించి వాటికి అందిస్తున్న దాణాకు సంబంధించిన వివరాలను ఆలయ చైర్మన్ పాతూరి నాగభూషనం ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీసత్య షిర్డి సాయిబాబా వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పాతూరినాగభూషణం హీరో రాజేంద్రప్రసాద్ ను ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి జ్ఞాపికను తీర్థప్రసాదాలను హీరో రాజేంద్రప్రసాకు అందించి ఆలయ అర్చకులు ఆశీసు సలు అందించారు. కార్యక్రమంలో పాతూరి శ్రీనివాసరావు, జవ్వాది సుబ్బారావు, రామకృష్ణ పాల్గొన్నారు.



# పెద్దవడ్లపూడిలో "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమం

**తాడేపల్లి, మార్చి 26, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెద్దవడ్లపూడిలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో పెద్దవడ్లపూడి 1వవార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్, జిల్లా సీనియర్ నాయకులు మాదల రమేష్‌బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, గ్రామ మాజీ సర్పంచ్‌లు అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, మినీగ వెంకటేష్, కొడవలి ఆనంద్, షేక్ బాజీవలీ, ఉల్లంగి శ్రీను, బోయపాటి రమేష్, కంచర రాజేష్, యువరాణి, జాలాది సందీప్, రఘు, ఉన్నం నాని, భావన బాబు, జవ్వాది రామారావు, ఎస్.రామకోటేశ్వరరావు, మొద్దుకూరి రమేష్, లలాబేగ్, పెద్దబ్బు, కంచర్ల బుల్లబ్బాయ్, సారంగపాణి, ఆమీర్‌బేగ్, షేక్ బాజీ, జగదీష్, శృంగారపాటి రాజశేఖర్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**నరసరావుపేట టౌన్, మార్చి 26 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించామన్నారు. మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై పరువునష్టం దావా వేయించి రెండు సంవత్సరాలు శిక్షతో పాటు ఎం.పి.గా అనర్హత వేటు వేయడం శోచనీయమన్నారు. రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు అన్యాయంగా ఉన్నాయన్నారు. ఆదానీ వంటి వారి



అక్రమాలను ప్రశ్నించినందుకు రాహుల్‌గాంధీకి జైలుశిక్ష, ఎం.పి.సభ్యత్వాన్ని రద్దు చేయడం జరిగిందని ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాధాకృష్ణ, చంద్రపాల్, వేదాద్రి, గంటా గోపి, నాగేంద్ర, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో అచ్చెనాయుడు జన్మదిన వేడుకలు

**నరసరావుపేట టౌన్, మార్చి 26 ప్రభాతవార్త :** టిడిపి కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుంజారపు అచ్చెనాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు



ఆయన కుడి భుజంగా ఉన్నారని తెలిపారు. అధికారపార్టీ అవినీతి, అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, మారుతీ, రఫీ, ఖాశిం తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

**నరసరావుపేట, మార్చి 26 ప్రభాతవార్త :** అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం తక్షణమే అందించాలని, దెబ్బతిన్న వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని పాలపాడు, వడ్లమూడివారిపాలెం గ్రామాలలో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను వారు పరిశీలించారు. అనంతరం డాక్టర్ అరవింద్‌బాబు



మాట్లాడుతూ అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురు గాలుల కారణంగా చేతికి అందివచ్చే మిరప, మొక్కజొన్న, వరి, టమాటా వంటి పంటలు నియోజకవర్గ వ్యాప్తంగా వందల ఎకరాల్లో నేలమట్టం అయ్యాయన్నారు. పంట నష్టాన్ని అంచనా వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఎకరాకు రూ.40 వేల నుండి రూ.50 వేల వరకు పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోయారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కొందరు పని దొంగలుగా మారారన్నారు. పంట నష్టం అంచనా వేయడంలో, ప్రభుత్వ పథకాలను అందించడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని డాక్టర్ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ అరికట్టాలి

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**రొంపిచర్ల, మార్చి 26 ప్రభాతవార్త :** అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని వడ్లమూడివారిపాలెం గ్రామంలో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ తవ్విన భూమిని డాక్టర్ అరవింద్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా 40 అడుగుల లోతులో భూమిలోని మట్టిని



తవ్వుకున్నారని ఆరోపించారు. అక్రమ మైనింగ్, అక్రమ సంపాదనలకు, బెదిరింపులకు అధికారపార్టీ నాయకులు అడ్రస్ గా మారారని విమర్శించారు. నరసరావుపేట నియోజకవర్గం మైనింగ్‌కు అడ్డాగా మారిందన్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలే తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిమి రామిరెడ్డి, నరసింహారావు, శివరామయ్య, గొట్టిపాటి జనార్ధన్‌బాబు పాల్గొన్నారు.

# రొంపిచర్లలో డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్స్ మెగా వైద్య శిబిరం

**రొంపిచర్ల, మార్చి 26 ప్రభాతవార్త :** డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. కార్డియాలజిస్ట్ డాక్టర్ శబరిగిరీష్, ప్రముఖ ఇ.ఎన్.టి.వైద్యులు డాక్టర్ రజిత, జనరల్ మెడిసిన్ డాక్టర్ చింతా కృష్ణచైతన్యలు వైద్యసేవలను అందించారు. 200 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో పల్నాడు జిల్లా యూత్ వైకాపా అధ్యక్షులు పడాల శివారెడ్డి, ట్రస్ట్ డైరెక్టర్ పూనూరి కృష్ణకుమారి, సిబ్బంది సత్యనారాయణ, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అలవాలలో పోలీస్‌శాఖ పల్లె నిద్ర

**రొంపిచర్ల, మార్చి 26 ప్రభాతవార్త :** మండలంలోని సమస్యాత్మక గ్రామమైన అలవాల గ్రామంలో శనివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని పోలీస్‌శాఖ అధికారులు నిర్వహించారు. డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కరరావు, సి.ఐ. భక్తవత్సలరెడ్డి, ఎస్.ఐ. సురేష్, గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో బస చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ విజయభాస్కం ^రావు, సి.ఐ.భక్త వత్సలరెడ్డిలు మాట్లాడారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు



న్నారు. నివాసితులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలను వారికి తెలియజేశారు. అదే విధంగా రెవిన్యూపరమైన సమస్యలను గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులందరూ పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని వారు సూచించారు. ఘర్షణలకు పోతే జీవితాలు అంధకారం అవుతాయని ఈ సందర్భంగా డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కరరావు, సి.ఐ.భక్తవత్సలరెడ్డిలు తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# రైతులకు 90 రోజుల్లోనే నష్టపరిహారం

**రొంపిచర్ల, మార్చి 26 ప్రభాతవార్త :** అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు 90 రోజుల్లోనే నష్టపరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం రొంపిచర్ల మండలంలో దెబ్బతిన్న మొక్కజొన్న, మిర్చి, వరి, మినుము పంటలను వ్యవసాయశాఖ, హార్టీ కల్చర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షంతో పాటు వడగండ్ల వాన, పంట పొలాలను నష్టపరిచిందన్నారు. రైతులకు ఎంత మేలు చేసినా తక్కువేనన్న భావనతో ప్రభుత్వం వారికి



అండగా నిలుస్తుందన్నారు. ఒక్క ఎకరాను కూడా వదిలిపెట్టకుండా ప్రతి రైతు పేరు నమోదు చేస్తామన్నారు. ఈ క్రాఫ్ పరిధిలోకి రానటువంటి రైతులను ఆదుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తుందన్నారు. చంద్రబాబు రైతులకు ఎగొట్టిన రూ.1700 కోట్లను సిఎం వై.ఎస్.జగన్ పెద్ద మనస్సుతో చెల్లించారని గుర్తు చేశారు. రెండు మూడు రోజుల్లోనే ప్రత్యేక రివ్యూ మీటింగ్‌ను ఏర్పాటు చేసి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని, 1000 ఎకరాల వరకు పంట దెబ్బతిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, హార్టీ కల్చర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రంజాన్, ఈస్టర్ పండుగల సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్

**నరసరావుపేట, మార్చి 26 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలో రంజాన్, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఆదివారం పట్టణంలోని 6,7,8 వార్డుల పరిధిలోని బాబాపేట, ఇస్లాంపేట, కోటప్పకొండ రోడ్డులలో పారిశుద్ధ్య పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ అన్ని వార్డులలో



వారంలో రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాలలోని డ్రైన్లలో సిల్ట్ తొలగింపు, పుష్కలంగా త్రాగునీటి సరఫరా అందిస్తామన్నారు. అదే విధంగా ఈస్టర్ పండుగ నేపథ్యంలో సమాధుల తోటలో ప్రత్యేక డ్రైవ్ జరుగుతుందన్నారు. మసీదుల వద్ద ప్రతి రోజు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు తమ ఇంటి వద్దకు వచ్చిన నగరదీపికలకు మాత్రమే చెత్తను ఇవ్వాలని, రోడ్డుపై చెత్తను వేయవద్దన్నారు. అదే విధంగా డ్వాక్రా మహిళలను రుణమాఫీ కొరకు రూ.6400 కోట్లు మూడవ విడత సిఎం జగన్ అందించారని తెలిపారు. చంద్రబాబు మోసపు వాగ్దానాలు చేస్తే సిఎం జగన్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

**కారంపూడి, మార్చి 26 ప్రభాతవార్తః** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ నేతలు కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. మరెన్నో



జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, ఎస్‌వీఆర్ కృష్ణ, బాలునాయక్, పవన్, కోదాడి బాలయ్య, టీఎస్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన అక్బర్ జానీబాషాకు సన్మానం

**కారంపూడి, మార్చి 26 ప్రభాతవార్తః** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన ఆదివారం స్థానిక పద్మావతి శ్రీనివాస కల్యాణ మండపంలో ఇటీవల వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన షేక్ అక్బర్ జానీబాషాను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నేతలు మాట్లాడుతూ వైసీపీ పార్టీకి అక్బర్ జానీబాషా చేసిన



సేవలను గుర్తించి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు పదవిని కట్టబెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గుండా శ్రీనివాసరావు, కరాలపాటి సుబ్బారావు, మిత్తింటి సాంబశివరావు, లఘువరపు నాగేశ్వరరావు, గుండా నరసింహారావు, సూరె అంకారావు, సుబ్రహ్మణ్యం, కొలిశెట్టి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ లైన్ల పనులు

**కారంపూడి, మార్చి 26 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కారంపూడిలోని కాష్టాల గడ్డలో 11కేవీ విద్యుత్ లైన్ పనులను విద్యుత్ శాఖాధికారులు ఆదివారం ప్రారంభించారు. ఆ ప్రాంత రైతు బొమ్మిన బ్రహ్మానందరావు విద్యుత్ తీగలు తగిలి మృతిచెందాడు. విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని పత్రికల్లో వచ్చిన కథనాలకు విద్యుత్ శాఖాధికారులు స్పందించి పనులను వేగవంతం చేస్తున్నారు. విద్యుత్ లైన్ల మార్పులు చేశారు. విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖా ఏఈ కోటేశ్వరరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. పూర్తిస్థాయిలో పనులు చేసేందుకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం



కలుగుతుందని ఏఈ విలేకరులకు తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తుండగా ఆ ప్రాంత వాసులు అధికారులపై వివాదానికి దిగారు. ప్రమాదాలు జరగకుండా పనులు చేస్తుంటే ఎందుకు వివాదానికి దిగుతున్నారని ఏఈ అన్నారు. పనులను అడ్డగిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఏఈ తెలిపారు.

# జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ సమావేశం

**మాచర్ల, మార్చి 26 ప్రభాతవార్తః**

పట్టణంలోని పెన్షనర్ల అసోసియేషన్ హాలులో ఆదివారం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆరుమళ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రదాన కార్యదర్శి ఏవీ రఘునాధబాబు, ట్రెజరర్ షేక్ అబ్దుల్ నబీ, ఉపాధ్యక్షులు ప్రశాంతి, షేక్ ఖాజావలి, వెంకటేశ్వర్లు, యలమంద, ప్రచార కార్యదర్శి వెంకటేష్, గురజాల డివిజన్ అధ్యక్షుడు కడియం రాజు, ప్రధాన కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

**వినుకొండ, మార్చి26, ప్రభాతవార్త:** బీ ద ఛేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని చీకటీగలపాలెం గ్రామంలోని మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. దివంగత పోలీస్ కానిస్టేబుల్ పోగుల సుబ్బలక్ష్మి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యుల పోగుల కోటేశ్వరరావు సహాయ, సహకారాలతో విద్యార్థుల కు పెన్నులు, ప్యాడ్‌లు, స్కేల్స్, పెన్సిళ్ళు, జామిత్రి తదితర పరీక్షా



సామాగ్రిని అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు పాపసాని సురేష్, చిన్నకొండ, మల్లిఖార్జునరెడ్డి, విజయ్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ములకలూరులో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం

**నూజెండ్ల, మార్చి26, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నర్సరావుపేట డిఎస్పీ విజయ్‌భాస్కర్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని ములకలూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం పోలీసులు నిర్వహించారు. వినుకొండ రూరల్ సీఐ రమేష్‌బాబు, ఎస్ఐ అనిల్‌కుమార్‌లు తదితర పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలు గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండి ప్రశాంత జీవనం గడపాలన్నారు. వివాదాస్పద సమస్యలు ఉంటే



సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని పోలీసుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

# వైకాపా నుంచి తెదేపాలోకి చేరికలు

**వినుకొండ, మార్చి26, ప్రభాతవార్త:** నూజెండ్ల మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన కందుల కృష్ణారెడ్డి, గుమ్మ చిన్న అబ్బాయి కుటుంబాలు అధికార వైకాపా నుంచి తెదేపాలో చేరారు. ఈ సందతర్భంగా జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పార్టీలోకి చేరిన వారికి



తెదేపా కండువాలు వేసి ఘనంగా ఆహ్వానించారు. చేరిన వారికి సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామన్నారు. పారీ ట కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించి పార్టీలో చేరినట్లు చేరిన వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నూజెండ్ల మండల తెదేపా అధ్యక్షులు మురళీకృష్ణయాదవ్, సీనియర్ నాయకులు వంకాయలపాటి పేరయ్య, ముంద్రు సుబ్బారావు, గంగినేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ దళిత ప్రజా సంఘాల అభినందన సభ

**పెదకూరపాడు, మార్చి 26 ప్రభాతవార్త :** నిబద్ధతకు మారుపేరు వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బాబురావు అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. నియోజకవర్గ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ



సందర్భంగా ఎంపిపి మీరయ్య మాట్లాడుతూ దళితులలో ఆణిముత్యం పెండెం బాబురావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదా సాంబిరెడ్డి పాల్గొన్నారు.

# పాము కాటుతో రైతు మృతి

**పెదకూరపాడు, మార్చి 26 ప్రభాతవార్త :** పెదకూరపాడు మండలంలో ఆదివారం విషాదం చోటు చేసుకుంది. పెదకూరపాడు మండలం పరస గ్రామంలో మొక్కజొన్న పొలానికి నీళ్ళు పెట్టటానికి వెళ్ళి రైతు వజ్రాల వీరారెడ్డి (53) పాము కాటుకు గురై మృతిచెందాడు. వీరారెడ్డి మృతితో వారి కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. పాము కాటుకు గురై మృతిచెందిన వీరారెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పేద మహిళలకు అండగా వైఎస్సార్ ఆసరా

**- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు- క్రోసూరులో వైఎస్సార్ ఆసరా మూడో విడత పంపిణీ**

**క్రోసూరు, మార్చి 26 ప్రభాతవార్త :** పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు పేద మహిళలకు అండగా నిలిచేందుకు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా ఏర్పాటు చేశారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైఎస్సార్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గం లో మొత్తం 4031 మంది లబ్దిదారులకు రూ.31.13 కోట్లు ఆసరా నిధులు పంపిణీ చేశారు. మొత్తం మూడేళ్ళలో రూ.93.58 కోట్లు నియోజకవర్గంలో మహిళలకు అందాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ అక్క చెల్లెమ్మల కోసం ముఖ్యమంత్రి



జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. వారి రక్షన కోసం దిశ లాంటి యాప్‌లు కూడా అందుబాటులోకి తెచ్చారన్నారు. ఆడపడుచుల పేరు మీదే ఇళ్ళ స్థలాలు ఇచ్చారన్నారు. డ్వాక్రా మహిళలను చంద్రబాబు నమ్మించి మోసం చేస్తే సిఎం జగన్ ఆసరా పథకం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడో విడతలో రూ.6,419 కోట్లు మహిళల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. మహిళా పక్షపాతిగా ఎన్నో పథకాలు తేవడం వల్లే గడపగడపలో వారి నుంచి ఆత్మీయ స్వాగతం లభిస్తోందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రోసూరు పర్యటన ఉంటుందని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని చెప్పారు. వైఎస్సార్ ఆసరా ద్వారా అచ్చంపేట మండలంలో మూడేళ్ళలో 976 మంది లబ్దిదారులకు రూ.19.42 కోట్లు అందాయన్నారు. అమరావతి మండలంలో 1229 మందికి రూ.33.61 కోట్లు, బెల్లంకొండ మండలంలో 236 మందికి రూ.3.08 కోట్లు, క్రోసూరు మండలంలో 861 మందికి రూ.17.57 కోట్లు, పెదకూరపాడు మండలంలో 730 మందికి రూ.19.90 కోట్లు అందాయన్నారు. నియోజకవర్గంలో మూడేళ్ళలో 4032 మందికి రూ.93.58 కోట్లు వైఎస్సార్ ఆసరా ద్వారా అందాయని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలు అండగా నిలవాలని కోరారు.

# ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

**మాచర్ల, మార్చి 26 ప్రభాతవార్తః** అనారోగ్య కారణాలతో బాధపడుతూ వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా గుండా రోశయ్యకు రూ. 1.20 లక్షలు, మూలంరెడ్డి జయమ్మలకు రూ. 60 వేలు మంజూరు కాగా ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి నగదు చెక్కులను



ఎమ్మెల్యే పీఆర్కే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో బాధపడే వారు అధైర్య పడొద్దని, వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారెవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## వైకాపా పాలనలో అభివృద్ధి గోరంత...
# అవినీతి కొండంత

**నరసరావుపేట, మార్చి 26 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గోరంత...అవినీతి కొండంత అని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వరికపూడిశాల ప్రాజెక్ట్ పూర్తిగా పక్కన పడవేశారన్నారు. బుగ్గవాగును పట్టించుకునేవారే లేరన్నారు. చంద్రబాబు హయాంలో పనులు ప్రారంభించిన గోదావరి, పెన్నా నదుల అనుసంధానం పనులు మూలనపడ్డాయన్నారు. ఇరిగేషన్ మంత్రి ఎక్కడా ఉన్నారో తెలియదన్నారు. సాగునీటి ప్రాజెక్టలను పట్టించుకునే నాధుడే కరువైనట్లు విమర్శించారు. రైతులు అంటే ప్రభుత్వానికి ప్రేమ లేదన్నారు. ప్రభుత్వం అవినీతి,అక్రమాలు, దోపిడీలు చేస్తుందన్నారు. లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. టిడిపి హయాంలో పెట్టిన పథకాలకు పేర్లు మార్చారని, తమ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు రంగులు వేసుకున్నారన్నారు. అంతకుమించి ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. ప్రతిపక్షాలను తిట్టడమే లక్ష్యంగా వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు పెట్టుకున్నారని జి.వి.ఆంజనేయులు ధ్వజమెత్తారు. సమావేశంలో



పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, స్థానిక నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో పంట నష్టం అంచనా వేయలేదన్నారు. నెల రోజుల తర్వాత అధికారులు పొలాలకు వచ్చినా ఎంత నష్టం జరిగిందో అర్థం కాదన్నారు. రాష్ట్రంలో మూడు లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. మిర్చికి రూ.50 వేలు, ఇతర పంటలకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక, మట్టి తవ్వి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇటువంటి దోపిడికి సహకారం అందిస్తుందన్నారు. అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఫిర్యాదు చేస్తే వారిపైనే తిరిగి అక్రమ కేసులు పెడుతున్నారని ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కూరపాటి హనుమంతరావు, కుమ్మెత కోటిరెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## వేదాలలో గురువుకు భగవంతుని ప్రక్కన చోటు దక్కింది

: రాష్ట్ర హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్

**చిలకలూరిపేట,మార్చి26 ,ప్రభాతవార్త:** వేదాలలో గురువుకు భగవంతుని ప్రక్కన చోటు దక్కిందని, తోటకూర వెంకటరాయలు ఉపాధ్యాయునిగా వేలాది మంది విద్యార్ధుల మెప్పుపొందారని రాష్ట్ర హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని నన్నపనేని కళ్యాణమండపంలో "వెంకటరాయ -శ్రీధర్ ఫౌండేషన్ " ప్రారంభోత్స వంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఈ ఫౌండేషన్ భవిష్యత్తులో క్యాన్సర్ నివారణ ఉద్యమంలో ప్రధాన పాత్ర వహిస్తుందని



అభిలషించారు. సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గ్రామీణ విద్యార్థులకు ఇంగ్లీష్ రీడింగ్, కంప్రెహెన్షన్ పెంపొందించడం వలన ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలెన్నో తీరిపోతాయన్నారు. ఈ ఫౌండేషన్ భవిష్యత్తులో దేశంలోని మారుమూల ప్రాంతాలకు విస్తరించాలని ఆయన ఆశీర్వదించారు. విశిష్ట అతిధి తెలుగు సినిమా దర్శకులు ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలోని వృత్తులలోకెల్లా అధ్యాపక వృత్తి అత్యుత్తమం అని, వేంకటరాయలు గారు జీవితాంతం ఆ వృత్తి ధర్మాన్ని పాటించారన్నారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న బసవతారకం కాన్సర్ హస్పిటర్ అంకాలజీ-అనెస్టీషియా ఛీప్ డాక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ కాన్సర్‌ను నిర్మూలించడానికి ఈ సంస్థ పూనుకోవడం అభినందనీయమని అన్నారు. మరో ఆరునెలలలో రాబోతున్న వ్యాక్సిన్ ప్రజలకు చేరువ చేయటానికి బసవతారకం హస్పిటల్‌తో కలిసి ఈ ఫౌండేషన్ కలిసి పనిచేస్తే సంతోషదాయకమన్నారు. అనంతరం ఎల్లలులేని వసంతం పుస్తకాన్ని ముఖ్య అతిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తేళ్ల సుబ్బారావు, జాష్టి రంగారావు, రొటేరియన్ రవికుమార్, ఫౌండేషన్ స్ధాపకులు తోటకూర శ్రావణ శ్రీనివాస్, శిరీష్‌చౌదరి, కార్యదర్శి తోటకూర వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు

## మర్రి రాజశేఖర్‌కు ఘనసత్కారం

**చిలకలూరిపేట,మార్చి26,ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన మర్రి రాజశేఖర్‌ను ఆదివారం పట్టణంలోని రాజశేఖర్ నివాసంలో ఎడ ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన వైసిపి మైనారిటి నాయకులు కలసి సత్కరించారు. వీరిలో వైఎస్ కరిముల్లా, మస్తాన్‌వలి, షేక్ మహ్మద్‌బుడే, షేక్ షరీఫ్, సయ్యద్ ఆలి, షేక్ ఇర్షాద్, సయ్యద్ ఇలియాస్, షేక్ కాలేషా కార్యకర్తలు ఉన్నారు.



## అడ్డరోడ్ సెంటర్ వద్ద ఇఫ్తార్ విందు

**చిలకలూరిపేట,మార్చి26,ప్రభాతవార్త:** పట్టణంలోని అడ్డరోడ్ సెంటర్‌లో అంజుమాన్ ఏ సునియా అమీనియా మసీద్ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో వైసిపి నాయకుడు విడదల గోపి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ స ందర్భంగా గోపికి కమిటి గౌరవ అధ్యక్షులు షేక్ దరియావలి, బాబా, అధ్యక్షుడు జహిరుద్దిన్, ఉపాధ్యక్షుడు మస్తాన్, కార్యదర్శి జానీ, సహయ కార్యదర్శి సైదా,



కోశాదికారి ఎస్‌బి బాజీబాబా, కమిటి సభ్యులు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కరిముల్లా, విడదల కమలేంద్ర, ఎవియం సుభాని, మల్లెల రాము, నజీర్, సాపా సైదావలి, షేక్ సుభాని, శివమణి, షేక్ ఖాదర్, షేక్ బాజీ, హుజూపా, నాగూర్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాను

**నాదెండ్ల,మార్చి26,ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి ముందు ఉంటానని జనసేన నాయకుడు పెంటేల బాలాజీ అన్నారు. ఆదివారం ఉదయం మండలకేంద్రమైన నాదెండ్లలో కొసన పిచ్చయ్య ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్య అతిధిగా బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి గురించి మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో అవినీతి యధేచ్చగా జరుగుతుందని, జనసేన పార్టీ



ఎదుగుదల చూసి వైఎస్ఆర్‌సిపి, ఓర్వలేక పోతున్నాయని, జనసేన పార్టీ నియోజకవర్గంలో పలు సమస్యలపై పోరాటాలు సాగిస్తుందని బాలాజీ తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని తెలిపారు. వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, ఎముకల పరీక్షలు ఉచితంగా నిర్వహించారని, షుమారు 200మంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య సహయం పొందారన్నారు. వైద్య శిబిరానికి సహకరించిన తెనాలి కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ ప్రవీణ్, ఆర్థో, ఇన్‌టి మరియు కంటి డాక్టర్ అనిల్ గారికి, మరియు స్వచ్ఛంద సంస్థ ఎన్‌జిఎస్ శివరామకృష్ణగారికి సుమన్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన నాదెండ్ల మండల జనసేన పరకాల శ్రీనివాస్, నాగేశ్వరరావు, డి కోటేశ్వరరావు, షేక్ అమీన్, డి సుమంత్, ఎ దిలీప్, మిరియాల వినోద్‌కు, జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ కార్యవర్గానికి, మండల నాయకులకు అభినందనలు తెలియచేశారు.

## మర్రి రాజశేఖర్‌కు ఘనసత్కారం

**చిలకలూరిపేట,మార్చి26,ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన కృష్ణ,ఎన్‌టిఆర్,గుంటూరు జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌ను వైసిపి రాష్ట్ర బ్రహ్మణ అధ్యయనకమిటి సభ్యుడు కోనూరు సతీష్‌శర్మ ఆదివారం కలిసి సత ్కరించారు. సతీష్ శర్మతోపాటు కాపు నాయకులు శాసన సుబ్బారావు, ఎస్‌సి సెల్ నాయకులు జంగా జయరాజులు ఉన్నారు.



శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్‌ను ఆదివారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్‌లోగల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వారి కార్యాలయంలో మ ర్రి రాజశేఖర్‌ను కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల ఆర్టిసి రీజనల్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, తాడికొండ సిఐ జి శ్రీనివాసరావు తదితరులు మద్యాదపూర్వకంగా కలసి ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా పుష్పగుచ్చం అందచేసి,శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.



## ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

**చిలకలూరిపేట,మార్చి26,ప్రభాతవార్త:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజారపు అచ్చెనాయుడు పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని ప్రత్తిపాటి నివాసంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కేక కట్‌చేసి పార్టీ నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, ముద్దన నాగేశ్వరరావు, జవ్వాజి మదన్‌మోహన్,



బండారుపలి సత్యనారాయణ, గుర్రం నాగపూర్ణచంద్రరావు, జవ్వాజి బుచ్చిబాబు, వెల్లంపల్లి రవిశంకర్, మహిళా నేతలు అమరా రమాదేవి, పోపూరి లక్ష్మి, షేక్ జరీనా సుల్తానా, టిడిపి మహిళా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి విజయంతో వైసిపికి ఓటమి భయం పట్టుకుంది

: మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మార్చి26,ప్రభాతవార్త:** పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి విజయం సాధించడంతో వైసిపికి వచ్చే ఎన్నికలలో ఓటమి భయం పట్టుకుందని, నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వైసిపి ప్రభుత్వం ఏన్నో అడ్డంకులు సృష్టిస్తుందని మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, జోన్2, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు



అన్నారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం నియోజకవర్గం కె పెంటపాడు గ్రామంలో శనివారం రాత్రి నియోజకవర్గం ఇన్‌చార్జి వలవల బాబ్జీ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న దోపిడీలను, టిడిపి కార్యకర్తలను హింసించి వైసిపి నేతలు సైకో ఆనందం పొందుతున్నారన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికలలో ఈ సైకో పాలనను తరిమికొడతారని, నారాచంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకోంటారని అన్నారు. ఈ కార్యక్రమంలోపార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## 27వ వార్డులో టిడిపి మాటామంతి కార్యక్రమం


**చిలకలూరిపేట,మార్చి26,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు, మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేర కు పట్టణంలో27 వ వార్డులో టిడిపి మహిళా నేతలు మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. 27వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ నల్లమోతు వెంకాయమ్మ ఆధ ్వర్యంలో స్ధానిక జమ్మిచెట్టు వద్ద వార్డు మహిళలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర




మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా మాట్లాడుతూ జగన్ పాలనలో మద్యం ఏరులై పారుతుందని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. జగన్ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని, రాబోయే ఎన్నికలలో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసేవరకు పోరాడాలని వార్డు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి, ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, టౌన్ మహిళా అధ్యక్షురాలు అద్దంకిఅనితాబాయి,వార్డు మహిళలు పాల్గొన్నారు.

## మద్దాలి నాగేశ్వరరావు కుటుంబసభ్యులకు పరామర్శ

**చిలకలూరిపేట,మార్చి26,ప్రభాతవార్త:** పట్టణంలోని 35వ వార్డునుందు బోయపాలెం డైట్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న మద్దాలి నాగేశ్వరరావు ఇటీవల మరణించారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం పట్టణంలో



ఉన్న మద్దాలి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మద్దాలి నాగేశ్వరారవు ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైసిపిలో ఉన్న ఎస్టీ ప్రజాప్రతినిధులు వెంటనే రాజీనామా చేయాలి

**చిలకలూరిపేట,మార్చి26,ప్రభాతవార్త:** సీఎం జగనో ్మహన్‌రెడ్డి ఎస్టీల ద్రోహి అని, వైసిపిలో ఉన్న ఎస్టీ ప్రజాప్రతినిధులు వెంటనే పార్టీకి రాజీనామా చేయాలని ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. వాల్మీకి బోయిలను ఎస్టీ సామాజిక వర్గా లలో చేర్చడం అన్యాయమని, ఈ నిర్ణయంపై కేంద్రమంత్రులను, జాతీయ ఎస్టీకమీషన్‌ను కలుస్తామని, అదేవిధంగా న్యాయస్థానాన్ని కూడ ఆశ్రయిస్తామని ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్ అన్నారు. ఆదివారం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి బహిరంగసభలో నా ఎస్సీ, నాఎస్టీ, నాబీసి,నా మైనారిటిలు అంటూ ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం చేశారన్నారు. ఎస్టీల ద్రోహిగా సిఎం జగన్మోహన్‌రెడ్డి మిగిలిపోతారన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీలలో చేర్చడం వలన అనేక ఇబ్బందులు ఉన్నాయని ఇదే విషయాన్ని ఏకసభ్య కమీషన్‌కు గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నివేదించడం జరిగిందని, ఏక సభ్య కమీషన్ నివేదిక బహిర్గతం చేయకుండానే, వాల్మీకి బోయిలను ఎస్టీలలో చేర్చుతున్నట్లు అసెంబ్లీలో ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. తీర్మానం కాపీలను పార్లమెంట్‌కు కూడా పంపిస్తామని అసెంబ్లీలో అన్నారని,ఇదంతా కేవలం బీసిల ఓట్లకోసమేనని స్పష్టంగా ఆర్ ్ధమవుతుందని శీనునాయక్ విమర్శించారు. ఇంత జరుగుతున్నా వైసిపిలో ఉన్నటువంటి ప్రతినిధులు మాట్లాడకపోవటం చాలా భాధాకరమన్నారు. వైసిపిలోఉన్న ఎస్టీ ప్రజాప్రతినిధులు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో ఈ బిల్లును అడ్డుకునేవిధంగా ఢిల్లీలో పలు రాజకీయ పార్టీల నేతలను, కేంద్ర మంత్రులను, జాతీయ ఎస్టీ కమీషన్ ను కలుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి గిరిజన సంఘాల గౌరవ అధ్యక్షుడు బాణావతు చిన్నానాయక్, అధ్యక్షుడు పాలపర్తి శ్రీనివాసరావు, కోశాదికారి రాంబాబునాయక్, విద్యార్ధి విభాగ కన్వీనర్ వి వాక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత జీవితాన్ని గడపాలి

**వెల్దుర్తి, మార్చి 26 ప్రభాతవార్తః** గ్రామాల్లో ప్రజలు ఫ్యాక్షన్ దూరంగా ఉండి ప్రశాంతమైన జీవితం గడపాలని మాచర్ల రూరల్ సీఐ సమివుల్లా సూచించారు. మండలంలోని రచ్చమలపాడులో శనివారం రాత్రి ఆయన పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో సమావేశమై



మాట్లాడారు. కక్షలు, కార్పణ్యాలకు పోయి కుటుంబాన్ని వీధిన పడవేయవద్దన్నారు. చిన్న చిన్న వాటికి ఘర్షణల జోలికి వెళ్లి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దన్నారు. పిల్లలు బాగా చదివించుకొని ప్రయోజకులను చేసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా, గంజాయి, జూదం వంటి వాటికి జోలికి వెళ్లవద్దని హితవు చెప్పారు. ఆయన వెంట ఎస్ఐ శ్రీహరి, సిబ్బంది ఉన్నారు.

## కరుణించమ్మా.. కాళికామాత

**మాచవరం, మార్చి 26 ప్రభాతవార్తః** కరుణించమ్మా.. కాళికామాత అంటూ వందలాది మంది శరణు వేడారు.. తమ కుటుంబాన్ని కాచి కాపాడాలంటూ వేడుకున్నారు.. బోనాలు సమర్పించి ఆ తల్లి చల్లని చూపులను కోరుకున్నారు.. మండలంలోని పిన్నెల్లిలో ఆదివారం కాళికామాత అమ్మవారి తిరునాళ్లను వైభవంగా జరిపారు. వందలాది మంది మహిళలు బోనాలు తలపై పెట్టుకొని వస్తుంటే గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కాపాడమ్మా కాళికామాత అంటూ శరణువేడుతూ భక్తులు తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ఆలయ పూజారులు అమ్మవారికి వివిధ పూజాధికాలు జరిపి ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతియేటా అమ్మవారి తిరునాళ్లను వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించారు. భారీ ఎత్తున అన్నదానం చేశారు.



## కంటి శిబిరానికి విశేష స్పందన

**దుర్గి, మార్చి26, ప్రభాతవార్త :** దుర్గి సత్యసాయి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద ్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. జిల్లా అంధత్వ నివారణ సంస్థ పెద్దకాకాని శంకర్ కంటి ఆస్పత్రి, దుర్గికి చెందిన పలుచూరి సత ్యనారాయణ జానకమ్మ, మస్తాన్‌రావు జ్ఞాపకార్ ్ధం సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 565 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 410 మందికి శస్త్రచికిత్సలు అవసరమున్నట్లు గుర్తించారు. శంకర కంటి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మేఘన, డాక్టర్ సోనాలి బెహరా, క్యాంప్ ఇన్‌చార్జి సైదులు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. శస్త్రచికిత్సలు అవసరమున్న రోగులకు ఈ నెల 30వ తేదీ వరకు విడతల వారీగా శంకర్ కంటి ఆసు ్పత్రికి తరలించి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పలుచూరి సుబ్బారావు తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని సత్యసాయి సేవా మందిరం ప్రతినిధులు సిహెచ్ మాదవ్, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమందలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కె.వి.సుబ్బారావు, రామకృష్ణసాయి, శ్రీనివాసరెడ్డి, సురేష్, పలుచూరి నగేష్, కర్నాటి సుబ్బారావు, కొత్తా పూర్ణ, కపలవాయి సుబ్బారావు, అన్నపూర్ణ, రమాదేవి, పలుచూరి నాగేశ్వరరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## 35వ వార్డులో సాంబశివనగర్ పార్కులో పిచ్చిచెట్లను,మరుగును తొలగించాలి

: జనసేన జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్

**చిలకలూరిపేటటౌన్,మార్చి26,ప్రభాతవార్త:** 35వ వార్డులో ఉన్న సాంబశివగర్ పార్క్‌లో ఉన్న చెట్లను తొలగించి మరుగులేకుండా చేయాలని జనసేన జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో 35వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్ధానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా సాంబశివనగర్ పార్క్‌లో గత ప్రభుత్వం హయంలో స్విమ్మింగ్‌ఫూల్ ను నిర్మించే నిమిత్తం గ్రౌండ్‌లెవల్ వర్క్ చేశారని తదుపరి నిదులు మంజూరు కాకపోవడంతో అభివృద్ధి పనులు ఆపివేశారని, ఆప్రాంతంలో విపరీతంగా చెట్లు పెరిగి మరుగు ఎర్పడిందని అందువల్ల అది పాములకు ఆవాసంగా మారిందని, పాములు సంచరించడంతో స్ధానికులు భయపడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను తోట రాజారమేష్ మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావుకు ఫోన్‌ద్వారా తెలపడంతో వెంటనే తగిన చర్యలు చేపడుతామని కమీషనర్ స్పందించి తెలిపినట్టు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిపనులు ఆపటం సమంజసం కాదని, రూ10లక్షల రూపాయిల ప్రజాధనాన్ని బూడిదలో పోశారన్నారు. ఎవరైనా పాము కాటుకు గురి అయితే ప్రజల ప్రాణాలకు రక్షణ ఎవరు కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌భాష, నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్‌హసన్, ఆచ్చుకోల శేషు, వెంకటస్వామి, స్టీల్ అంజి, భాషా, సూర్య, పసుపులేటి సాయి, సాంబ, మరియు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


## శ్రీ సీతారామస్వామి దేవస్ధానంలో శ్రీరామనవమి వేడుకలు

**యడ్లపాడు, మార్చి 26, ప్రభాతవార్త :** మండలంలోని బోయపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాలయం దేవస్ధానంలో శ్రీరామనవమి వేడుకలు గురువారం నిర్వహించుతున్నట్లు అలయ వంశపారంపర్య ధర్మకర్త వడ్డేపల్లి నరసింహారావు అదివారం తెలిపారు. అదేరోజు అలయ 9వ వార్షికోత్సవ వేడుకలు జరుగనున్నాయని, శ్రీరామ పర్యదినాన వాల్మీకి నగర్‌లోని రామాలయంలో తెల్లవారు జామునుంచే పలు అధ్యాత్మిక కార్యక్రమాలు మొదలవుతాయన్నారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు ఉంటాయన్నారు. ఉదయం 11గంటలకు సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా జరుగుతాయన్నారు. బోయపాలెం గ్రామ పెద్దల సహాయ సహకారాలతో హాజరైన భక్తులకు భారీ అన్నసంతర్పణ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. వార్షిక వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై సీతారాముల కృపకు పాత్రులు కావాలని కోరారు.



## మర్రికి మైనార్టీ నాయకుల అభినందనలు

**యడ్లపాడు, మార్చి 26, ప్రభాతవార్త :** అంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన మర్రి రాజశేఖర్‌కు మైనార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. మండల పరిధిలోని కారుచోల గ్రామానికి చెందిన ముస్లీం మైనార్టీ నాయకులు అధివారం మ ర్రి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.



మ ర్రిని కలసిన వారిలో కారుచోల గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు వైయస్ కరిముల్లా, నెంబర్ మస్తాన్‌వలి, షేక్ మొహమ్మద్ బుడే, షేక్ షరీఫ్, సయ్యద్ అలీ, షేక్ ఇర్షాద్, సయ్యద్ ఇలియాస్, షక్ కాలేషా మరియు గ్రామ వైఎస్‌అర్ సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ బాబు మృతికి సంతాపం తెలిపిన ప్రత్తిపాటి

**యడ్లపాడు, మార్చి 26, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామానికి చెందిన యువ పారిశ్రామిక వైత్త మూరుకుట్ల రమేష్ బాబు ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందటం జరిగింది. విషయం తెల్సుకున్న రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అదివారం వారి నివాసానికి వెళ్లి బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రమేష్ బాబు అత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేసారు. అయనతోపాటు నియోజకవర్గ, మండల స్ధాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూరత్ కోర్టులో రాహుల్ లాయర్ ఎవరు?



**న్యూఢిల్లీ, మార్చి 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు అంశం ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. మోడీ అనే ఇంటిపేరు పై ఆయన చేసిన వ్యాఖ్యల కారణంగా నమోదైన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు జైలుశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ కేసును నాలుగేళ్లుగా రాహుల్ తరఫున వాదించిన లాయర్ ఎవరు? అనే అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సూరత్ కోర్టులో రాహుల్ తరపున వాదించిన లాయర్ పేరు కిరిట్ పాన్‌వాలా. ఆ నగరంలో పేరుమోసిన క్రిమినల్ లాయర్లలో ఆయన కూడా ఒకరు. ఆయన వాదించిన కేసుల్లో విజయం సాధించినవే ఎక్కువ. 1953లో జన్మించిన పాన్‌వాలా 1976లో ఎల్ఎల్‌బి పూర్తి చేసి 1978 నాటికి న్యాయవిద్యలో మాస్టర్స్ చేశారు. దాదాపు 45 సంవత్సరాలకు పైగా ఆయన న్యాయవాద వృత్తిలో ఉండి 1600 కేసులను వాదించారు. అంతేకాదు పాన్‌వాలా సూరత్‌లోని నవయుగ్ కామర్స్ కళాశాల, నవయుగ్ న్యాయవిద్య కళాశాల, విటి చౌక్సీ లా కాలేజ్‌లో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఆయన సత్యమహితి అనే పుస్తకం కూడా రాశారు. అంతేకాదు' నర్మదా తారా వాహీ జాతా పానీ' చిత్రాన్ని నిర్మించారు. దీనికి చాలా అవార్డులు వచ్చాయి. 2019 మార్చి 5వ తేదీన రాహుల్‌పై బిజెపి నేత పూర్ణేష్ మోడీ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. నాటి నుంచి ఆ కేసులో తీర్పు వచ్చే వరకు కిరీట్ పాన్‌వాలానే రాహుల్ తరఫున వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి రాహుల్ మూడు సార్లు కోర్టుకు హాజరయ్యారు. 2021 అక్టోబర్‌లో చివరిసారిగా తాను నిర్దోషినని వాంగ్మూలం ఇచ్చారు. మరోవైపు ప్రతివాదులు రాహుల్ వివాదాస్పద ప్రసంగం కాపీని సిడి, పెన్‌డ్రైవ్ రూపంలో న్యాయస్థానానికి సమర్పించి రాహుల్ మోడీ అనే ఇంటిపేరును కించపరిచినట్లు ఆరోపించారు. ఈ కేసులో రాహుల్‌ను దోషిగా తేల్చి న్యాయస్థానం శిక్షను విధించింది.

## రన్‌వే చివర కూలిపోయిన కోస్ట్‌గార్డ్ ట్రైనీ హెలికాప్టర్



**కోచి, మార్చి 26:** కోస్ట్‌గార్డ్‌కు చెందిన హెలికాప్టర్ ఒకటి రన్‌వేపైనే కుప్ప కూలింది. నెడుంబస్సేరిలోని కోచి ఎయిర్‌పోర్టు సమీపంలోనే శిక్షణ హెలికాప్టర్ కూలిపోయినట్లు అధికారులు గుర్తించి హుటాహుటిన అక్కడకు వెళ్లారు. తేలికపాటి ఆధునిక హెలికాప్టర్ ధృవ్ ముగ్గురు ట్రైనీ పైలట్‌లను తీసుకువెళుతూ రన్‌వే చివరి ప్రాంతంలో కూలిపోయిందని ప్రాథమిక సమాచారం. ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరు పైలట్లు ఎలాంటి గాయాలు లేకుండా తప్పించుకోగలిగారు. మధ్యాహ్నం 12.24 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని దీనితో ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను రెండు గంటలపాటు నిలిపివేసారు. రన్‌వే నుంచి కూలిన హెలికాప్టర్‌నను తర లించే ఏర్పాట్లు చేస్తు న్నారు. విమానాల కోసం రన్‌వేను తిరిగి ప్రారంభించే ముందు సమగ్ర తనిఖీ చేయాల్సి ఉందని ఎయిర్ పోర్టు అధి కారులు చెప్పారు. ముగ్గురు పైలట్లలో ఒకరికి చేయి విరిగినట్లు తెలుస్తోంది. వెంటనే సమీపం లోని ఎయిర్‌ఫోర్స్ ఆసుపత్రికి తరలిం చారు. మిగిలిన ఇద్దరికీ ఎలాంటి గాయా లు కాలేదు. కాగా హెలికాప్టర్‌ప్రమాదంలో ఎలాంటి మంటలు కూడా రాలేదని కోస్ట్ గార్డ్‌ప్రకటించింది. రెండు గంటల తర్వాత మళ్లీ మామూలుగా కార్యకలాపాలన్నీ ప్రారంభం అవుతాయని వివరించారు.



## భోజ్‌పురి నటి ఆకాంక్ష ఆత్మహత్య

**వారణాసి, మార్చి 26:** భోజ్‌పురి భాషలో పలు యాడ్‌లకు మోడల్‌గా నటించి తర్వాత నటిగా పలు చిత్రాల్లోనటించిన ఆకాంక్ష దూబే వారణాసిలోని ఒక హోటల్లో మృతిచెంది ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. 25 ఏళ్ల ఈ నటి ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం తరలించామని తెలిపారు. నివేదిక అందిన తర్వాత మరింత సమగ్ర సమాచారం తెలుస్తుందని, ఆమె మరణానికి మూలకారణం తెలుస్తుందని సీనియర్‌పోలీస్ అధికారి తెలిపారు. హోటల్ గదిలో వేలాడుతూ కనిపించిందని దీనితో హోటల్ సిబ్బందిపోలీసులకు సమాచారం అందించారు. భోజ్‌పురి సినిమా, మ్యూజిక్ ఆల్బమ్స్, అనేక చిత్రాల్లో నటించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకాంక్షకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమె రూపొందించిన విడియోలు కూడా మంచి ప్రాచుర్యం పొందాయి.

## ప్రపంచదేశాల్లో 68.33 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 68.26 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. విభిన్నకాల వేరియంట్లతో ప్రజలు మరింతగా భయపడుతున్నారు. వీటికితోడు ఇన్‌ఫ్లుయెంజా కేసులు కూడా భారీగా నమోదవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 68.33 కోట్లమందికి వైరస్‌సోకి 68.26 లక్షలమందిచనిపోయారు. మరో 40,090 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.62కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందివరకు ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.28 లక్షలమందిచనిపోయారు. మరో 6444 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.80 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లకుపైగా కేసులుండగా వాటిలో 16.20 లక్షల మరణాలు నమోదయ్యాయి. మరో 7314 కేసులపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.77లక్షలమందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.51 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 15.40 లక్షలమరణాలుసంభవించాయి. మరో 15,549 కేసుల్లో పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97 కోట్లకుపైగానమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లకుపైగా కేసులుంటే వాటిలో 13.52 లక్షలు మరణాలు నమోదయ్యాయి. మరో 10,172 కేసులు ఆసుపత్రుల్లో విషమపరిస్థితుల్లో ఉన్నట్లు తేలింది. రికవరీలు 6.63కోట్లకుపైగా ఉంటే మరో 5,22,617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 2,58,645 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,69,781మందిపరిస్థితి విషమంగా ఉంది.

## బిఎంసి ఎన్నికల్లో థాకరేను చిక్కుల్లోకి నెట్టాలని బిజెపి

### బిఎంసి కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి ఫడ్నవిస్



**ముంబయి:మార్చి 26:** బృహన్‌ముంబయి ఎన్నిలు సమీపిస్తుండటంతో శివసేన థాకరే వర్గాన్ని ఇరుకునపెట్టేందుకు మహారాష్ట్ర మున్సిపాలిటీ కాగ్‌నివేదికను అసెంబ్లీలోప్రవేశపెట్టారు. బిఎంసిలో తొమ్మిది విభాగాలు 12,023 కోట్ల రూపాయలపనులకు సంబంధించిన టెండర్లలో అవకతవకలు జరిగాయన్న నివేదికలు ఇపుడు అసెంబ్లీలో డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ప్రవేశపెట్టారు. ఆర్థికమంత్రి కూడా అయిన ఫడ్నవిస్ కాగ్‌నివేదిక కేవలం ట్రైలర్‌మాత్రమేనని, ఈ నివేదికల్లోని అంశాలనుచూస్తే అవినీతి భారీ ఎత్తున కొనసాగిందని తెలుస్తున్నట్లు పేర్కొన్నారు. బిఎంసిలో స్వార్థపూరిత ఉద్దేశ్యంతోనే వీటిని కొనసాగించారన్నారు. కరోనాకు ముందున్న వర్క్ ఆర్డర్లు, ప్రాజెక్టులనే కాగ్ ఆడిట్‌చేసిందని, 2019 నవంబరునుంచి 2022 జూన్‌వరకూ ఆడిట్‌నివేదికలు అందించిందని తెలిపారు. శాసనసభలో వీటిని ప్రవేశపెట్టిసభ్యుల డిమాండ్‌మేరకు ఈ ఆడిట్‌లో ప్రస్తావించిన కొన్ని అవినీతి అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాతనే ఈ నివేదికను పరిశీలన కమిటీకి పంపిస్తామని, ఆ తర్వాతమళ్లీ సభకు వస్తుందన్నారు. బిఎంసి అనూహ్యంగా 20 పనులను 214.48 కోట్లవిలువైనవాటిని ఎలాంటి టెండర్లు లేకుండానే కేటాయింపులుచేసిందని, రెండు శాఖలకు చెందిన ఈపనులకు టెండర్లే లేవని వెల్లడించారు. విజిలెన్స్‌మార్గదర్శకాలను కూడా ఉల్లంఘించి కొనుగోళ్లు జరిగాయని ఆయన అన్నారు. 64 పనుల్లో కాంట్రాక్టు ఒప్పందాలుకూడా లేవని వీటి విలువ 4755.94 కోట్లవరకూ ఉన్నట్లు తెలిపారు. బిఎంసిలోని ఐదు శాఖల్లో ఈ అవకతవకలు జరిగాయన్నారు. బిఎంసి టెండరింగ్ విధానంలో పారదర్శకత లోపించిందని, అన్నిశాఖల్లోను ఇదే తంతుగా సాగిందని కాగ్ ఎత్తిచూపించిందని ఫడ్నవిస్ వెల్లడించారు. అవకతవకలు జరిగినా బిఎంసి ఈ కాంట్రాక్టర్లపై ఎలాంటిచర్యలు తీసుకోలేదని 13 పనుల్లో 3355.57 కోట్ల విలువైన పనులు థర్డ్‌పార్టీ ఆడిటర్లు లేకుండానే పనులు పూర్తిచేసేసారని, క్వాలిటీ, క్వాంటిటీ తనిఖీలు లేవని అన్నారు. ఈపనులపై దర్యాప్తు విచారణ జరిపించాలా వద్దా ఏ సంస్థద్వారా దర్యాప్తుజరిపించాలన్న అంశంపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో చర్చిస్తామని అన్నారు. బిఎంసికి ఎన్నికలు ఏసమయంలోనైనా ప్రకటిస్తారని అందుకే ముందుగా బిజెపి ఉద్ధవ్‌థాకరేను చిక్కుల్లోపెట్టేందుకు కాగ్‌రిపోర్టు అస్త్రాన్ని వినియోగించిందని రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు. ఇడి వంటికకేంద్ర సంస్థలతో దర్యాప్తుజరిపిస్తామని ఇప్పటినుంచే బెదిరిస్తోందని థాకరే వర్గీయులు చెపుతున్నారు. అయితే ఆనాడు స్థాయిసంఘంలో ఉన్న సభ్యులు, స్థాయీ సంఘం కమిటీ ఛైర్మన్, కీలక కార్పొరేటర్లు మొత్తంగా ఇపుడు మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌సిండే ఆధ్వర్యంలోని శివసేన శిబిరంలో ఉన్నారు. దీనితో ఇపుడు బిఎంసి ఆడిట్‌నివేదికపై ఫడ్నవిస్ ఏవిధంగా ముందుకువెళతారన్నది వేచి చూడాలి.

## ముస్లిం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తాం

### కర్నాటకలో కాంగ్రెస్ హామీ




**బెంగళూర్, మార్చి 26:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్నాటకలో ముస్లింల రిజర్వేషన్లపై అధికార బిజెపి, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. కర్నాటకలో ఒబిసి కోటా కింద కల్పించిన 4 శాతం రిరర్వేషన్లను రద్దు చేస్తున్నట్లు ఇటీవలే అక్కడి బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. కాగా, వచ్చే ఎన్నికల్లో తాము అధికారం చేపట్టిన వెంటనే ముస్లింల రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కర్నాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడ్తూ ముస్లింలకు కల్పిస్తున్న 4 శాతం రిరజర్వేషన్లను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆస్తిని పంచినట్లు రిజర్వేషన్లను పంచవచ్చునని బిజెపి ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన విమర్శించారు. రిజర్వేషన్లు పొందడం మైనార్టీల హక్కు అని ఆయన అన్నారు. ముస్లింలకు తొలగించిన రిజర్వేషన్లను వొక్కళిగలు, వీరశైవ లింగాయత్‌లకు ఇస్తామని బిజెపి చెబుతుండగా, వాటిని ఆ వర్గాల వారు తిరస్కరిస్తున్నారని శివకుమార్ అన్నారు.

## అవయవ దానంపై పెరుగుతున్న అవగాహన



### ఐదువేలనుంచి 15వేలకుపైగా అవయవదానం రిజిస్ట్రేషన్లు

### అన్ని ప్రభుత్వరంగాల్లో నారీశక్తికి ప్రోత్సాహం

### శాంతిపరిరక్షక దళంలోను మహిళా బెటాలియన్

### మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, మార్చి 26:** దేశంలో అవయవ దానంపై అవగాహన పెరుగుతున్నదని, మరింతగా దాతలు ముందుకు వస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఒక వ్యక్తి అవయవాలను దానంచేయడంద్వారా ఎనిమిది మందికిప్రాణదానంచేసినట్లవుతుందని ఆయన అన్నారు. మన్‌కీబాత్ 99వ ఎపిసోడ్ సందర్భంగా ఆదివారం ఆయన రేడియోలో మాట్లాడుతూ అవయవదానానికి సంబంధించిన పరిమితులను కూడా సడలించి కొన్ని నిబంధనలను కూడా తొలగించినట్లు మోడీ చెప్పారు. అవయవదానానికి ఉన్న వయోపరిమితి 65 ఏళ్లను కూడా తొలగించామని, అలాగే దేశంలో ఎక్కడినుంచి అయినా సరే అవయవదానంకోసం రిజిష్టరుచేసుకోవచ్చని మోడీ వివరించారు. 2013 నాటికికేవలం ఐదువేల కేసులు మాత్రమే అవయవదానంకోసం రిజిస్టరు అయ్యాయని, అదే 2022 చివరినాటికి 15వేలకుపైగా రిజిస్ట్రేషన్లుజరిగాయని అన్నారు అవయవదానం ద్వారా ఎనిమిది తొమ్మిదిమందికి ప్రాణదానం చేసినట్లవుతుందని మోడీ గుర్తుచేసారు. మరణించిన తర్వాత అవయవాలను దానంచేసిన కుటుంబాలను ఈసందర్భంగా ప్రధాని గుర్తుచేసారు. అమృత్‌సర్ కేంద్రంగా ఉన్న దంపతులు 39 రోజులక్రితం చనిపోయిన తమ కుమార్తె అవయవాలను దానంచేసేందుకు ముందుకువచ్చి పలువురికి స్ఫూర్తినిచ్చారన్నారు. ఇలాంటి దాతలవల్లనే జీవిత ప్రాధాన్యత అర్థం అవుతుందని, ఇప్పటికీ దేశంలో అనేకమంది అవయవదాతలకోసం వేచిచూస్తున్నారని, ఆరోగ్యకర జీవితానికి ఇదొక మంచి కార్యాచరణ అని అన్నారు. ఇందుకోసం ఒకే విధమైన పాలసీని కూడా తీసుకు వస్తున్నట్లు తెలిపారు. కొవిడ్ కేసులు పెరుగు తున్నాయని, ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని కోరారు. స్వచ్ఛ ఇంధనరంగంలో భారత్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యతను సాధించిందని అన్నారు. సౌర ఇంధన వ్యవస్థలో లక్ష్యాలను సాధించామని దేశంలో సౌర విద్యుత్ జిల్లాగా ఏర్పడిన మొట్టమొదటి జిల్లాగా దయ్యూ నమోదయిందని మోడీ పేర్కొన్నారు. సోలార్ ప్యానెళ్లద్వారా మరింతగా విద్యుత్‌ను దయ్యూలో ఉత్పత్తిచేస్తున్నారని, అవసరానికి మించి ఉత్పత్తి అవుతున్నదని, ఈ సోలార్‌ప్రాజెక్టు వల్ల 52 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని, పర్యావరణానికి కూడా మేలుజరిగిందనిఅన్నారు. ప్రభుత్వం నారీశక్తిని మరింతప్రోత్సహిస్తోందని, భారత అభివృద్ధి బాటలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. తొలిమహిళా లోకోపైలట్ సురేఖా యాదవ్ ఇపుడు వందేభారత్ నడిపిన తొలి మహిళా పైలట్‌గా నిలిచారని ఆసియాలోనే ప్రథమ మహిళగా గుర్తింపుపొందారన్నారు. ది ఎలిఫెంట్ విష్పరర్స్ డాక్యుమెంటరీని నిర్మించి ఆస్కార్ అవార్డుసాధించిన నిర్మాత గునీత్ మోంగా, దర్శకురాలు కార్తికి గోన్సాల్వెజ్ దేశప్రతిష్టను ఆస్కార్‌స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. అలాగే ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల్లో మహిళలు తుర్కియే భూకంపంలో విస్తృత సేవలు అందించారన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళాల్లో మహిళా ప్లాటూన్‌ను కూడా భారత్ ఏర్పాటుచేసిందన్నారు. కాశీ తమిళ్ సంగమము ద్వారా వారణాసి తమిళనాడులమధ్య అనుబంధాలు పెంపొందాయని గుర్తుచేసారు. అలాగే రానున్న ఏప్రిల్‌నెల 17 నుంచి 30 తేదీలమధ్య సౌరాష్ట్ర తమిళ్ సంగమము నిర్వహిస్తామని మోడీ చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలే ఏక్‌భారత్ శ్రేష్టభారత్‌కు స్ఫూర్తినిచ్చేవిధంగా ఉంటాయన్నారు. ముఘల్ చక్రవర్తులను తిప్పికొట్టిన అస్సామీస్ జనరల్ లచిత్ బోర్ఫుఖాన్‌పై నిర్వహించిన వ్యాసరచనపోటీల్లో 45 లక్షలమంది వ్యాసాలను పంపించారని, గిన్నిస్‌బుక్‌లో రికార్డు అయిందని అన్నారు. 23 భాషలనుంచి వ్యాసాలు వచ్చాయని ప్రధాని పేర్కొన్నారు. కాశ్మీర్‌లో సాగుచేస్తున్న కుంకుమ పువ్వుకు ఇపుడు దేశంలోనే కాకుండా విదేశాల్లోకూడా భారీ డిమాండ్ ఉందని, దీనివల్ల జమ్ముకాశ్మీర్‌లోని భద్రావత్ ప్రాంతాలరైతులకు ఎంతో గిట్టుబాటు అవుతుందన్నారు. అలాగే కుప్వారాలో మహాశార్థ ప్రాచీన ఆలయాన్ని ఇటీవలే ప్రారంభించారన్నారు. శారదాపీఠ్‌ను సందర్శించే మార్గంలోనే ఈ దేవాలయం నిర్మితమయిందని స్థానిక ప్రజలే ఈ దేవాలయ నిర్మాణానికి సహకరించారన్నారు. వచ్చేనెలలో జరిగే మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌కు ప్రజలు సలహాలు సూచనలు ఇవ్వాలని మోడీ సూచించారు.

## సునామీలను పుట్టించే ఆయుధం తయారీ

### ఉత్తర కొరియా కిమ్ జాంగ్ హెచ్చరిక



**ప్యాంగాంగ్, మార్చి 26:** కొత్త ఆయుధాలను ఎప్పటికప్పుడు తయారుచేస్తూ ప్రపంచంలో ఉత్తర కొరియా ప్రకంపనలు సృష్టించడం మామూలే. ఇప్పుడు తాజాగా మరో అణు ఆయుధంతో ముందుకొచ్చింది. ఏకంగా సునామినే పుట్టించగల అండర్ వాటర్ డ్రోన్‌ను తయారు చేశారు. కొత్త ఆయుధాలను ఎప్పటికప్పుడు తయారుచేస్తూ ప్రపంచంలో ఉత్తర కొరియా ప్రకంపనలు సృష్టించడం మామూలే. ఇప్పుడు తాజాగా మరో న్యూక్లియర్ ఆయుధంతో ముందుకొచ్చింది. ఏకంగా సునామినే పుట్టించగల అండర్ వాటర్ డ్రోన్‌ను తయారు చేశారు. అయినా ఈ ఆయుధాన్ని విజయవంతంగా పరీక్షించామని ఉత్తర కొరియా ప్రకటించింది. ఈ ఆయుధం వల్ల భారీ సునామీలు పుట్టించి తీరంలో నౌకాశ్రయాలను, సముద్రం మధ్యలో శత్రు నౌకలను నాశనం చేయగల సామర్థ్యం తమకు ఉందని తెలిపింది. తమ దేశం రేడియోయాక్టివ్ సునామీని సృష్టిస్తుందని ఆ దేశ అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ హెచ్చరిక సందేశం పంపించాడు. ఒకవేళ అదే నిజమైతే రష్యా తర్వాత అత్యధిక అణు సామర్థ్యమున్న రెండో దేశంగా ఉత్తర కొరియా మారుతుంది. ఇలాంటి డ్రోన్లను ప్రయోగిస్తే సముద్ర మట్టం అనుహ్యంగా పెరిగి పరిసర ప్రాంతాలను పూర్తిగా ముంచెత్తే అవకాశం ఉంటుంది. అమెరికాపై అణుదాడి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఉత్తరకొరియా ప్రయత్నిస్తుందనేది ఆ దేశం చేసే కసరత్తులు చూస్తే తెలుస్తోంది. పరీక్షలో న్యూక్లియర్ వార్‌హెడ్‌లతో అతికించిన క్రూయిజ్ క్షిపణులు కూడా ఉన్నాయని అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. సముద్రం నీటి అడుగున డ్రోన్ పేలుడుకు ముందు దాని తూర్పు తీరంలో దాదాపు 60 గంటలపాటు ప్రయాణించిందని నార్త్ కొరియా పేర్కొంది. దక్షిణ కొరియాతో సంయుక్తంగా సైనిక విన్యాసాలకు పాల్పడితే తాము పసిఫిక్ మహాసముద్రాన్ని ఫైరింగ్‌రేంజ్‌గా మారుస్తామని ఉత్తరకొరియా హెచ్చరించింది. అయితే ఆ డ్రోన్‌కు అంత సామర్థ్యం లేదని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. అమెరికాతో సంయుక్త సైనిక విన్యాసాలు చేస్తున్న దక్షిణ కొరియాను బెదిరించేందుకే ఇలాంటి ప్రకటన చేసి ఉంటారని భావిస్తున్నారు.

## జైలునుంచి వస్తే నాప్రాణాలకు ముప్పు

### సబర్మతిజైలులో భీష్మించుకున్న గ్యాంగ్‌స్టర్ ఆతిక్ అహ్మద్



**సాబర్మతి:మార్చి 26:** గ్యాంగ్‌స్టర్‌గా చెలామణి అయి రాజకీయాల్లోకివచ్చిన మాజీ ఎంపి మాజీ ఎమ్మెల్యే ఇపుడు తనకు ప్రాణహాని ఉందని భయపడుతున్నాడు. గుజరాత్‌లోని సాబర్మతిజైలులో ఉన్న ఆతిక్ అహ్మద్‌ను ట్రాన్సిట్ వారంటపై ఉత్తరప్రదేశ్ కోర్టులో హాజరుపరిచేందుకు యుపి పోలీసులు జైలు అధికారులవద్దకు వచ్చారు. అయితే యుపి పోలీసులు తనను తీసుకెళ్లడంద్వారా రోడ్డుప్రమాదం తరహాలో కానీ లేదా ఎన్‌కౌంటర్ అయినాచేస్తారని ఆతిక్ అహ్మద్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసి తాను జైలు దాటి బయటకు వెళ్లనని తనకు మినహాయింపు ఇవ్వాలని, విడియోకాన్ఫరెన్స్‌ద్వారా విచారణ జరిపించాలని అభ్యర్థించాడు. ఉమేష్‌పాల్ కిడ్నాప్ హత్యకు సంబంధించి ఆతిక్ అహ్మద్‌పై నమోదయిన కేసులో విచారణజరుగుతోంది. ఈనెల 28వ తేదీ కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. ఈకేసులో కీలక నిందితుడు ఈనెల్లోనే ఎన్‌కౌంటర్‌లో హతుడయ్యాడు. 60 ఏళ్ల మాజీ ఎంపి సుప్రీంకోర్టు ఉత్తర్వులమేరకే యూపినుంచి గుజరాత్ సాబర్మతి జైలుకు తరలించారు. ఇపుడు జైలునుంచి బయటకు రానని మొండికేసి కూర్చున్నాడు. బిఎస్‌పి ఎమ్మెల్యే రాజుపాల్ హత్యకేసులో ఆతిక్ అహ్మద్‌ప్రధాన నిందితుడు. 2005లో ఈ హత్యజరిగింది. అలాగే ఈకేసులో కీలక సాక్షి ఉమేష్‌పాల్ హత్యకేసులో కూడా ఆతిక్ అహ్మద్ నిందితుడే. ఉమేష్‌ను కిడ్నాప్‌చేసి ఆ తర్వాతవిడిచిపెట్టారు. విచారణ చివరిరోజున అంటే ఫిబ్రవరి 24 వతేదీ ఉమేష్‌ను హత్యచేసారు. ఈ సంఘటనపై యుపి ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి రాష్ట్రంలో క్రైమ్ సిండికేట్లను ధ్వంసంచేస్తామని కార్యాచరణ ప్రారంభించారు. ఈనెల 14వ తేదీ ఉమేష్‌పాల్‌పై మొదటి బుల్లెట్‌ప్రయోగించాడని చెపుతున్న విజయ్‌చౌదరి అలియాస్ ఉస్మాన్‌ను ప్రయాగరాజ్‌పోలీసులు ఎన్‌కౌంటర్‌చేసారు. మాజీ ఎంపి, ఐదుసార్లు ఎమ్మెల్యేగాపనిచేసిన ఆతిక్ అహ్మద్‌పై ఉత్తరప్రదేశ్‌లో సుమారు 100కుపైగా కేసులు నమోదయ్యాయి. ఇపుడు ఆతిక్‌ను రక్షించేందుకు ఆయన తరపు లాయర్లు ఉత్తరప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయనున్నారు. విడియో కాన్ఫరెన్స్‌ద్వారా విచారణజరిపించాలని అభ్యర్థించేందుకు పిటిషన్ దాఖలుచేస్తున్నారు. అంతేకాకుండా జైలునుంచి బయటికి తీసుకువస్తే సుమారు 30 గంటలపాటు ప్రయాణంచేయాల్సి ఉంటుందని, మధ్యలోపోలీసులు ఎన్‌కౌంటర్ అయినా చేయవచ్చని, లేదా రోడ్డుప్రమాదం సృష్టించి అయినా తమ క్లయింట్‌కు ప్రాణహాని తలపెట్టవచ్చని ఆయన పిటిషన్ దాఖలుచేసారు. అందువల్ల జైలునుంచి విచారణకు హాజరయ్యేందుకు మినహాయింపునిచ్చి విడియోకాన్ఫరెన్స్‌ద్వారా విచారించేందుకు అనుమతించాలని ఆయన పిటిషన్ దాఖలుచేసారు. అలాగే కోర్టు నిర్ణయాన్ని కూడా విడియోకాన్ఫరెన్స్ విచారణలోనేప్రకటించాలని న్యాయవాది విజ్ఞప్తిచేసారు.

## అనర్హత వేటుతో ట్విటర్ బయోను మార్చిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటు సభ్యునిగా అనర్హత వేటు పడిన అనంతరం రాహుల్ తన ట్విటర్ బయోలో మార్పులు చేశారు. గతంలో మెంబర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఎంపి అని ఉండగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై పార్లమెంటు సభ్యునిగా అనర్హత వేటు పడిన అనంతరం రాహుల్ తన ట్విటర్ బయోలో మార్పులు చేశారు. గతంలో మెంబర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఎంపి అని ఉండగా ఇప్పుడు దానిని మెంబర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, డిస్‌క్వాలిఫైడ్ ఎంపిగా మార్చుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీని ఇంటిపేరుతో దూషించిన కేసులో మార్చి 23న సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన క్రమంలో ఆయనపై అనర్హత వేటు పడింది. అయితే రాహుల్ సుప్రీంకోర్టులో ఈ తీర్పును సవాలు చేస్తూ ఇంకా ఎటువంటి పిటిషన్ దాఖలు చేయలేదు. మరోవైపు రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఈ రోజు కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద సత్యాగ్రహ దీక్షను ప్రారంభించింది. పోలీసుల అనుమతి లేనప్పటికీ దీక్షలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్‌ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ, సీనియర్ నేత జైరాంరమేష్, కెసి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు. రాజ్‌ఘాట్ వదనద 144 సెక్షన్ అమల్లో ఉందని ఇప్పటికే పోలీసులు తెలిపారు. కాగా రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా గాంధీ విగ్రహాల ఎదుట నిరసన చేపట్టాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1890, మృతి ఏడుగురు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,04,147

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1890 కేసులు నమోదయ్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,04,147కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,63,883 మంది కోలుకోగా 9433 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,831కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,41,457కి చేరగా,79,91,066 మంది వరకు కోలుకున్నారు.1,48,435మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,33,605కి చేరింది.అందులో 67,59,694మంది కోలుకున్నారు.71,600మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,139కి చేరింది.అందులో 40,35,135 మంది కోలుకున్నారు.40,321మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,110కి చేరింది.అందులో 35,57,478 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

## నిన్న రాహుల్..ఇక సంజయ్‌రౌత్ వంతు

### సభా హక్కుల ఉల్లంఘన కింద అనర్హతవేటుకు కసరత్తు

**ముంబయి, మార్చి 26:** దొంగలందరికీ మోడీపేర్లే ఎందుకుంటాయో అన్న ఎన్నికలప్రచారం వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ అనర్హత వేటు పొందిన తర్వాత ఇపుడు శివసేన థాకరే వర్గం రాజ్యసభ సభ్యుడు సంజయ్‌రౌత్‌పైనా అనర్హత వేటు సిద్ధం అవుతోంది. రాష్ట్ర అసెంబ్లీ సభ్యులందరినీ దొంగల ముఠా అని చోర్ మండల్ అని వ్యాఖ్యలుచేసినందుకుగాను రౌత్‌పై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించారు. అయితే రౌత్ రాజ్యసభ సభ్యులు కావడంతో ఈ తీర్మానాన్ని రాజ్యసభ ఛైర్మన్‌కు పంపించి తదుపరి చర్యలు తీసుకోవాలని అసెంబ్లీస్పీకర్ నర్వేకర్ రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. అయితే సంజయ్‌రౌత్ మాత్రం తన వ్యాఖ్యలు తప్పుగా ప్రచారంలోకి వచ్చాయని, బాలాసాహెబ్ స్థాపించిన శివసేననుంచి 40 మంది ఎమ్మెల్యేలు షిండేవర్గంలోకి వెళ్లి థాకరేను వెన్నుపోటు పొడిచారని, వారిని మాత్రమే తాను దొంగలముఠా అని పేర్కొన్నట్లు తెలిపారు. అసెంబ్లీలో అందరినీ తాను దొంగల ముఠా అని ఎప్పుడూ అనలేదని అన్నారు. అయినప్పటికీ కూడా ఎమ్మెల్యేల డిమాండ్‌తో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. ఇందుకోసం ముందు రౌత్ వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని కోరినట్లు నర్వేకర్ తెలిపారు. పదేపదే వ్యవధి కావాలనికోరారని, తర్వాత సంజయ్‌రౌత్‌ఇచ్చిన వివరణ కూడా సంతృప్తికరంగా లేదని అందువల్లనే సభా హక్కుల ఉల్లంగన తీర్మానం ఆమోదించి ఈ తీర్మానాన్ని చర్యలనిమిత్తం రాజ్యసభ ఛైర్మన్‌కు పంపించినట్లు తెలిపారు.

## ప్యారిస్ కొంగను సాకిన యువకునికి అటవీశాఖ సమన్లు

### కొంగను స్వాధీనంచేసుకుని పక్షుల కేంద్రంలో వదిలిన అధికారులు



**అమేథి, మార్చి 26:** ఫిలిప్పీన్స్‌కు చెందిన అరుదైన కొంగ ఒకటి తీవ్ర గాయాలపాలయి తన వ్యవసాయ క్షేత్రంలో పడి ఉంటే సపర్యలుచేసి ఏడాదిగా కుటుంబసభ్యునిగా చూసుకుంటున్న యువకునికి అటవీశాఖ నోటీసులు జారీచేసింది. అంతేకాకుండా ఆతనిపై కేసునమోదుచేసి ఏప్రిల్ 4వ తేదీ హాజరుకావాలని సమన్లు జారీచేసారు. ఈనెల 21వ తేదీ ఉత్తరప్రదేశ్‌లోని అమేథి జిల్లాలోని మందఖా గ్రామస్తుటు ఆరిఫ్‌ఖాన్ గుర్జార్ ఈ కొంగను చేరదీసి బతికించాడు. ఇపుడు రానురాను కొంగ ఆతనితోపాటే ఆతని పొలాలకు కూడా వెళుతోంది. ఒక కుటుంబసభ్యురాలిగా మారిపోయింది. ఈ సమాచారం ఆనోటా ఈనోటా విన్న రాయ్‌బరేలి డివిజన్ అటవీశాఖ అధికారులు వెంటనే గ్రామానికి వచ్చి సారస్‌కొంగను తమ వెంట తీసుకునిపోయి సమస్‌పూర్ శాంక్చువరీలో వదిలిపెట్టారు. దీనివల్ల ఆ కొంగ ఇపుడు స్వేచ్ఛావాతావరణంలో జీవిస్తుందని వారంటున్నారు. వన్యమృగసంరక్షణ చట్టంలోని సరైన సెక్షన్లప్రకారం ఆతనిపై కేసునమోదుచేస్తామన్నారు. ఈ కొంగను తీసుకెళ్లిన మరుసటిరోజే సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ అటవీశాఖ అధికారుల చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధాని నివాసంలో ఉన్న నెమళ్లను తీసుకెళ్లే ధైర్యం ఏ అదికారికి అయినా ఉందా అని ప్రశ్నించారు. మీడియాతో మాట్లాడుతున్న సమయంలో అఖిలేష్ వెంట గుర్జార్‌కూడా ఉన్నాడు. ఎర్రటి తలతో ఉన్న ఈ అరుదైన కొంగతో గుర్జార్‌స్నేహాన్ని తాను స్వయంగాచూసానని, ఎలాంటి హాని తలపెట్టకుండా కుటుంబసభ్యురాలిగాచూస్తుంటే ఇపుడు వారిని విడదీశారని దుయ్యబట్టారు.

# భక్తులతో పోటెత్తిన కాణిపాకం ఆలయం
## - పార్కింగ్ స్థలాల్లో వాహనాల కిటకిట

**కాణిపాకం, మార్చి 26 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆదివారం ప్రభుత్వ సెలవు



రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయలోని క్యూలైన్లతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూలైన్లలో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. దీనితో పలు చోట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# టీచర్లను భయపెడితే నాణ్యమైన విద్య బోధించడం ఎలా!
## - ప్రభుత్వానికి యుటిఎఫ్ సూటి ప్రశ్న



**చిత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త:** విద్యార్థులకు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్య బోధించాల్సిన ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తే నాణ్యమైన విద్యను ఎలా బోధిస్తారని ప్రభుత్వంను యుటిఎఫ్ నాయకులు ప్రశ్నించారు. చిత్తూరు శాంతరాఘురామన్ కళ్యాణ మండపంలో ఆదివారం యుటిఎఫ్ 47వ జిల్లా కౌన్సిల్ సమావేశాలు పి.సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశానికి రాష్ట్ర యుటిఎఫ్ గౌరవ అధ్యక్షుడు కొమ్మోజి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యారంగ సంస్కరణల పేరిట ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య రాకపోగా అత్యధిక విద్యార్థులు పాఠశాలలు వదలివెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు వున్నాయని, ఈ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలను తనిఖీ చేయడాన్ని యుటిఎఫ్ స్వాగతిస్తుందని, అదే సమయంలో ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయడంను తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు. బోధనేతర కార్యక్రమాలకు ఇస్తున్న ప్రాధాన్యత విద్యార్థుల బోధనకు అవకాశం లేకుండా ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. టీచర్ల సంఖ్యను కుదించడం, టీచర్లను బెదిరించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య వస్తుందని ప్రభుత్వం భావించడం సరికాదన్నారు. పాత పెన్షన్ పునరుద్దరించాలని ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను నిర్బంధించి కేసులు పెట్టడం ప్రజాస్వామ్యం ఎలా అవుతుందో చెప్పాలని ఆయన నిలదీశారు. అలాగే ప్రాథమిక పాఠశాలల విలీనం, టీచర్ల సంఖ్యను కుదిస్తూ ఇచ్చిన జిఓనెం.117 ఉపసంహరించుకోకుండా ప్రభుత్వ రంగంలో పాఠశాలలను కాపాడుకోవడం సాధ్యం కాదని ఆయన తేల్చిచెప్పారు. ఉపాధ్యాయులు హక్కుల కోసం ఓ వైపు పోరాడుతూనే బాధ్యత విషయంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌టిఎఫ్‌ఐ పతాకంను యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ, యుటిఎఫ్ జెండాను గౌరవ అధ్యక్షుడు సోమశేఖర్‌నాయుడులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రమణ, ఉపాధ్యాయ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.బాబురెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శులు రఘుపతిరెడ్డి, ఎస్ఎస్ నాయుడు, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి, సహాధ్యక్షులు రెహెనా బేగం, మునిరత్నం, నాయకులు ప్రసన్నకుమార్, చైతన్య, గంగరాజు, కె.శేఖర్, జగనోహ్మన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్-బెంగళూరు రూట్‌లో త్వరలో విద్యుత్ రైళ్లు
## - తగ్గిన 215 కి.మీల దూర భారం రూ.150 కోట్ల చమురు వ్యయం

**గుంతకల్లు రైల్వే, మార్చి 26 ప్రభావార్త** తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలోని సికింద్రాబాద్-బెంగుళూరుల మధ్య విద్యుత్ రైలు మార్గం వందశాతం పూర్తైనందున ఈ మార్గంలో రాకపోకలు సాగించే రైల్వే వినియోగదారులకు ప్రయాణ దూరభారం తగ్గడంతోపాటు, రైల్వేకు చమురు (డీజిల్) వ్యయం కూడా ఏడాదికి దాదాపుగా రూ.150 కోట్లరూపాయలు ఆదా అవుతుంది. త్వరలో సికింద్రాబాద్-బెంగుళూరు-సికింద్రాబాద్ మార్గంలో 12 జతల రైళ్లను డీజిల్ ఇంజిన్‌లకు బదులు, విద్యుత్ ఇంజన్లతో నడపాలని నిర్ణయించడంతో వీటి నిర్వహణ నిమిత్తం అదనంగామరో 20 విద్యుత్ రైలింజన్లను, రైల్వే బోర్డు దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు కేటాయించింది. ప్రస్తుతం వివిధ ప్రాంతాల నుంచి వైట్ ఫీల్డ్, బెంగుళూరులకు వెళ్లేయాడ్స్ రైళ్లను విజయవాడ, గూడూరు, రేణిగుంట, ఆర్కోణంల మీదుగా తిరుగుతున్న గూడ్స్ రైళ్లను రానున్న కాలంలో సికింద్రాబాద్-బెంగుళూరు-సికింద్రాబాద్ మార్గంమ ఈదుగా మళ్లించనున్నాట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. దీంతో 215 కిలోమీటర్ల దూరం భారం తగ్గడంతోపాటు వినియోగదారులకు సమయం, రవాణా వ్యయం కూడా తగ్గుతుంది. రాయలసీమ జిల్లాలోని వెల్దుర్తి, కోయిలకుంట్ల, కాలసముద్రం రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రైల్వేట్రాక్షన్ సబ్ స్టేషన్లకు ఈ ఏడాది మే, జూన్



సికింద్రాబాద్-బెంగులూరు ప్రధాన రైలు మార్గంలో తాజాగా పూర్తయిన విద్యుత్ రైలు మార్గం

మాసాల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరాచేసే అవకాశం ఉన్నందున ఈ మార్గంలో మరిన్ని విద్యుత్ రైళ్లను నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమల, తిరుపతిని ఏం చేయాలనుకున్నారు
### - ధూమపానం లేని చోట గంజాయి డ్రగ్స్ ఏంటి
### - దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా మూలాలు ఎపిలో ఉంటున్నాయి
### - అనంతపురంలోని నివాసంలో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న తిరుమలను వైసీపీ నాయకులు ఏం చేయాలనుకుంటున్నారో.. అర్థం కావడం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అనంతపురంలోని తన నివాసంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం అక్కడ పొగ తాగడం కూడా నిషేధమని అలాంటి చోటమద్యం బాటిళ్ల గంజాయి డ్రగ్స్ దొరుకుతున్నాయని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిత ంయ గోవింద నామం వినిపించే చోట అసాంఘీక కార్యకలాపాలు ఏంటని ప్రశ్నించారు. ఇతర ప్రాంతాల్లో ఎలాగో మీ ఆగడాలు ఉన్నాయి. కనీసం తిరుమలలో అయినా మీ పాలన తీరు మార్చుకోవడం లేదంటూ ధ్వజమెత్తారు. ఇటీవల టీటీడీ కాంట్రాక్టుఉద్యోగి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన మీద ఆమె తీవ్రంగా స్పందించారు. ఇది ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన సంఘటన అటూ ఆగ్రహం వ్యక్తం చేశ్శారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో వార్షిక నివేదిక ప్రకారం గంజాయి రవాణాలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు.



దేశంలో పట్టుబడిన 7.5 లక్షల కిలోల గంజాయిలో 2021లో ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచి 26 శాతం పట్టుబడ్డాయంటే మీ పాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రజలకు మంచి చేయడంలో వైసీపీ ప్రభుత్వం ముందు వరుసలో ఉండదని, ఇలాంటి వాటి విషయంలో మాత్రం అగ్రస్థానంలో ఉంటుందన్నారు.

తిరుమలలో పవిత్రతకు దెబ్బతీసే విధంగా ఎవరు వ్యవహరించినా.. దేవుడు శిక్షించడం ఖాయమన్నారు.

# మహిళా ప్రీమియర్‌లీగ్ చాంపియన్ ముంబయి ఇండియన్స్
### ఏడు వికెట్ల తేడాతో
### పోరాడి ఓడిన ఢిల్లీ కేపిటల్స్

**ముంబయి, మార్చి 26:** మహిళాప్రీమియర్‌లీగ్ 2023 విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో ముంబయి బ్రబౌర్న్ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఢిల్లీ కేపిటల్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 131 పరుగులు చేయగా లక్ష్యాన్ని మరో మూడు బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్లనష్టానికి 134 పరుగులతో ఛేదించింది ఈ క్రమంలో మహిళాప్రీమియర్‌లీగ్ తొలి విజేతగా ముంబయి నిలిచింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఢిల్లీజట్టులో కెప్టెన్ లానింగ్ 35పరుగులు చేసింది. కానీ తర్వాత మిడిలార్డర్ బ్యాటర్లు తడబడ్డారు. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కి వచ్చిన శిఖా పాండే 27 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. రాధ యాదవ్ 27 పరుగులుచేసి ఆమెకూడా నాటౌట్‌గానే నిలిచింది. చివరి రెండు ఓవర్లలో 36 పరుగులు రాబట్టిన ఈ జంట ఢిల్లీ కేపిటల్స్‌కి 131 పరుగుల స్కోరును అందించింది.

# సంకల్పం బలంగా ఉంటే అనుకున్నది నెరవేరుతుంది : ఓలేటి పార్వతీశం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 26, ప్రభాతవార్త :** ఏదైనా పనిని నిర్వర్తించాలన్న సంకల్పం బలంగా ఉంటే అనుకున్నది నిశ్చయంగా నెరవేరు తుందని, ఆరుగురు అతిథులను ఆహ్వానించుకొని ఆరుగురిని పురస్కారాలతో సత్కరించుకోవాలన్నారో ఆహ్వానించిన వారు రాలేకపోయినా వేదిక అందే సంఖ్యలో ఆహ్వానితులుండడం, పురస్కారగ్రహీతలందరూ రావడం అందుకు తార్కాణమే నేటి సభని, సభ షణ్ముఖీన ప్రతిభతో వెలుగొందుతోందని, ఒక ప్రచురణ సంస్థ ఉగాది పర్వదినాన్న ప్రతిభావంతులు నిష్ణాతులైన మహిళామణులను శోభకృత్ ఉగాది పురస్కారాలతో సత్కరించుకోవాలని నిర్ణయం తీసుకోవడం విశేషమని, నిర్వాహక సంస్థ అక్షఋ పబ్లికేషన్స్‌కు, విదుషీమణులైన పురస్కార గ్రహీతలను ప్రముఖవక్త, సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం అభినందన పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దాని కేంద్రబిందువు ప్రఖ్యాత కార్టూనిస్టు బ్నిం కావడం ముదావహమని ఆయన అన్నారు. ప్రముఖ రచయిత్రి, భాషాశాస్త్రవేత్త డా. ముక్తేవి భారతి పురస్కార స్వీకర్తల ప్రతిభాపాటవాలను వివరిస్తూ వారిని ఎంతగానో అభినందించారు. సరస్వతీ ఉపాసకుడు దైవఙ్ఞశర్మ మంగళశాసనాలు, శుభాభివందనాలు అందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో అక్షఋ పబ్లికేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరం ఆదివారం ఉదయం శోభకృత్‌నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేయబడిన ఉగాది పురస్కారోత్సవంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన డా. ఓలేటి పార్వతీశం, డా. ముక్తేవిభారతి, సరస్వతీ ఉపాసకుడు దైవఙ్ఞశర్మ, అక్కిరాజు సుందర రామకృష్ణ, సుబ్బరాజు, సీనియర్ సంపాదకుడు రాము, బ్నిం తదితరులు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనవేత్త డా. అనంతలక్ష్మి, నృత్యగురువు డా. జొన్నలగడ్డ అనురాధ, హైకోర్టు న్యాయవాది విజయభారతి, కూచిపూడి నృత్యగాయని ముట్నూరి (పసుమర్తి) పావని, ప్రచురణకర్త జ్యోతి వలబోజు, కర్నాటక సంగీత గురువు ప్రఖ్యాజయశ్రీలను కిరీటం, శాలువా, జ్ఞాపిక, నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించి ఉగాది పురస్కారాన్ని ప్రదానం చేశారు.

# నిఖత్‌జరీన్ పసిడి పంచ్
## వరుసగా రెండోసారి పసిడి సాధించిన ఛాంపియన్



**న్యూఢిల్లీ, మార్చి 26 :** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో భారత్‌కు మరో పసిడిపతకం దక్కింది. మెగా టోర్నీలో 50 కిలోల విభాగంలోపోటీపడిన తెలంగాణ బాక్సర్ నిఖత్‌జరీన్ ఆదివారం జరిగిన ఫైనల్‌లో వియత్నాం బాక్సర్ న్యూయెన్‌పై 5:0 తేడాతో సులువుగా విజయం సాధించింది. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో గత ఏడాద ఇకూడ ఆపసిడిని సాధించిన నిఖత్‌జరీన్ వరుసగా రెండోసారి భారత్‌కు పసిడిని అందించింది. అలాగే ఈ టోర్నీలో ఒకటికంటే ఎక్కువసార్లు మెడల్‌సాధించిన రెండో భారత బాక్సర్‌గా నిఖత్‌జరీన్ నిలిచింది.

వాస్తవానికి గత ఏడాది 52 కిలోల విభాగంలో నిఖత్‌జరీన్‌పోటీపడింది. కానీ ఈ ఏడాది 50 కిలోల కేటగిరీలోకి మారిన నిఖత్ అంచనాలకు మించి ప్రదర్శన ఇచ్చింది. తుదిపోరులో గట్టిఫైట్ ఇచ్చింది ఒక్క క్వార్టర్స్‌లోమాత్రమే నిఖత్ కొంత తడబడినా నిలదొక్కుకుంది. తొలిసారి ఫైనల్‌లో ఆడిన న్యూయెన్‌కి నిఖత్ ఈరోజు చుక్కలుచూపించింది. నిఖత్ పంచ్‌ల దెబ్బకి ఏదశలోనూ వియత్నాం బాక్సర్ కోలుకోలేకోయింది. ఇప్పటికే ఆసియా క్రీడలకు అర్హత సాధించిన నిఖత్‌ఝరీన్ 2024 పారిస్ ఒలింపిక్స్‌కి అర్హత సాధించేదిశగా అడుగులువేస్తోంది. కాగా ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నీతు గంగాస్, స్వీటి బూరా శనివారంరెండు పసిడి పతకాలను సాధించారు. 48 కిలోల విభాగంలో పోటీపడిన నీతూ మంగోలియా బాక్సర్ పై 5:0 తేడాతో విజయం సాధించింది. అలాగే 84 కిలోల విభాగంలో పోటీపడిన స్వీటీ చైనా బాక్సర్ వాంగ్ లీనాపై 4:3 తేడాతో గెలుపొందింది. మహిళల వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్ ఇప్పటివరకూ భారత్ 13 స్వర్ణాలు సాధించింది. దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ ఆరుసార్లు విజేతగా నిలిచింది.

ఆమె 2002, 2005, 2006, 2008, 2010, 2018లలో పసిడిపతకాలుసాధించింది. అలాగే 2006లో సరితాదేవి, జెన్నీఆర్ఎల్, లేఖ పసిడిపతాలు గెలిస్తే నిఖత్‌జరీన్ 2022, 2023ల్లో పసిడిపతకాలు సాధించింది. స్వీటీ, నీతూలు కూడా ఈఏడాది గోల్డ్‌సాధించారు.

ప్రపంచ ఛాంపియన్‌గా పసిడి పతకం సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తనకెంతో సహకరించిన కోచ్ సపోర్టింగ్ సిబ్బందికి ఆమెప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 50 కిలోల విభాగంలోనూ ఛాంపియన్‌గా వచ్చానని ఆమె అన్నారు. తన ప్రత్యర్థి న్యూఎన్‌టాన్ ఆసియా ఛాంపియన్‌కూడా అయినందున తనకు ఇది అత్యంత కష్టమైన బౌట్‌గా ఉందనిభావించానని, ఇక తన తర్వాత లక్ష్యంఆసియన్‌గేమ్స్ అని నిఖత్ వెల్లడించింది. అక్కడ కూడా వియత్నాం న్యూయేన్‌నే ఎదుర్కోనాల్సి ఉంటుందని ఆసియా క్రీడల్లోను మరింతగా రాణిస్తానని ఆమె తెలిపింది.

# రాహుల్‌గాంధీపై అనర్హత వేటు పిరికిపందల చర్య
### కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు



**విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త :** రాహుల్ గాంధీపై అనర్హత వేటుకి నిరసనగా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో ఆదివారం సంకల్ప సత్యగ్రహ దీక్ష చేపట్టారు. అనంతరం కాళేశ్వరరావు మార్కెట్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సత్యాగ్రహ దీక్షలో కూర్చున్నారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీపై తప్పుడు విధానాలను అవలంబిస్తూ అక్రమంగా కేసులు బనాయించడం కేవలం మోడీకి మాత్రమే చెల్లిందని తీవ్రంగా ఖండించారు. మోడీ ప్రభుత్వ విధానాలను దేశ ప్రజలు చీకొట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు. సిబిఐ, ఈడి, ఇన్కమ్ టాక్స్ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలను ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ఉపయోగిస్తూ దుర్వినియోగపరుస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య రహిత విధానాలను రుద్దితే ప్రజలు తిరగబడతారని రుద్రరాజు హెచ్చరించారు. ఈ సంకల్ప సత్యాగ్రహ దీక్షకు వామపక్షాలు మద్దతు ప్రకటించాయి. తదుపరి సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మోడీ చేస్తున్న నిరంకుశ విధానాలకు దేశ ప్రజలు రాబోయే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతారన్నారు. సిటి కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు సంకల్ప సత్యాగ్రహ దీక్షలో గిడుగు రుద్రరాజుకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సంకల్ప సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో లీగల్‌సెల్ అధ్యక్షుడు వి.గురునాథం, పి.వై కిరణ్, ఖాజా మొహిద్దీన్, మీసాల రాజేశ్వరరావు, మేడా సురేష్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ముంబయి టీమ్‌లోకి ఇంగ్లండ్ పేసర్ ఎంట్రీ!



**ముంబయి, మార్చి 26:** ఐపిఎల్ 2023 ముంగిట ముంబయి ఇండియన్స్ టీమ్‌కి బూస్ట్ లభించింది. మార్చి 31నుంచి ప్రారంభం అవుతున్న ఐపిఎల్‌కు ముంబయి ఇండియన్స్ జట్టులోకి ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ ఎంట్రీ ఇచ్చాడు. గాయం కారణంగాకొన్నినెలలుగా దూరంగా ఉన్న ఆర్చర్ ఐపిఎల్ 2022లో కూడా ఆడలేదు. చివరకు ఈసారి ఎంట్రీ ఇచ్చాడు. గత వేలం సమయానికి ఆర్చర్‌సర్జరీచేయించుకోవడంతో గత ఏడాది టోర్నీలో ఆడలేదు. అయినా కూడా వేలంలో ఎనిమిది కోట్లకు ముంబయి ఇండియన్స్ కొనుగోలుచేసింది. ఆముందుచూపే ఇపుడు ముంబయి టీమ్‌ను ఆదుకున్నది. వెన్నుగాయంతో ఐపిఎల్‌కు పేసర్ బుమ్రాదూరం కావడంతో ఆర్చర్ టీమ్‌లోకి ఎంట్రీ ఇవ్వడంముంబయి ఇండియన్స్‌కు మంచి ఊతం ఇచ్చినట్లయింది. ముంబయి ఇండియన్స్ టీమ్ తన మొదటి మ్యాచ్‌ని రాయల్‌చాలెంజర్స్ బెంగళూరుతో ఏప్రిల్ 2న ఆడనుంది. దాంతో ఇప్పటికే వాంఖడేలో ముంబయి ఇండియన్స్ క్యాంప్ స్టార్ట్ అయింది. తాజాగా జోఫ్రా ఆర్చర్ ఈ శిబిరంలోచేరాడు. ఈమేరకు ఫోటోను ఫ్రాంచైజీ విడుదలచేసింది. ఐపిఎల్‌లో రాజస్థాన్‌రాయల్స్‌కి గతంలో ఆడిన ఆర్చర్ ఇప్పటివరకూ 35 మ్యాచ్‌లు ఆడి 46 వికెట్లు తీసాడు. గంటకు 140నుంచి 150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసిరే జోఫ్రా ఆర్చర్ డెత్ ఓవర్లలో పొదుపుగా బౌలింగ్‌చేస్తాడు.

# 74 కిలోల విభాగంలో లవ్లీనా బోర్గోహెయిన్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ, మార్చి 26 :** ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌పోటీల్లో భారత బాక్సర్లు పతకాలతో పరుగులు తీస్తున్నారు. ఇప్పటికే భారత్ ఖాతాలో



మూడు స్వర్ణాలు రాగా నాలుగోస్వర్ణం కూడా సాధించింది. 75 కిలోల విభాగంలో ఈశాన్యరాష్ట్రానికి చెందిన లవ్లీనా బోర్గోహెయిన్ స్వర్ణంచేజిక్కించుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన కైట్లిన్ పార్కర్‌పై 5:2 తేడాతో విజయంసాధించింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య గెలిచిన లవ్లీనా ప్రపంచ ఛాంపియన్‌షిప్ సాధించడం ఇదే తొలిసారి. తాజా విజయంతో మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ నాలుగు స్వర్ణాలు గెలిచినట్లయింది. అంతకుముందే నీతూ ఘంగాస్ మంగోలియా లుత్సా యిఖాన్‌ను చిత్తుచేసింది.

81 కిలోలవిభాగం పోరులో స్వీటీ 4:3 తేడాతో చైనాకు చెందిన వాంగ్ లీనాపై గెలిచింది. ఆదివారం 50 కిలోల విభాగంలో తెలంగాణ సంచలనం నిఖత్‌ఝరీన్ పసిడి పతకం చేజిక్కించుకుంది. వియత్నాంకు చెందిన న్యూయెన్‌టాన్‌పై సులువుగా విజయంసాధించింది. కాగా జరీన్ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి అందరినీఆకట్టుకుంది. తెలంగాణప్రతిష్టను ఇనుమడింపచేసింది.

# అట్టహాసంగా మారథాన్
### పాల్గొన్న మంత్రులు అమర్నాథ్, ఆదిమూలపు, విడదల రజని



**విశాఖపట్నం, మార్చి 26 ప్రభాతవార్త :** నగరంలో ఈనెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నామని జి-20 సదస్సు సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం బీచ్ రోడ్డులో మారథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు విడదల రజని, ఆదిమూలపు సురేష్, గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ గొలగాని వెంకట హరికుమారి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 3కె, 5కె, 10కె రన్ నిర్వహించారు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఈ పరుగులో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మి, మంత్రలు బీచ్ వాక్ చేశారు. జి-20 సదస్సును పురస్కరించుకుని నగరంలో అనేక ప్రాంతాలను సుందరీకరించారు. కోస్టల్ బ్యాటరీ నుంచి తొట్లకొండ వరకు సముద్ర తీర ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దారు.

జి-20 సదస్సుకు హాజరయ్యే అతిథులకు కనువిందు చేసే విధంగా ఈ ప్రాంతంలో ఐదు వ్యాపాయంట్లను ఏర్పాటు చేశారు.

# స్విస్‌ఓపెన్ సూపర్‌సిరీస్‌లో భారత్‌జోడీకి టైటిల్

**బాసెల్(స్విట్జర్లాండ్), మార్చి 26 :** స్విస్ ఓపెన్ సూపర్‌సిరీస్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు డబుల్స్‌లో టైటిల్ దక్కింది. టోర్నీలో ఆరంభంనుంచి మంచి ప్రదర్శన ఇచ్చిన సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి జంట ఆదివారం జరిగిన డబుల్స్ ఫైనల్‌లో చైనా ద్వయాన్ని ఓడించి విజేతగా నిలిచింది. వరల్డ్ ఛాంపియన్స్‌లో కాంస్యపతకం గెలిచిన సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టిజంట ఇటీవల ఆల్ ఇంగ్లండ్ చాంపియన్ షిప్స్‌లోసెకండ్‌రౌండ్‌లోనే ఓటమి పాలయ్యారు. అయితే స్విస్ ఓపెన్ సూపర్‌సిరీస్ 300 బ్యాడ్మింటన్‌టోర్నీలోమాత్రం ఈ జోడీ మంచి ప్రదర్శనతో భారత్‌కి టైటిల్‌ని అందించింది. సెకండ్ సీడెడ్‌గా ఉన్న సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టి ఈరోజు ఫైనల్‌లో చైనాకు చెందినరెన్‌చియాంగ్ టాన్‌కియాంగ్‌జంటను 21:19, 24:22 రూపంలో వరుస సెట్లలో ఓడించేసింది. 54నిమిషాలపాటుజరిగిన ఈ ఫైనల్‌లో వరల్డ్‌నంబర్ 21 ర్యాంక్‌లో ఉన్న చైనా జంటని తొలిసెట్‌లో అలవోకగా



ఓడించిన భారత్‌జంట రెండోసెట్‌లోమాత్రం కాస్త శ్రమించాల్సి వచ్చింది. ఈసీజన్‌లో భారత్‌కి ఇదే మొదటి టైటిల్‌కావడం విశేషం. సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టి జంటకి ఓవరాల్‌గా ఇది ఐదో వరల్డ్‌టూర్ టైటిల్. గత ఏడాది ఇండియా ఓపెన్, ఫ్రెంచ్‌ఓపెన్ టైటిల్స్ గెలిచిన ఈభారత జోడి 2019లో థాయిలాండ్‌ఓపెన్, 2018లో హైదరాబాద్ ఓపెన్ టైటిల్స్ గెలిచింది. 2022లో ఈభారత్‌జంట కామన్వెల్త్‌గేమ్స్‌లో గోల్డ్‌మెడల్‌కూడా గెలిచింది.

# మున్సిపల్ టీచర్స్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ సమగ్రంగా విడుదల చేయాలి

**-పరకండ్ల శ్రీనివాసరావు అధ్యక్షులు గుంటూరు జిల్లా**

**గుంటూరు విద్య, మార్చి 26, ప్రభాతవార్త :**
మున్సిపల్ టీచర్స్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ సమగ్రంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు కోరారు. 2000డిఎస్సీకి ముందు మున్సిపల్‌కార్పొరేషన్లలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఆ మున్సిపల్ పరిధిలోని స్థానికులకు మాత్రమే ఇచ్చేవారు,అంటే 2000డిఎస్సీకి ముందు మున్సిపాలిటీ లేక కార్పొరేషన్ మాత్రమే ఒక యూనిట్‌గా ఉండేదని గుర్తుచేశారు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం 1975రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగునంగా వేర్వేరుగా ఉన్న గ్రామ పంచాయతీ,మండల పరిషత్,జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల వారిని కలపి,జిల్లా యూనిట్‌గా ఏ విధంగా ఏకీకృత సర్వీస్‌రూల్స్ ఇచ్చారో అదేవిధంగా 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం,1975రాష్ట్రపతి ఉత్తర్వులు కనుగుణంగా మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయులను కలపి జిల్లా యూనిట్‌గా ఏకీకృత సర్వీస్‌రూల్స్ ఇవ్వడానికి డ్రాఫ్ట్ రూల్స్ విడుదల చేశారు. ఈ డ్రాఫ్ట్స్ రూల్స్ నందు మండల విద్యాశాఖ అధికారి స్థాయిలో స్కూల్ సూపర్‌వైజర్ పోస్టులు,జిల్లా ఉప విద్యాశాఖాధికారి స్థాయిలో మున్సిపల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులు మరియు 939 జీవో ప్రకారం జూనియర్ లెకరర్స్ పోస్టులు చేర్చుకోవడం సమంజసం కాదు,కనుక ప్రధానోపాధ్యాయుల పోస్టులు తదుపరి పోస్టులు కూడా చేర్చి మున్సిపల్ టీచర్స్ యూనిఫైడ్ సరీ వ్వసు రూల్స్ సమగ్రంగా విడుదల చేయాలని కోరడమైందని శ్రీనివాసరావు వెల్లడించారు.

# మూత్రపిండాల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి

**గుంటూరు కల్చరల్, మార్చి 26, ప్రభాతవార్త :**
ప్రతిఒక్కరూ మూత్రపిండాలు,మూత్రాశయం సమస్యలపట్ల అవగాహన కలిగి ఉండాలని అవగాహనసంస్థ ఆరోగ్యసభలోప్రముఖ యురాలజిస్టు డాక్టర్ జ్ఞానప్రకాష్ అన్నారు. ఆరోగ్యసభకు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ జ్ఞానప్రకాష్ మాట్లాడుతూ కిడ్నీలు చిక్కుడు గింజ ఆకారంలో 10,12సెంటీమీటర్ల పరిమాణంలో వెన్నుపూసకు ఇరువైపులా ఉంటాయని అవి నిరంతరం మన శరీరంలోని రక్తాని న్ శుద్ధిచేసి అన్ని అవయవాలకు రకా ్తన్ని సరఫరా చేసు ్తంటాయన్నారు. కిడ్నీలు దెబ్బతింటే ఎర్రరక్తకణాల ఉత్పత్తి తగ్గి రక్తహీనద వస్తుందని కిడ్నీలు దెబ్బతింటే ఎముకలు దెబ్బతినే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఆరోగ్యసభానంతరం డాక్టర్ జ్ఞానప్రకాష్‌ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సాయిరామ్,కోటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# రాహుల్ పై వేటు తొందరపాటు చర్య



**గుంటూరు కల్చరల్, మార్చి 26, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటిస్తూ సెక్రటరీ జనరల్ నోటిఫికేషన్ జారీచేయడం ఈ కేంద్ర ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్య దుర్ధశకు తాజా తార్కాణం అని అవగాహ న సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన వక్తలు విమర్శించారు. సమావేశంలోవిద్యావేత్త సిహెచ్ అనంతరామయ్య మాట్లాడుతూ కేంద్రన్యాయ శాఖామంత్రి కిరణ్‌రిజిజు నిత్యం సుప్రీంకోర్టు పైనే దాడిచేస్తూ ఒత్తిడి పెంచుతుంటే లేదుగానీ,గుజరాత్‌లోని సూరత్‌లో ఒకజిల్లా మేజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పును ఆగమేఘాల మీద అమలుచేయాలని హడావిడి చేయడం విపరీతమేనన్నారు. సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షానికి చెందిన కీలక నాయకుడి విషయంలో ఇంత తొందరపాటుగా వ్యవహరించకుండా ఉండాల్సింది,తమకు తిరుగులేదన్న వాతావరణంలోనే ఇలా చేశారన్నారు. కార్యక్రమంలో వాణిజ్యవేత్త బసవగుప్తా,మురళీకృష్ణ,తదితరులు ప్రసంగించారు.

# ఉత్సాహంగా సాగిన కళాలయ మెలోడిస్...19వ సినీ సంగీత విభావరి

**గుంటూరు కల్చరల్, మార్చి 26, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని అన్నదాన సమాజ ఆడిటోరియం వేదికగా కళాలయ మెలోడిస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 19వ సినీసంగీత విభావరి జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఏ.వి.రత్నాజీ తోపాటు సినీ సంగీత విభావరిలో గాయనీ గాయకులు పి.మొగలి,ఇ.భరత్‌రెడ్డి,పి.గాయత్రీదేవి,వీఎస్ఎస్ మల్లేశ్వరరావు,యూ పావని పాల్గొని అలనాటి ఆపాత మధురగీతాలను శ్రావ్యంగా ఆలాపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. కార్యక్రమానంతరం కళాకారులకు సంస్థ చిరు సత్కారాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమాలను అన్నదాన సమాజ చైర్మన్ పోకల వసంత్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

# పవన్‌జోవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం

**గుంటూరు విద్య, మార్చి 26, ప్రభాతవార్త :**
పవన్ జోవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బ్రాడీపేటలోని రాజుగారి బిర్యాని దగ్గర ఏర్పాటుచేసిన అనాధల శిబిరంలో నితా ్యన్నదానం కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు పవన్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో పవిత్రమైందని పేర్కొన్నారు. మనుకున్న సంపదలో బీద సాధలకు దానధర్మాల ద్వారా ఎంతోకొంత సహాయపడాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరికొన్ని ప్రదేశాలోల నిత్యాన్నదాన కార్యక్రమం జరపనున్నట్లు పవన్ తెలిపారు. వేసవికాలం సమీపిస్తూ ఉండడంతో చలివేంద్రాలు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీదా పవన్,సీదా మణికంఠ,కొడాలి హరిబాబు,చిల్లపల్లి వెంకటస్వామి,రియాజ్,షేక్ మౌన్,షేక్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బుర్రి కుమార్‌రాజుకు ఉగాది కవి సత్కారం

**గుంటూరు కల్చరల్, మార్చి 26, ప్రభాతవార్త :**
గుంటూరు జిల్లా శ్రీశ్రీ కళావేదిక ఉపాధ్యక్షుడు,గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి కవి బుర్రి కుమార్‌రాజుకు ప్రముఖ సాహితీ మాసపత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు ఉగాది కవి సత్కారం జరిగింది. ఈ సందర ్భంగా ఇక్కడకు విచ్చేసిన సాహితీమిత్రులు,గుంటూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.సుభాని,సయ్యద్ జానీభాషా,తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఐక్య పోరాటాల ద్వారానే ఫాసిస్టు ప్రభుత్వాలను ఎదుర్కొగలం

**గుంటూరు కల్చరల్, మార్చి 26, ప్రభాతవార్త :** హిందూ జాతీయవాదం పేరుతో ప్రజాస్వామ్యాన్ని కూకటివేళ్ళతో పెకటించేందుకు ప్రయత్నిస్తున్న ఫాసిస్టు ప్రభుత్వాలను గద్దె దించేందుకు ఐక్యప్రజాస్వామిక ఉద్యమాల ద్వారానే సాధ్యమని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకురాలు వరలక్ష్మీ పేర్కొన్నారు. దేశభక్త ప్రజాతంత్రం ఉద్యమం (ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్)ఆధ్వర్యంలో అమరులు కామ్రేట్ భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్‌ల 92వ వర్ధంతి వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని సీపిఎం కార్యాలయంలో ప్రజాసదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న విరసం వరలక్ష్మి మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు ముందు జాతీయవాదం అనేదిలేదని స్వాతంత్ర ్య ఉద్యమంలో ఆవాదం ముందుకు వచ్చిందని చెప్పారు. భారతీయ జనతా పార్టీ హిందూత్వ శక్తులు చెబుతున ్న జాతీయ హిందూ సంస్కృతితో బౌద్ధ,జైనమతాలు,



ఆదివాసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. బ్రిటిష్‌కాలం నుండి నేటివరకు పాలక పార్టీలు దోపిడీదారుల పక్షాన నిలబడటం వస్తుందని తీవ్రంగా విమర్శించారు. వీక్షణం పత్రికా సంపాదకులు ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రధానిమోడీ పాలన అదాని వృత్తాంతంతో ఫాసిస్టు వ్యతిరేక ఐక్య సంఘటనలు రావలసిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయని తెలియజేశారు. హిట్లర్,ముస్సోలిని,ట్రంప్‌ల వంటి ఫాసిస్టుల పాలనకు భిన్నంగా మోడీ పరిపాలన లేదన్నది వాస్తవమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ జ్ఞానాన్ని అణచివేసి,పితృస్వామ్య వ్యవస్థకు పునాదులు వేయడం ద్వారా మనుధర్మ శాస్త్రం ఆవిర్భవించిందే తప్ప సాటి మనుషులను మనుషులుగా గుర్తించి గౌరవించే సంస్కృతి లేదని చెప్పారు. ప్రారంభోపన్యాసం చేసిన రాష్ట్ర పిడిఎం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ బిజెపి పాలనలో భాష,వేషధారణ,తిండి సంస్కృతుల పేరుతో ప్రజల మధ్య అగాధాలను సృష్టించే దుష్కృత్యాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే భారత ప్రజాస్వామిక వ్యవస్థలో ఫాసిస్ట్ ప్రభుత్వాల దమనకాండను ఎదుర్కొవాలంటే ప్రజాస్వామ్యవాదుల ఐక్య కార్యాచరణ ద్వారా మాత్రమే సాధ్యమని వివరించారు. పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించగం తొలుత "అదాని ప్రకంపనలు - వ్యవస్థాగత సంక్షోభానికి ఉదాహరణ పుస ్తకాన్ని ఆవిష్కరించారు. ప్రజా కళామండలి గాయకులు ఆలాపించిన ప్రజా చైతన్య గేయాలు సభికులను ఉత్తేజపరిచాయి. కార్యక్రమంలో సీఎస్ఆర్ ప్రసాద్,నల్లూరి రుక్మిణి,పిడిఎం కార్యదర్శి సుధాకర్,హనుమంతరెడ్డి, పలు ప్రజా సంఘాల నాయకులు,దేశభక్త ప్రజాతంత్ర వాదులు,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం నుండి చేరిన తలంబ్రాలు

**చనుబండ(చాట్రాయి)మార్చి26,ప్రభాతవార్త**
అపరభద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని చనుబండ గ్రామంలో వేంచేసియున్న కోదండరాముని కళ్యాణానికి భద్రాచలం నుండి తలంబ్రాలు తరలివచ్చాయి. ఈనెల 30న సీతారాములు కళ్యాణం కావటంతో ప్రతి ఏటా అక్కడ నుండి వచ్చిన తలంబ్రాలనే ఇక్కడ



స్వామివారికి వినియోగిస్తుంటారు. అయితే కళ్యాణాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుచ్చకాయల చెన్నకేశరెడ్డి తెలియచేశారు. భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణం తరహాలో చనుబండలో కళ్యాణం నిర్వహించటం ఆనువాయితీగా వస్తోంది. పురాతన చరిత్ర కల్గిన ఈ ఆలయంలో కళ్యాణం ఉత్సవాలు ఘనంగా నిర్వహించటంతోపాటు భద్రాచలంలోని శ్రీ సీతారామచ ంద్రుని ఆలయం నుండి తలంబ్రాలు తీసుకురావటం వాటినే వాడటం ఆనాదిగా ఆనువాయితీగా వస్తోంది. భద్రాచలంలో తలంబ్రాలు అయిన తర్వాత ఇక్కడ తలంబ్రాలు పోస్తుంటారు. చనుబండలో కోదండరాముని కళ్యాణం చూసేందుకు ఏలూరు జిల్లా నుండే కాకుండా పక్కనే ఉన్న ఎన్టీఆర్, ఖమ్మం జిల్లాల నుండి వేలసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. గత రెండేళ్లుగా కరోనా కారణంగా కళ్యాణం మహోత్సవం నామమాత్రంగా జరగగా ఈ ఏడాది భారీగా చేసేందుకు ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తున్నారు. అయితే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు పూర్తిచేయగా చాట్రాయి ఎస్.ఐ.ప్రతాప్‌రెడ్డి పోలీస్ బందోబస్తీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఇళ్ల నిర్మాణానికి ఎదురుచూస్తున్న లే అవుట్లు

**చాట్రాయి,మార్చి25,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం అట్టహసంగా ఇళ్ల స్థలాల పంపిణీ చేసి రెండేళ్లు గడిచినా నేటికీ ఒక్క ఇళ్లు నిర్మాణం కూడా చేపట్టకపోవటంపై పలువురు నిరసన వ్యక్తం చేస్తున్నారు. జగనన్న కాలనీల పేరుతో నిరుపేద లబ్దిదారులకు ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేసినప్పటికీ ఇళ్లు మంజూరు చేయకపోవటంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదటి విడతలో కృష్ణాజిలాలలో ఆరుమండలాలలోనే జగనన్న కాలనీలకు ఇళ్లు మంజూరు చేయకుండా నిలుపుదల చేయటంతో జిల్లాలో వెనుకబడిన మండలాల వరకే మిగిలిపోయాయి. రెండో విడతలో అయినా ఇళ్ల నిర్మాణం చేస్తారని నిరుపేదలు ఎదురుచూపులు చూనస్తున్నారు. వెనుకబడిన మండలాలను ఎందుకు నిర్లక్ష్యం చేశారని పలువురు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. నూజివీడు నియోజకవర్గంలో రెండు (చాట్రాయి,ముసునూరు) మండలాలలో మాత్రం ఎటువంటి పనులు చేపట్టలేదు. అయితే కృష్ణాజిల్లాలోనే అత్యంత వెనుకబడిన మండలాలుగా గుర్తింపు పొందిన ఈ మండలాలపై ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవటం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. చాట్రాయి మండలంలో దాదాపుగా 18 గ్రామ పంచాయితీలలో లే అవుట్లు వేసినప్పటికీ ఎటువంటి నిర్మాణాలు జరగకపోవటంతో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. రెండో విడత ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పాలకులు, అధికారులు చెప్పటమే కాని క్రియ మాత్రం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి అయినా ఇళ్ల నిర్మాణం చేపట్టకపోవటంపై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. పేదలందరికీ ఇల్లు నిర్మిస్తామన్న హామీ అటకెక్కిందని పలువురు ఆరోపిస్తున్నారు. కావున ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాదికారులు స్పందించి వెనుక బడిన మండలాలపై కూడా దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# రాహుల్‌పై అనర్హత వేటును నిరసిస్తూ సిఎల్పీ నేత భట్టి విక్రమార్క సత్యాగ్రహ దీక్ష

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో అనర్హతవేటు వేయడాన్ని నిరసిస్తూ ఆసిఫాబాద్ మండలం బూరిగూడ గ్రామంలోని పాదయాత్ర క్యాంపు వద్ద సీఎల్పీ నేత సంకల్ప దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మగాంధీ, స్వర్గీయ ఇందిరాగాంధీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన సంకల్ప దీక్షకు ఉమ్మడి జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చాయి. భట్టి మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించి రాహుల్ గాంధీని జైలు పాలు చేయాలని బిజేపి ప్రభుత్వం చేస్తున్న కుట్రను నిరసిస్తూ సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. భారతదేశ ప్రజాస్వామ్యం ప్రమాదకర స్థితిలో ఉందని, అధాని, లలిత మోడి, నీరవ్ మోడీలు ఈ దేశ సంపదను దోపిడి చేస్తుంటే సహకరిస్తున్న మోడీ సర్కారును ప్రశ్నిస్తే, రాహుల్ గాంధీ గొంతు నులిమేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమే అనర్హత వేటు అని ఆయన అన్నారు. బిజేపి పాలిత ప్రాంతమైన సూరత్‌లో రాహుల్ గాంధీపై అక్రమంగా కేసు పెట్టి శిక్ష పడేలా చేసి పార్లమెంట్ నుంచి అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని అన్నారు. ఈ దేశ సంపద అయిన ఎయిర్ పోర్టులు, సీ పోర్టులు, బొగుగన గనులు, ప్రభుత్వ రంగ సంస్థలను అధాని గ్రూపులకు ధారా దత్తం చేస్తున్న మోడి విధానం కరెక్ట్ కాదని ప్రశ్నించడం రాహుల్ గాంధీ చేసిన నేరమా అని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈ దేశంలో ఉన్న సంపద దేశ ప్రజలకే చెందాలని, పాదయాత్ర చేసిన రాహుల్ వచ్చే ఎన్నికల్లో ప్రధాని అవుతాడమో అన్న భయంతో మోడి, అమిత్‌షాలు కుట్రపన్ని ఇలా ఇరికించారని భట్టి విక్రమార్క అన్నారు. రాహుల్ గాంధీ కోసం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు రాజ్యాంగ ప్రేమికులు దృఢసంకల్పంతో పోరాటానికి కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క సంకల్ప దీక్షలను నిర్వహించడం జరిగింది. సంకల్ప దీక్షలో ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, మంచిర్యాల డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ, పిసిసి జనరలన సెక్రటరీ సరస్వతి, ఆసిఫాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెసన అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామాలపై వైమానిక దాడులను ఆపివేయాలి

## పౌర హక్కుల సంఘం బహిరంగ సభ డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 26, ప్రభాతవార్త:** దండకారణ్యంలోని ఆదివాసి గ్రామాలపై వైమానిక దాడులను వెంటనే ఆపివేయాలని వక్తలు డిమాండ్‌చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పౌరహక్కుల సంఘం తెలంగాణ శాఖ, ప్రజాస్వామిక హక్కుల సంఘాల సమన్వయ సంస్థ(సీడీఆర్‌ఓ) సంయుక్త ఆధ్వర్యంలో 'దండకారణ్య ఆదివాసీలపై గగనతల దాడుల్ని ఆపివేయాలి' అంశంపై బహిరంగ సభ సిఎల్‌సి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డంలక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సామాజికవేత్త హిమాన్షుకుమార్, రచయిత చిలుకా చంద్రశేఖర్, పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యభారతంలో మోహరించి ఉన్న 7లక్షల భారత సాయుధ బలగాలను ఉపసంహరించాలని, భారత ప్రభుత్వ రాజ్యాంగంలోని 5,6 షెడ్యూళ్ళను, 1996 పెసా చట్టాన్ని, గ్రామ సభ తీర్మాణాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అమలుచేయాల్సిన పాలకులు ప్రాథమిక హక్కుల అణచివేతలో పోటీపడుతూ మధ్యభారతంలో ఆదివాసీల హత్యాకాండకు యుద్ధస్థితిని కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బహుళజాతి కంపెనీల గుప్పెట్లో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం,పాలకుల బంధీలుగా మారిపోయారని, అణచివేతకు అభివృద్ధి సూత్రాన్ని వల్లిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య సఫలతలో నుంచి జరుగుతున్న పరిణామాల పట్లప్రజాస్వామిక వాదులందరు బాధ్యతకు స్పందించాల్సిందేనని కోరారు. నక్సల్ సమస్యను వామపక్ష ఉగ్రవాదంగా చూడటమే సరైంది కాదని, సామాజిక, ఆర్థిక, అసమానతల సమస్యగా గుర్తించకుండా, పరిష్కరించే ప్రయత్నం చేయకుండా అనేక అర్ధ సైనిక, సైనిక, వాయుసేన బలగాలను ఉపయోగించి ఆదివాసీల ఉద్యమాలను అణచివేయాలని అనుకోవడం పూర్తి అప్రజాస్వామిక పరిపాలనగా మనం చూడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో నిజంగా అంతర్‌యుద్ధంగా ఆదివాసీలపై దాడులను మార్చినట్లయితే దానికి స్పష్టంగా పర్యవేక్షణ కమిటీ అనేది ఒకటి ఉండాలి లేదా అంతర్‌యుద్ధం కానట్లయితే ఆ ప్రాంతంలో ఉన్న 70 క్యాంపుల్లో ఉన్న లక్షలాది సైనిక అర్ధ సైనిక బలగాలను వెంటనే వెనక్కు రప్పించాలని, ఆదివాసీలకు అడవిపై హక్కు ఉందని గుర్తిస్తూ ఉద్యమాలు సాగుతున్నాయని, ఇలా ఆదివాసీల కోసం ఏర్పాటైన పేసా చట్టం, గ్రామ సభ తీర్మాణం, 5వ షెడ్యూల్ అన్ని అమలు కావాల్సిన అవసరం ఉందని, ఆదివాసులపై జరుగుతున్న యుద్ధాన్ని భారత పౌరులుగా ప్రతి ఒక్కరు ఎదురించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# మేదరమెట్లలో ఘనంగా అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

**కొరిశపాడు , మార్చి , 26 ప్రభాతవార్త :** భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం రాత్రి కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహా అవిష్కరణ జరిగింది. దళిత యువజన వెల్ఫర్ సంఘం అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ఎస్.సి కమీషన్ చైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్ ఆవిష్కరించగా ముఖ్య అతిధిలుగా అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పాల్గొన్నారు. అవిష్కరణ జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ విభిన్న సంస్కృతులు వున్న భారత దేశ పరిస్థితులను ఆకలింపు చేసుకొని అట్టఅడుగున వున్న బడుగు బలహీన వర్గాల అభు ్యన్నతితోపాటు దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని రచించి, భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప పరిపాలన దక్షుడు అని కొనియాడారు. ముందుగా విగ్రహా ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో అతిధిలను ఆహ్వానించి ఊరేగింపు నిర్వహించారు. ఆనంతరం విగ్రహా అవిష్కరణ జరిపి సభా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, ఎంపిపి సాధినేని ప్రసన్నాకుమారి, జంపు హరిబాబు, పలువురు అతిధులు పాల్గొన్నారు.

# ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

**అద్దంకి , మార్చి , 26 ప్రభాతవార్త :**
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజవరపు అచ్చెన్నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి అద్దంకిలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అద్దంకి పట్టణ బిసి సెల్ అధ్యక్షులు యర్రాకుల రామాంజనేయులు ఆధ్వర్యంలో అచ్చెన్నాయుడు జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎన్ఆర్ఐ బెల్జియం టిడిపి ప్రెసిడెంట్ ఆలవలపాటి శివకృష్ణ, షేక్ మదీనా,దిలీప్, అద్దంకి నరేష్, శ్రీను, తదితరులు పాల్గొన్ని శుభాకాంక్షలు తెలిపారు.

# అద్దంకి విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్రానికే ఆదర్శం

**అద్దంకి , మార్చి, 26 ప్రభాతవార్త :**
అద్దంకి విశ్వబ్రహ్మణ సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలు రాష్ట్ర విశ్వబ్రహ్మణ సంఘాలకే ఆదర్శంగా వుందని, విజయవాడ స్పెషల్ మెట్రోపాలిటియన్ మెజిస్ట్రేట్ దేవు నరసింహారావు విశ్వకర్మ అన్నారు. ఆదివారం సింగరకొండలోని విశ్వబ్రహ్మణ సత్రంలో అద్దంకి విశ్వబ్రహ్మణ స్వయం వరం వారి ఆధ్వర్యంలో విశ్వబ్రహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పొన్నపల్లి బ్రహ్మనందం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న మెజిస్ట్రేట్ దేవు నరసింహారావు మాట్లాడుతూ వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని సుమారు 6వేలమందికి పైగా వివాహ పరిచయ సమాచార సేవలను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా నరసింహారావు జ్యోతి ప్రజ్వలన కావించారు. ఈ సభలో ప్రకాశం జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి, పిసిసి నల్లగట్ల ఈశ్వరాచారి, చింతలపూడి వీరాయచారి, సత్తెనపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొనగా, మూడు వందలమంది యువతీ యువకులు ఈ పరిచయ కార్యక్రమానికి హజరు అయ్యారు.

# నేడు పంగులూరులో వైఎస్సార్ ఆసరా పంపిణీ

**జె.పంగులూరు , మార్చి, 26 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పాల్గొంటారని నిర్వహుకులు తెలియజేశారు.

# నేడు పి.గుడిపాడులో గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం

**కొరిశపాడు , మార్చి, 26 ప్రభాతవార్త :**
మండలంలోని పి.గుడిపాడులో సోమవారం సాయంత్రం 4.30గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయ వద్దనుండి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ముఖ్య అతిధి పాల్గొన్ని కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆ ప్రకటనలో పెర్కొన్నారు.

# రేపు ప్రతిభా మూర్తుల స్మారక సభ

**అద్దంకి , మార్చి, 26 ప్రభాతవార్త :**
అద్దంకి పట్టణంలోని కేర్ అండ్ క్యూర్ హోమియో స్టోర్ ఆవరణలో ప్రతిభా మూర్తుల స్మారక సభ మంగళవారం సాయంత్రం 6గంటలకు జరుగుతుందని, ఎపిఎస్ఆర్‌టిసి రిటైర్డు ఎంప్లాయిస్ ఆసోసియేషన్ అధ్యక్షులు పిసిహెచ్ కోటయ్య తెలిపారు. కొప్పోలు నరసింహారావు తండ్రి కొప్పోలు రంగయ్య జ్ఞాపార్ధం ఈ కార్యక్రమాన్ని సమర్పిస్తుండగా ప్రతిభామూర్తులైన గురజాడ అప్పారావు, సావిత్రిభాయిపూలే, శోభన్‌బాబులను ఈ కార్యక్రమంలో స్మరింపుకోనున్నట్లు ఆయన తెలిపారు.

# రెండు ద్విచక్రవాహనాలు ఢీ

## ఇరువురికి గాయాలు

**అద్దంకి , మార్చి, 26 ప్రభాతవార్త :**
అద్దంకి పట్టణంలోని రాంనగర్‌లో రాజీవ్ కాలనీ ఎదురుగా వున్న పెట్రోలు బంకు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా ఢీ కొన్నాయి. టివిఎస్ మోపెడ్ బైక్ ఢీకొట్టగా రాజీవ్ కాలనీకి చెందిన ఎస్‌కె మస్తాన్‌వలి టివిఎస్‌ను నడుపుతుండగా ఈ సంఘటనలో ఆయనకు స్వల్ప గాయాలు అయ్యాయి. అదే విధంగా అద్దంకి పట్టణంలోని బలిజపాలెంకు చెందిన కె. కాంచనకు ఈ సంఘటనలో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది.

# కలవకూరు రోడ్డులో ప్రమాదం

**అద్దంకి , మార్చి, 26 ప్రభాతవార్త :**
అద్దంకి కలవకూరు రోడ్డులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నట్లు సమాచారం. కలవకూరు మలుపు వద్ద ప్రమాదం శాత్తు రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనగా అందులో బల్లికరవ మండలం చెన్నుపల్లి గ్రామానికి చెందిన టి. గోపికి రక్త గాయాలు అయ్యాయి. క్షత గాత్రుని ఒంగోలు రిమ్‌కు 108 వాహనంలో తరలించారు.

# 29న టిడిపి ఆవిర్భావ దినోత్సం

**అద్దంకి , మార్చి, 26 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సం సందర్భంగా ఈనెల 29వ తేదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయం నుండి విడదల చేసిన ప్రకటలో సూచించారు. పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా అద్దంకి నియోజకవర్గంలోని ప్రతి గ్రామములో తెలుగుదేశం పార్టీ జెండాను అవిష్కరించి సంబంధిత వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆ ప్రకటనలో కోరారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## మంత్రి హరీశ్‌రావుకు ఆర్‌జెడి

## కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం వినతి

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు, అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌జేడీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న, రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, లవ్‌కుమార్, సంపత్, సంతోష్‌రెడ్డి, పున్నారావులు ఆదివారం మంత్రి నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగానే అతి త్వరలోనే కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణను పూర్తి చేస్తామని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు. రాష్ట్ర సర్కార్ ఇచ్చిన మాటకు కట్టుబడికాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణను పూర్తి చేస్తామని చెప్పడం తెలంగాణ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని గాదె వెంకన్న తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14